ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, ఆగస్టు 03, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము V, నంబరు 1

విరోధినామ సంవత్సర శ్రావణ శు. 13.

**MONDAY, THE 3RD AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME V, NO.1**

**12 SRAVAN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**సోమవారం, ఆగస్టు 03, 2009**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము ః
   విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. అర్జీల సమర్పణ ః

5. ప్రత్యేక ప్రస్థావన ః

6. 2009-2010 సంవత్సరపు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు) ః

*****

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 03వ తేది, సోమవారము**

**తొమ్మిదవ సమావేశపు ఏడవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)**

<u>సభాకార్యక్రమము</u>

<u>వాయిదా తీర్మానముల అనుమతి గురించి</u>

MR. CHAIRMAN: The Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding protest by the ryots of Raghunathapalli against the proposed co-operative farming in the State has been disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the distribution of Petroleum Gas available in the Krishna and Godavari Basins on priority basis to the State has been disallowed.

The Third and last Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu and others regarding distribution of Natural Gas deposits available in Krishna and Godavari Basins to others only after meeting the needs of our State has also been disallowed.

Now, I will take up the Question Hour.

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని బూరుగుపల్లి గ్రామంలో సహకార సేద్యం గురించి ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసి వున్నారు. రైతులు స్వచ్ఛందంగా భూమి ఇవ్వడానికి ముందుకు వచ్చారు అని చెప్పారు. మరునాడు రైతులు ముఖ్యమంత్రిగారిని కలిసి తమకు తెలియదని చెప్పడం జరిగింది. భూమి పైన హక్కును కోల్పోయే పరిస్థితి రావడానికి వీలులేదని అభ్యంతరం చెప్పడం కూడా జరిగింది. దీనిపై ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పి ఉండకపోతే రైతులు మోసపోయి ఉండేవారు. ముఖ్యమంత్రిగారు ఉద్యోగులకు చెప్పి దీనిని రద్దుచేశారు. భూమిపైన హక్కు కోల్పోయే విధానం రైతులెవరూ అంగీకరించే ప్రసక్తి లేదు. దీనిని వాలంటరీగా ముఖ్యమంత్రిగారు విరమించుకుంటే మంచిది, ఈ ప్రభుత్వం విరమించుకుంటే మంచిది. రైతులలో ఉన్న ఆందోళన తొలగించడానికి ప్రయత్నం చేయాలి, భూమిహక్కు పోకుండా ఎటువంటి ప్రాజెక్టు చేపట్టినా రైతులకు అభ్యంతరం ఉండదు. దీనిపై ఎటువంటి ఆంగ్జైటీ లేకుండా తొలగించేచర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఒక స్టేట్మెంట్‌తో రావాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రభుత్వం రిలయన్స్ కెజి బేసిన్‌లో పెట్టింది. ఈ కాంట్రాక్టు ఏదయితే ధారాదత్తం చేశారో వారు ఫ్యామిలీ ప్రాపర్టీలాగా చేస్తున్నారు. ఈ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్‌తో దెబ్బలాడుతున్నదని రాజశేఖర రెడ్డిగారు చెబుతున్నారు. దీనిపై అవసరమైతే తీర్మానం చేయాలనీ, లేకపోతే చర్చించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) ః అధ్యక్షా, 311 క్రింద అవకాశం ఇవ్వండి. చాలా ముఖ్యమైన ఇస్యూ సార్.

MR. CHAIRMAN: I have received the notice Under Rule 311 and it has been admitted and sent to Secretariat. It will be posted after reply by the Minister and the Finance Minister ఇంకేమీ అవసరం లేదు. All the three adjournment motions have been disallowed.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (భారీపరిశ్రమల శాఖమంత్రి) ః అధ్యక్షా, రికార్డులోకి పోయింది. నాకు అవకాశం ఇవ్వండి. సబ్జక్టులోకి పోను.

MR. CHAIRMAN: I have disallowed all the three adjournment motions. Anyway, if you want to mention, please mention.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) ః అధ్యక్షా, చర్చకు అనుమతిస్తే మమ్ములను కూడా భాగస్వాములను చేయాలని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, ఎడ్జర్నమెంట్ మోషన్ టిడిపి తరఫున ఇచ్చారు. దానిపైన చర్చించడానికి స్పీకర్‌గారు ఎలౌ చేస్తే మాకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చెప్పారు. ఇక్కడ కూడా మీరు టైం ఎలాట్ చేస్తే చర్చించడానికి అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ప్రభుత్వం ముందుకు వచ్చింది కాబట్టి దయచేసి అడ్జర్నమెంట్ మోషన్ ఎలౌ చేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: You want to take up?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః సార్, మేము ఎప్పుడూ రెడీగానే ఉన్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః అది నాకు వదిలివేయండి.

శ్రీ దాడి వీరభధ్ర రావు ః అధ్యక్షా, ప్రభుత్వం ముందుకు వచ్చింది కాబట్టి దయచేసి ఎడ్జర్నమెంట్ మోషన్ ఎలౌ చేయాలని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః మీరు ఎప్పుడు ఎలౌ చేస్తే అప్పుడు చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ దాడి వీరభధ్ర రావు ః అధ్యక్షా, ఎలౌ చేసి డిస్కషన్‌కు అనుమతించండి. ఇది రీసెంట్‌గా జరిగింది. రైతులకు సంబంధించిన సమస్య. రామయ్యగారు ఆ గ్రామానికి కూడా వెళ్లివచ్చారు.

MR. CHAIRMAN: All right, we will decide in B.A.C. I am fixing up the date. Since the Government has come up, I have no objection. The Question hour should move.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

## ఓబులాపురం - కృష్ణపట్నాల మధ్య భారీ వాహనాలు

ప్రశ్న నెం.51 (2640)

సర్వశ్రీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, విటపు బాల సుబ్రహ్మణ్యం, రాచూరి రామిరెడ్డి ;

గౌరవనీయులైన రవాణా శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఓబులాపురం, కృష్ణపట్నం మధ్య ఇనప ఖనిజంతో వున్న, అనేక భారీ స్థానిక వాహనాలను నడుపుతున్న కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమేనా;
ఆ) అయితే, నమోదు అయిన కేసులు ఎన్ని; వారిలో మరణించిన వారు ఎంతమంది ;
ఇ) గత మూడు సంవత్సరాల నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలు ఎన్ని ; వసూలు చేసిన పైకం మొత్తం ఎంత ; శిక్షించబడిన వారు ఎంతమంది ;
ఈ) విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయ రామరాజు):

అ) అవునండీ, అనంతపురం, కడప ద్వారా కృష్ణపట్నంకు ఇనప ఖనిజంతో అనేక భారీ సరుకుల వాహనాలు నడుస్తున్నాయి. కొన్ని వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

ఆ) 2007, 2008, 2009 (జూన్ వరకు) సంవత్సరాలలో పోలీసు శాఖలో 201 కేసులు నమోదు అయ్యాయి. ప్రమాదాల్లో 141 మంది వ్యక్తులు దుర్మరణం అయ్యారు.

ఇ) 4847 సరుకుల వాహనాలను స్వాధీనం చేసుకోవడమయింది. కాంపౌండింగ్ రుసుం క్రింద రూ. 7.69 కోట్లను వసూలు చేయడమయింది. మోటారు వాహనల చట్టం, నిబంధనలు, నియమావళి ప్రకారం ప్రాణాంతక ప్రమాదాలలో ప్రమేయం వున్న డ్రైవర్ల లైసెన్సులను సస్పెండ్ చేయడమయింది.

ఈ) క్రమం తప్పకుండా తనిఖీలను నిర్వహించడమవుతున్నది. ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలు సంభవించే నెల్లూరు జిల్లాలో పడివున్న స్ట్రెచ్‌లలో ఈ క్రింది చర్యలను చేపట్టడమయింది.

అనేక ప్రదేశాలలో వాహనాల రవాణాను క్రమబద్ధం చేయడమయింది.

కృష్ణపట్నం ఓడరేవు అధికార వర్గాలు అవసరమైన చోట్ల సెక్యూరిటీ గార్డులను నియోగించింది.

వాహనాలను బ్యాచ్‌లవారీగా పంపడమవుతున్నది.

హెచ్చరిక బోర్డులు, సిగ్నల్‌లను ఏర్పాటు చేయడమయింది.

రవాణా శాఖ ఖచ్చితమైన అమలును ఏర్పాటు చేసింది.

ప్రాణాంతక ప్రమాదాలలో ప్రమేయం వున్న డ్రైవర్ల లెసెన్సులను సస్పెండ్ చేయడం జరుగుతున్నది.

ఉ.10.10

శ్రీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి (నెల్లూరు) : నెల్లూరు, కడప, అనంతపురం జిల్లాలలో ఐరన్ ఓర్ రవాణా చాలా భయాన్ని, భీభత్సాన్ని సృష్టిస్తోంది. కృష్ణపట్నం వరకు కొన్ని వేల లారీలు బాంబే రహదారి మీద వెళుతూ వుంటాయి. మాది డబుల్ లైన్ రోడు. లారీలలో మామూలుగా 17 నుంచి 20 టన్నుల వరకూ మాత్రమే రోడ్లపై ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి అనుమతులు వుంటాయి. కాని లారీలు అంతకు అంతా రెట్టింపు బరువును, అంటే, 40, 50 టన్నుల బరువుతో ప్రయాణం చేస్తూ వుంటాయి. ఈ రోడ్లు అంత బరువును మోయడానికి కెపాసిటీ లేకపోవడం వల్ల క్రిందకి కృంగిపోతున్నాయి. అధికారికంగానే మంత్రి గారు 140 మంది మరణించారని చెబుతున్నారు కాని, మాకు వచ్చిన సమాచారం మేరకు దాదాపు 300 మందికి పైగానే మరణించినట్లుగా తెలుస్తున్నది.

ఈ రోడ్లను స్ట్రెంగ్తెన్ చేయకుండా వున్నందువల్ల వచ్చే పర్యవసానాల గురించి మంత్రి గారు కాని, లేక అధికారులు కాని ఏమీ పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. కృష్ణపట్నం ఓడరేవును అభివృద్ధి చేస్తున్నారు. అట్లాగే ఐరన్ ఓర్ కొన్ని వేల టన్నులు రోజూ తీసుకెళుతున్నారు. కొన్ని కోట్ల టన్నుల ఓర్‌ను తరలించవలసి వుండగా, ఇప్పటికి 75 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయిందని మనకు తెలుస్తున్నది.

రోడ్డును స్ట్రెంగ్తెన్ చేయడానికి గత సంవత్సరం ఎలక్షన్స్‌కు ముందు ఫోర్ వే లైన్‌కు శంకుస్థాపన చేసారు. ఆ రోడ్డు విస్తరణ పనులను ఇంతవరకూ కూడా చేపట్టలేదు. పొల్యూషన్ కూడా విపరీతంగా వుంది. లారీల మీద టార్పాలిన్‌ను కప్పకుండా వుండడం వల్ల అది గాలికి ఎగిరి వాతావరణ కాలుష్యానికి అవకాశమిస్తోంది. రోజుకు ఆ రోడ్డు మీద 40000 నుంచి 50000 మంది ప్రయాణిస్తూ వుంటారు. అందువల్ల రోడ్డును వైడెనింగ్ చేసే కార్యక్రమం ఒకటి చేపట్టాలని, పొల్యూషన్‌ను అరికట్టడానికి కూడా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ప్రమాదాలు జరిగినపుడు పోలీసులు వచ్చి లంచాలు తీసుకుంటున్నారు కాని ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : సర్, డవలప్‌మెంట్, డిజాస్టర్ – ఒక దానికి ఒకటి తోడుగా ఏ విధంగా ప్రయాణిస్తాయనే దానికి కృష్ణపట్నం వచ్చే ఐరన్ ఓర్ లారీల పరిస్థితి ఒక ఉదాహరణ. తమరి ద్వారా మంత్రి గారిని నేను అడిగేది, ఇప్పుడు వస్తున్న ముంబయ్ హైవే నుంచి కాకుండా లారీలను మరొక దారి నుంచి మళ్లించడానికి, కృష్ణపట్నం ఓబులాపురం మార్గాన్ని వేరేగా నిర్మించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా? ఆల్‌రెడీ అటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థల సేకరణ కూడా జరుగుతోందని, వార్తలు వచ్చాయి, అది ఎంత వరకూ వాస్తవమనేది మంత్రి గారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇక రెండో విషయం ఏమిటంటే, ఈ లారీ డ్రైవర్లు ప్రమాదం చేసినపుడు, ప్రభుత్వంతో, పోలీసులతో నిమిత్తం లేకుండానే అక్కడికక్కడ రూ.1000 నుంచి రూ.10000 వరకూ కంపెన్సేషన్ ఇచ్చేస్తున్నారు. లారీ డ్రైవర్లు ఎంత రాటుదేలిపోతున్నారంటే, వారి దగ్గర ఎప్పుడూ డబ్బులు వుంటాయి. అంటే తను ప్రమాదం చేస్తానని అతనికి ముందే తెలుసు. అందువల్ల ఎప్పటికప్పుడు సర్దుబాటు చేసుకునేటంత దూరం వెళ్లిపోతున్నారు. అటువంటివి మీ దృష్టికి రావడం జరిగిందా? ముఖ్యంగా మనుషుల కంటే పశువులు చనిపోతున్నపుడు అటువంటి పరిస్థితి ఎక్కువగా వస్తుంది. సెక్యూరిటీ గార్డులుగా కృష్ణపట్నం రేవుకు సంబంధించిన వారిని పెట్టడం జరిగింది.

కాని వారు వుండడం లేదు. అందువల్ల అటు వైపు వారూ, ఇటు వైపు వారూ వన్ లైన్‌లోనే వెళ్లవెలసి వస్తోంది. అందువల్ల కూడా ఇటువంటి పరిస్థితి తలెత్తుతున్నది. ఈ గార్డుల విషయంలో ఏమైనా శ్రద్ధ తీసుకోగలరా?

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : కడప నుంచి నెల్లూరు వరకూ వుండే రోడ్ల మీద చిన్న చిన్న కల్వర్టులు, బ్రిడ్జిలు వున్నాయి. దీని కారణంగా ఎన్ని బ్రిడ్జిలు దెబ్బ తిన్నాయి, దానికి కారణమైన ఓనర్ నుంచి ఎంత డబ్బును రాబట్టగలిగారు ? ఆటోలు, సైకిళ్లు, ఇంకా ఇతరత్రా చిన్న చిన్న వాహనాలు యాక్సిడెంట్లకు గురవుతూ వుంటాయి. మీరు లారీలు గుద్దితేనే యాక్సిడెంట్లు అంటున్నారు. మరి లారీల వల్ల వచ్చిన గుంటలలో పడి చనిపోతే దానిని మీరు లెక్కలోకి తీసుంటున్నారా లేదా, అటువంటివి ఎన్ని వున్నాయో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇందులో 141 మంది చనిపోయారని చెప్పడం జరిగింది. ఇది చాలా తీవ్రమైన విషయం. నా అభిప్రాయం ఏమిటంటే, ఎంతమంది గాయపడ్డారో ఆ లెక్క ఇవ్వలేదు. చనిపోయారనేది ఒక్కటే కాదు, ఎంత మంది గాయపడ్డారో చెప్పాలి.

ఇక రెండో విషయం, రూ.7.69 కోట్లు వసూలైందని మంత్రి గారు చెప్పారు. ప్రమాదాలలో చనిపోయిన, లేదా గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా, ఇంకా ఇతర సౌకర్యాలు వంటివి ఏమైనా ప్రభుత్వం ఇచ్చిందా, వారి గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ? ఈ విషయమై ఇంతకు ముందు కూడా చర్చ వచ్చింది. ఆ రోడ్డును మార్చడం ఒక భాగమైతే రైలు ద్వారా రవాణా చేసుకుంటే బాగుంటుంది. వారు రైలు మార్గం వేసుకునే శక్తి కలిగిన వారు. లారీలలో తీసుకువెళ్లడం వల్ల కాలుష్యం పెరుగుతోంది, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కాలుష్య నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

శ్రీ ఎస్. విజయరామరాజు : సర్, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కొన్ని వేల ట్రక్కులని అన్నారు. వేల ట్రక్కులనేది వాస్తవం కాదు. వాస్తవానికి ప్రతి రోజూ 550 చిన్న ట్రక్కులు వెళతాయి. Each truck carries around 40 Tons of ore ఇంకొక విషయం ఏమిటంటే, మొన్న జూన్‌లో బళ్లారి నుంచి కృష్ణపట్నం వరకూ రైల్వే లైన్స్ వేయడం జరిగింది. ప్రతి రోజూ దాదాపుగా 27000 టన్నులు రైలు మార్గం ద్వారా రవాణా జరుగుతోంది. అందువల్ల గణనీయంగా ట్రాఫిక్ తగ్గిపోయే అవకాశం వుంది. As far as Transport Deparmtent is concerned, we are strict.

అదే విధంగా రోడ్డు మార్పు గురించి అడిగారు. అది ఆర్ అండ్ బికి సంబంధించిన విషయం. పొల్యూషన్ గురించి కూడా చెప్పారు, పొల్యూషన్ మీద చర్య తీసుకునే అధికారం మాకు లేదు. ఇంతకు ముందు నేను ఎన్విరాన్‌మెంట్ శాఖకు మంత్రిగా వుండే వాడిని. మీరు అప్పుడు అడిగి వుంటే నేను చర్య తీసుకుని వుండే వాడిని.

(సభలో నవ్వులు)

ఇంకా అనేక విషయాలను గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి, మేము చాలా సీరియస్‌గా, స్ట్రిక్ట్‌గా నిబంధనలను ఇంప్లిమెంట్ చేస్తున్నాము. మేము చాలా ఎక్కువగా అపరాధ రుసుమును

వసూలు చేస్తున్నాము. మేము రూ.7.69 కోట్లను ఇప్పటి దాకా వసూలు చేసాము. వారు ఓవర్‌లోడ్ చేయడమే మాకు కావాలి. ఎందుకంటే మాకు డబ్బులు ఎక్కువగా వస్తాయి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MR CHAIRMAN: Please take your seats. Let the Minister complete the reply. మీకంత తొందరెందుకు ? Let the reply be completed by the Minister.

శ్రీ ఎస్. విజయరామ రాజు : సర్, గౌరవ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. కొన్ని విషయాలను వారు లైట్‌గా తీసుకోవాలి.

(సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు, డా.కె. నాగేశ్వర్, శ్రీ బొమ్మిడి నారాయణరావు, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంలచే తీవ్ర అంతరాయం)

I am on my legs. You are a senior Member and this is an Upper House. మీరు అప్పర్ హౌజ్‌లో వున్న వారు, సీనియర్ సభ్యులు, రిప్లయ్ కానివ్వండి, ఒక లారీని ఓవర్‌లోడ్ చేస్తే, దానిపైన రూ.40000 వరకూ ఫైన్ వేస్తున్నాము. వాళ్లకు కళ్లు పచ్చబడుతున్నాయి.

(తిరిగి అంతరాయం)

MR CHAIRMAN: You cannot intervene. Still he is answering. మీరు మాట్లాడేటపుడు ఆయన డిస్టర్బ్ చేయలేదు కదా. ఆయన ఇంకా ఆన్సర్ చేస్తున్నారు, దానిని కంప్లీట్ కానివ్వండి.

శ్రీ ఎస్. విజయరామరాజు : మా డిపార్ట్‌మెంట్ ఎంత క్లోజ్‌గా మానిటర్ చేస్తోందో నేను సభ దృష్టికి తీసుకువచ్చాను. సభ్యులు అర్థం చేసుకోవాలి ఏదో చిన్న తప్పును పట్టుకుని, గోరంతలు కొండంతలు చేసి, దాని మీద రభస చేయడం కరెక్ట్ కాదు.

(తిరిగి అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : ఓవర్‌లోడ్‌తో జనం చనిపోతున్నారు. మంత్రి గారు మాట్లాడుతూ లాభం అంటున్నారు. ఇది లాభమా? మీరు ఇప్పుడు రండి, నేను చూపిస్తాను. మంత్రి గారు మాట్లాడుతూ రభస అన్నారు. మేము ఇక్కడ ఆందోళన చెందుతుంటే ఆయనకు రభస క్రింద కనిపిస్తుందా? మంత్రిగారు ముందు రభస అనే పదాన్ని ఉపసంహరించుకోవాలి.

(తిరిగి అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : టీచర్‌గా వుండి మీరే సరిగా అర్థం చేసుకోలేకపోతే ఎట్లా? I do not know in what spirit you are taking. You have to take in a right spirit.

ఉ.10.20

నాగేశ్వర్ గారు, మంత్రి గారు రెండింటి గురించి చెప్పారు. అర్థం చేసుకోకపోతే ఎలా? Please take your seat.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఒక దాని గురించి అడిగితే రోడ్లకు సంబంధించిందన్నారు. మరొకటి అడిగితే పర్యావరణానికి సంబంధించి అన్నారు. ఎవ్వరికి సంబంధించిది అయినా చనిపోయేది మాత్రం జనమే కదా. ఇద్దరి మధ్య సయోధ్య లేకపోతే ఎలా?

MR CHAIRMAN: He will answer that point.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మేము ఎంత స్పిరిట్‌గా ప్రశ్న అడుగుతామో మంత్రి గారిని కూడా అంతే స్పిరిట్‌గా ఆన్సర్ చెప్పమనండి.

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారు అన్నమాటలను ఉపసంహరించుకోమనండి.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, ప్రభుత్వం చాలా ముందు జాగ్రత్తలు తీసుకుంటుందని సభకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు జరిగినటువంటి 151 ప్రమాదాలలో అనంతపురం జిల్లాలో ఒక్క ప్రమాదం కూడా జరగలేదు. ఒక్క మనిషి కూడా చనిపోలేదు. కడప జిల్లాలో కూడా చాలా కొద్దిగా జరిగాయి. I will give you the stastics. 2007 వ సంవత్సరంలో జరిగిన రెండు ప్రమాదాల్లో ముగ్గురు చనిపోయారు. 2008 వ సంవత్సరంలో 4 ప్రమాదాలు జరిగితే 8 మంది చనిపోయారు. 2009 వ సంవత్సరం జూన్ వరకు 7 ప్రమాదాలు జరిగితే 11 మంది చనిపోయారు. చనిపోయిన మిగతా 119 మంది కూడా ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఉన్నారు. ఎందుకంటే, నెల్లూరు జిల్లాలో ఉన్న జాతీయ రహదారి పొడవు దాదాపు 200 కిలోమీటర్లు. ఆ రహదారి పొడవునా జనసాంద్రత కలిగిన గ్రామాలు చాలా ఉన్నాయి. దీనివల్ల లారీలు రాత్రి సమయంలోనే జిల్లా పరిధిలోకి ప్రవేశించడానికి అనుమతిని మంజూరు చేయడమైంది. అప్పటివరకుఈ లారీలను జిల్లా సరిహద్దులలోనే ఉంచబడుతున్నవి. కృష్ణపట్నం ఓడరేవు యాజమాన్యం రహదారి పొడవునా ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ గార్డులను కూడా నియమించడం జరిగింది. ఈ సంవత్సరం జూన్ మాసం నుండి ప్రారంభింపబడిన రైల్వే రైల్వే మార్గం ద్వారా రోజుకు 7 రాక్స్ ద్వారా దాదాపు 27 వేల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం రవాణా అవుతోంది. ఇంతకు ముందు చెప్పిన దానికి సభ్యులు సీరియస్‌గా తీసుకుంటే క్షమాపణ చెపుతున్నాను.

శ్రీ విటపు సుబ్రమహ్మణ్యం : వాహనదారుల నుండి వసూలు చేసిన డబ్బును ఏమి చేస్తున్నారో మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, ఆ విధంగా వసూలు చేసిన రుసుమును ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతోంది.

## కేంద్ర సహాయంతో అమలు జరుగుతున్న పథకాలు

ప్రశ్న నం. 52 (2526)

సర్వశ్రీ కె.ఆర్. అమోస్, శ్రీ బి. చంగల్ రాయుడు;

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు పరుస్తున్న కేంద్ర పథకాల సంఖ్య ఎంత;

ఆ) అయితే, 2004-2009 లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరయిన నిధులు, వినియోగించిన నిధుల వివరాలతో సహా పథకం వారీ వివరాలేమిటి;

ఇ) అట్టి పథకం అమలును పర్యవేక్షించడానికి ఏదైనా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందా?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ వి. వసంత్ కుమార్) :

అ) అవునండీ. స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన (ఎస్‌జిఎస్‌వై), ఎస్‌జిఎస్‌వై క్రింద ప్రత్యేక ప్రాజెక్టులు, ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పింఛన్ల పథకం (ఐజిఎన్ఓఏపిఎస్), జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బిఎస్), అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం (డిపిఏపి), ఎడారి అభివృద్ధి కార్యక్రమం (డిడిపి), సమగ్ర బంజరు భూ అభివృద్ధి కార్యక్రమం (ఐడబ్ల్యుడిపి), జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) వంటి ఎనిమిది (8) కేంద్ర పథకాలను గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు పరచడమవుతున్నది.

ఆ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ.

## కేంద్ర సహాయంతో అమలు జరుగుతున్న పథకాలు

ప్రశ్న నెం._53 (2526)

**శాసన పరిషత్తు సభ్యులు శ్రీ కె. ఆర్. ఆమోస్, శ్రీ బి. చెంగరాయుడు గారు అడిగిన ప్రశ్న నెం. 2526 (బి) కి సమాధానంగా వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది**

| వరుస సంఖ్య. | పథకం | 2004-05 | | | |
|---|---|---|---|---|---|
| | | కేంద్రం | రాష్ట్రం | మొత్తం | వ్యయం |
| **1** | **2** | **3** | **4** | **5** | **6** |
| 1 | ఎస్ జి ఎస్ వై | 53.06 | 15.19 | 68.25 | 69.71 |
| 2 | ప్రత్యేక ప్రాజెక్టులు ఎస్ జి ఎస్ వై క్రింద | 3.61 | 4.75 | 8.36 | 15.16 |
| 3 | ఎన్ ఒ ఎ పి ఎస్ | 43.62 | | 43.62 | 44.39 |
| 4 | ఎన్ ఎఫ్ బి ఎస్ | 14.80 | | 14.80 | 18.38 |
| 5 | డి పి ఎ పి | 3822.12 | 1571.21 | 7665.93 | 5972.12 |
| 6 | డి డి పి | 1609.61 | 536.50 | 2842.37 | 2518.45 |
| 7 | ఐ డబ్ల్యు డి పి | 3116.62 | 102.71 | 4585.32 | 3065.72 |
| 8 | ఎన్ ఆర్ ఇ జి ఎస్ | -- | -- | -- | -- |
| | | | | | |
| వరుస సంఖ్య. | పథకం | 2005-06 | | | |
| 1 | ఎస్ జి ఎస్ వై | 52.63 | 17.31 | 69.95 | 70.66 |

-2-

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | ప్రత్యేక ప్రాజెక్టులు ఎస్ జి ఎస్ వై క్రింద | 2.18 | 1.2 | 3.38 | 7.98 |
| 3 | ఎన్ ఓ ఎ పి ఎస్ | 43.62 | | 43.62 | 56.75 |
| 4 | ఎన్ ఎఫ్ బి ఎస్ | 14.80 | | 14.80 | 15.16 |
| 5 | డి పి ఎ పి | 5398.58 | 1726.08 | 9628.90 | 7022.38 |
| 6 | డి డి పి | 2985.57 | 685.13 | 4423.7 | 3409.22 |
| 7 | ఐ డబ్ల్యు డి పి | 4061.06 | 248.33 | 5820.63 | 3284.93 |
| 8 | ఎన్ ఆర్ ఇ జి ఎస్ | -- | -- | -- | -- |
| | | | | | |
| వరుస సంఖ్య. | పథకం | 2006-07 | | | |
| 1 | ఎస్ జి ఎస్ వై | 57.76 | 25.68 | 83.43 | 90.11 |
| 2 | ప్రత్యేక ప్రాజెక్టులు ఎస్ జి ఎస్ వై క్రింద | 4.83 | 0.73 | 5.56 | 6.85 |
| 3 | ఎన్ ఓ ఎ పి ఎస్ | 41.94 | | 41.94 | 41.94 |
| 4 | ఎన్ ఎఫ్ బి ఎస్ | 14.80 | | 14.80 | 8.67 |
| 5 | డి పి ఎ పి | 4173.9 | 1304.69 | 8221.90 | 6103.82 |

-3-

-3-

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | డి డి పి | 1801.98 | 890.12 | 3711.16 | 3106.11 |
| 7 | ఐ డబ్ల్యు డి పి | 3688.55 | 360.18 | 6656.83 | 4415.63 |
| 8 | ఎస్ ఆర్ ఇ జి ఎస్ | 1043.08 | 57.48 | 1100.56 | 587.25 |
| | | | | | |
| వరుస సంఖ్య. | పథకం | 2007-2008 | | | |
| 1 | ఎస్ జి ఎస్ వై | 90.44 | 30.72 | 121.16 | 123.77 |
| 2 | ప్రత్యేక ప్రాజెక్టులు ఎస్ జి ఎస్ వై క్రింద | 5.4 | 1.51 | 6.91 | 7.71 |
| 3 | ఎన్ ఒ ఎ పి ఎస్ | 114.38 | | 114.38 | 111.84 |
| 4 | ఎన్ ఎఫ్ బి ఎస్ | 14.80 | | 14.80 | 17.62 |
| 5 | డి పి ఎ పి | 6011.86 | 1991.06 | 11522.62 | 7053.23 |
| 6 | డి డి పి | 2916.95 | 943.45 | 4695.54 | 3110.44 |
| 7 | ఐ డబ్ల్యు డి పి | 4131.02 | 387.33 | 6691.37 | 3278.47 |
| 8 | ఎన్ ఆర్ ఇ జి ఎస్ | 1368.73 | 208.19 | 1576.92 | 2009.46 |

-4-

-4-

| వరుస సంఖ్య. | పథకం | 2008-09 | | | |
|---|---|---|---|---|---|
| 1 | ఎస్ జి ఎస్ వై | 106.14 | 21.19 | 127.32 | 123.87 |
| 2 | ప్రత్యేక ప్రాజెక్టులు ఎస్ జి ఎస్ వై క్రింద | 4.45 | 1.48 | 5.93 | 9.82 |
| 3 | ఎన్ ఒ ఎ పి ఎస్ | 164.68 | | 164.68 | 220.62 |
| 4 | ఎన్ ఎఫ్ బి ఎస్ | 15.00 | | 15.00 | 15.07 |
| 5 | డి పి ఎ పి | 5947.57 | 1221.22 | 10765.51 | 6585.55 |
| 6 | డి డి పి | 3711.56 | 639.9 | 5349.56 | 2884.98 |
| 7 | ఐ డబ్ల్యు డి పి | 4496.79 | 397.16 | 8384.27 | 3605.35 |
| 8 | ఎన్ ఆర్ ఇ జి ఎస్ | 3219.10 | 282.83 | 3501.93 | 2509.10 |

వి. వసంత కుమార్,
గ్రామీణాభివృద్ధి, ఇందిరా క్రాంతి పథం, పింఛన్లు,
ఎస్ హెచ్ జి, ఎన్ ఆర్ ఇ జి పి శాఖ మంత్రి

శ్రీ కె. ఆర్. అమోస్ (అసెంబ్లి) : అధ్యక్షా, స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన పథకంలో ఎడారి అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర బంజరు భూ అభివృద్ధి కార్యక్రమం, స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన మొదలైన కార్యక్రమాలన్నింటిని ప్రభుత్వం బాగా అమలుచేస్తున్నది. మంచి ఫలితాలు వస్తున్నాయి. కాని ఒకొక్క పథకం గురించి వివరాలు ఇవ్వలేదు. ఉదాహరణకు ఎడారి ప్రాంతంలో ఎన్ని ఎకరాలను ఈ ప్రోగ్రాం ద్వారా కవర్ చేయకలిగాం, ఎంత బంజరు భూమిని మనం రీ-క్లెయిమ్ చేయకలిగాం, అలానే, వాటర్ షెడ్ ప్రోగ్రాం ఎన్ని జిల్లాల్లో అమలు చేయబడ్డాయి, స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన క్రింద ఎంతమందికి ఉద్యోగాల కల్పన జరిగింది?

రెండవది, మోనిటరింగ్ కమిటీ ప్రతి సంవత్సరం మోనటరింగ్ చేస్తుందా లేక ఐదు సంవత్సరాలకు ఒకేసారి మోనిటరింగ్ చేస్తుందా అనే విషయాన్ని కూడా మంత్రి గారు సమాధానం చెపితే బాగుంటుంది.

శ్రీ వి. వసంత్ కుమార్ : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధించిన వివరాలన్నింటిని కూడా సభకు సమర్పించడం జరిగింది. ఏ ఏ సంవత్సరాలకు ఎంతెంత నిధులు వివిధ పథకాల క్రింద మనం ఉపయోగించుకున్నామో ఆ వివరాలు కూడా ఇవ్వడం జరిగింది. గౌ. సభ్యులు ప్రశ్న అడిగినప్పుడు ఎన్ని ఎకరాల భూమి, ఎంత మంది లబ్దిదారులు ఉన్నారో అని వివరంగా అడిగివుంటే తప్పకుండా సమాధానం తెలియచేసేవాడిని. ఈ వివరాలను తప్పకుండా గౌ. సభ్యులకు తప్పనిసరిగా అందచేయగలనని తెలియచేస్తున్నాను. గౌ. సభ్యులు అడిగినట్లు కేంద్ర ప్రభుత్వ పథకాల యొక్క పర్యవేక్షణను వివిధ రకాల మోనిటరింగ్ కమిటీల ద్వారా అమలుచేయబడుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో వాటర్ షెడ్ ప్రోగ్రాంను గ్రామ పంచాయతీలే పర్యవే క్షిస్తున్నాయి. జిల్లా స్థాయిలో వాటర్ షెడ్ ప్రోగ్రాంను డిస్ట్రిక్ట్ మానేజ్‌మెంట్ ఏజన్సీలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మోనిటరింగ్ చేయబడుతోంది. డీఆర్‌డీఏ పథకాలన్ని జిల్లా పరిషత్, డీఆర్‌సీ రెండు కూడా రెగ్యులర్‌గా మోనిటరింగ్ చేస్తున్నాయి. ఇంతేకాకుండా, జిల్లా నిఘా విభాగం మరియు మోనిటరింగ్ కమిటీలు పర్యవేక్షణ చేస్తున్నాయి. ఆయా జిల్లాలకు సంబంధించిన పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన పర్యవేక్షణ జరుగుతోంది. ఎన్‌అర్‌ఇడిఎస్ యాక్ట్ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ లెవల్ మోనిటరింగ్ కమిటీని కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. సోషల్ ఆడిట్ కమిటీలను జిల్లా స్థాయిలోను, మండల స్థాయిలోను, గ్రామ స్థాయిల్లో కూడా మోనిటరింగ్ చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది. వాటర్ షెడ్ ప్రోగ్రాం క్రింద ఇప్పటికి 50 లక్షల హెక్టార్లను తీసుకోవడం జరిగింది. అందులో దాదాపు 20 లక్షల హెక్టార్లను పూర్తి చేయడం జరిగింది. మిగతా 30 లక్షల హెక్టార్లలో ఇది ప్రోగ్రెస్‌లో ఉంది.

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లి) : అధ్యక్షా, మహాత్మ గాంధీ కన్న కలలు సఫలీకృతం చేసేందుకు...

మిస్టర్ ఛైర్మన్ : స్పెసిఫిక్ ప్రశ్నను అడగండి. మహాత్మగాంధీ నుండి వస్తే ఇక్కడ సమయం సరిపోదు.

(నవ్వులు)

శ్రీ బి. చంగల్ రాయుడు : డీపీఏపి క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులను ఖర్చు పెట్టలేదు. 2004-05 సంవత్సరంలోను, 2005-06 సంవత్సరంలోను ఖర్చు పెట్టలేదు. 2006-07 వ సంవత్సరానికి మాత్రం ఎన్‌అర్‌ఇజిఎస్ పథకం క్రింద రూ. 587 కోట్లు మాత్రం ఖర్చు పెట్టడం జరిగింది. దీనిని అటవీ శాఖ వారి ద్వారా ఖర్చు పెట్టడం జరిగింది. అటవీ శాఖ వారి ద్వారా ఖర్చు పెడుతున్నట్లు ఎవరికి తెలియదు. ఒక ఆయన అన్నట్లు,

డబ్బులు ఇచ్చేది అందరికి తెలిస్తోంది కాని ఆ సొమ్ము ఖర్చు గురించి దేవుడికి ఒకరికి మాత్రమే తెలుస్తోంది. కాబట్టి దీని మీద మండల స్థాయిలో కమిటీ వేస్తే పంచాయతీ స్థాయిలో ఏ నిధులు ఏ పథకానికి కేటాయిస్తున్నారో తెలిస్తే కనీసం సర్పంచ్ అయినా పర్యవేక్షణ చేస్తారు. ఇంత పెద్ద మొత్తం వస్తున్నప్పటికీ గ్రామ సర్పంచ్‌కు కాని, మండలాధ్యక్షునికి కాని జడ్‌పీటీసీ కి కాని తెలియదు. జిల్లా స్థాయిలో మాత్రం రెవ్యూ జరిగుతోంది. ఏదైనా ఉంటే జిల్లా స్థాయిలో రెవ్యూ జరుగుతోంది. జిల్లా స్థాయి సమావేశానికి గ్రామ సర్పంచ్ హాజరు కారు. My suggestion to the Government through you is..... దయచేసి, పంచాయతీ స్థాయిలో ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారో, మండల స్థాయిలో ఎంత ఖర్చు పెడుతున్నారో గ్రామ సర్పంచ్‌కు తెలిసే విధంగా, అతను రెవ్యూ చేయడానికి అధికారం కల్పించండి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా చూడండి. అలానే, PMGS ప్రోగ్రాం పంచాయతీ రాజ్ కిందకు వస్తోంది. దీని ద్వారా రాజస్థాన్ ప్రభుత్వం రూ.4000 కోట్లు తెచ్చుకొంది. మహారాష్ట్ర ప్రభుత్వం రూ.6000 కోట్లు తెచ్చుకొంది. మన రాష్ట్ర ప్రభుత్వం మటుకు దివాకర్ రెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు కొంత కసరత్తు చేసి రూ.1900 కోట్లు తెచ్చారు. మనం రూ.5000 కోట్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది.

MR CHAIRMAN: Chengal Rayudu garu, you are converting it into discussion. Your supplimentary has not come. మండలాల వారీగా అడిగావు కనుక మంత్రి గారు సమాధానమిస్తారు. I will come to you later.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) ః అధ్యక్షా, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జరుగుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు కావలసిన సిబ్బంది నియామకం కాంట్రాక్టు పద్దతిలోనో, మరో విధంగానో జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆ కాంట్రాక్టు పద్దతిలో దళితులను నియమింపబడకుండా ఉండే పరిస్థితి ఉంది. దళితుల్లో కూడా చదువుకున్న వాళ్లు చాలా మంది ఉన్నారు. ప్రతి జిల్లాలోను మంత్రి గారు చెప్పారనో లేక ఎం.ఎల్.ఏ గారు చెప్పారనో వాళ్ల వాళ్లను ఈ పథకాల కింద ఉద్యోగాలలోకి తీసుకోవడం జరుగుతోంది తప్ప దళితులను తీసుకోవడం లేదు.

MR. CHAIRMAN: Mr. Prabhakar Rao, please put your question now. ఏదో ఉపన్యాసం చెపుతారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వ పథకం కాబట్టి 80 శాతం నిధులు కేంద్రం నుండి వస్తాయి. పేదరిక నిర్మూలన కోసం అమలు చేస్తున్న పథకం సార్. దళితుల్లో చ దువుకున్న నిరుద్యోగ యువకులు చాలా మంది ఉన్నారు.

ఉ. 10.30

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) ః అధ్యక్షా, ఈ రోజు ప్రశ్నలో ఎస్‌ఎస్‌జిపై పేరు మార్చి దానిని మరింత విస్తృత పరుస్తూ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ ఒక కార్యక్రమం చేపట్టాలని వచ్చింది. దాని వివరాలు ఉన్నాయా?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) ః గౌరవ మంత్రిగారు చెప్పారు. ప్రతి సంవత్సరం రూ.14 కోట్ల చిల్లర వస్తుంది. రాష్ట్రంలో ఎన్‌ఎఫ్‌బిఎస్., కోసం లబ్ధిదారులు చాలా మంది వేచి ఉండడం జరుగు తోంది. ఆ స్కీమ్‌లో ఇంకా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయా, ఆ విషయం పరి

శీలించవలసిందిగా కోరుతున్నాను.ఎన్ఆర్ఇజిఎస్., ఎన్ఆర్ఇజిఎస్., అమలులో రాష్ట్రంలో కొన్ని జిల్లాలు చాలా తీవ్రంగా వెనుకబడ్డాయి. దాదాపు రూ.6,500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు. కృష్ణా జిల్లాలో వచ్చేసరికి రూ.37 కోట్లు రెండు సంవత్సరాల్లో ఖర్చు పెట్టారు. చెంగల్రాయుడుగారు చెప్పినట్లు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలను ఇన్వాల్వ్ చేయకపోవడంవల్ల ఇంకా సమర్థవంతంగా స్కీమ్ అమలు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కాబట్టి పూర్తి స్థాయిలో ఇన్వాల్మెంట్ చేసి కృష్ణా జిల్లా గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా తక్కువ ఖర్చు అవుతుంది కాబట్టి దానిని చేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారి క్రిందకు పిఆర్జిఎఫ్ స్కీమ్ వస్తుందా, లేదా? పిఆర్జిఎఫ్వస్తే, కేవలం 13 జిల్లాల్లో అమలుపరుస్తున్నారు. దానిని మిగతా 9 జిల్లాలకు అమలుచేస్తే బాగుంటుందని, ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లి) : నేను మంత్రిగారిని వెంటనే సమాధానం కోరడం లేదు. ఏఆర్డిఏ ప్రాజెక్టులన్నీ పేదవారికి ఎకనామిక్ బెనిఫిట్స్ ఇచ్చి సొంతంగా వారి కాళ్ల మీద వారు నిలబడి ఎంప్లాయిమెంట్ బెనిఫిట్ రావడం కోసం స్కీమ్స్ ఉన్నాయి. అవి కాకుండా ఏదో స్కీమ్స్ జిల్లాల్లో పెడితే అయ్యేది కాదు. బెనిఫిట్ ఉంటే వారు ఫర్దర్గా ఒక్క రూపాయి అయినా సంపాదించుకునే స్కీమ్స్ డ్రా చేస్తే, బాగుంటుంది. అలా కాకుండా, బ్యాంకులలో రెండు, మూడు సంవత్సరాలు పెట్టుకొని వడ్డీ తీసుకోవడం జరుగుతుంది. అది ప్రొసీడ్జర్ కాదు. దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. సుధాకర్రెడ్డి (మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో గ్రామాల నుండి ప్రైమరీ స్కూల్స్కి వెళ్లేదారిలో చాలా పాతబడ్డ బావులు ఉన్నాయి. వాటిని పూడ్చడానికి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద వాటిని పూర్తి చేసే అవకాశం ఉందా, లేదా?

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) : ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉంది. ( ఆఫీసర్స్ బాక్స్ని ఉద్దేశిస్తూ ) సోషల్ వెల్ఫేర్ నుండి వారు చాలా బాగా పని చేస్తున్నారు. బ్రహ్మాండంగా చేస్తున్నారు.

MR. CHAIRMAN: Don't address the persons sitting in the gallery. You do not know the procedures. It is very bad on your part. You cannot name the officers sitting in the gallery.

శ్రీ జి. తిప్పేస్వామి: సోషల్ ఆడిట్ ద్వారా ఆ జిల్లాలో ఉన్న ఎన్జిఓస్ని కాకుండా, ఇతర జిల్లాలో ఎన్జిఓలను పెట్టే అవకాశం ఉందా? ఆ జిల్లాలవారిని పెడితే అన్యాయం జరుగుతుందని కాబట్టి వేరే జిల్లాలవారిని పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వి. వసంతకుమార్ : డిపిఏపి ప్రాజెక్ట్ గురించి గౌరవసభ్యులు చెంగల్రాయుడుగారు మాట్లాడారు. ఇది డిపిఏపి, ప్రోగ్రామ్ 1995-96 నుండి ఏదయితే కరువుబారిన పడిన జిల్లాలు 11 ఐడెంటిఫై అయ్యాయో, వాటిలో అమలు చేయవలసి ఉంది. శ్రీకాకుళం, ప్రకాశం, చిత్తూరు, కడప, కర్నూలు, మహబూబ్నగర్, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల్లో ఉంది. డిపిఏపి., ప్రోగ్రామ్ని ఫారెస్ట్ డిపార్ట్మెంట్కి

ఇచ్చారు. దేవుడికే తెలియాలని గౌరవసభ్యులు అన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు. అసలే లేదు. డిపిఏపి ప్రోగ్రామ్ గ్రామీణాభివృద్ధి శాఖ పనులు చేపట్టినా కూడా ఈ ఇంప్లిమెంటేషన్ సూపర్ విజన్ పంచాయితీరాజ్‌కి సంబంధించిన ఎంపిడిఓ.,లు అమలుచేస్తున్నారు. జూపూడి ప్రభాకర్‌రావుగారు మాట్లాడుతూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడం లేదన్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు రెకమెండేషన్ ప్రకారంగా చేస్తున్నట్లు అభియోగాలు మోపారు. ఉదాహరణకి రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో all the contract schemes are being implemented under the rule of reservation by strictly following the Rule. దయచేసి దానిని గమనించాలని కోరుతున్నాను. గౌరవసభ్యులు దుర్గేష్ ప్రసాద్‌గారు మాట్లాడుతూ, ఎస్‌జిఎస్‌వై స్కోప్‌ని ఎన్‌హ్యాన్స్ చేయాలని అడిగారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వద్ద ఆ ప్రతిపాదన ఉంది. వారు ఈ స్కీమ్‌ని రీస్ట్రక్చర్ చేస్తున్నారు. – With a hope to enhance the betterment of the lives of APSFGs. రాజేంద్రప్రసాద్‌గారు ఎన్ఆర్ఇజిఎస్., స్కీమ్ క్రింద మాట్లాడారు. కృష్ణా జిల్లా గురించి చెప్పారు. ఇది కృష్ణా డెల్టా ఏరియా కాబట్టి ఇంతకాలం ఈ స్కీమ్ క్రింద చేపట్టినవి, డెల్టా ప్రాంతం అంతా లో ప్రియారిటిలో ఉంది. This is demand driven programme. ఈ రోజు దాదాపు ఎన్ఆర్ఇజిఎస్.,కి యావత్ భారతదేశంలో మన రాష్ట్రానికి రూ.39,000 కోట్ల బడ్జెట్‌ప్రతిపాదిస్తే, అందులో రూ.6,000 కోట్లు ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టింది జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులో దీనిని రిగరస్‌గా చాలా ప్రియారిటితో టేకప్ చేస్తున్నాము. మీ మీ జిల్లాలకు కేటాయించడం జరిగింది. దాని ప్రకారంగా వెంటనే ప్రతిపాదనలు జిల్లా పరిషత్ ద్వారా పెట్టుకొని శాంక్షన్ అథారిటి కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. ఫైల్స్ పైకి క్రిందకు తిరగవలసిన అవసరం లేదు. వెంటనే ఏమి పనులు ఉన్నాయో త్రూ, పంచాయితీరాజ్ ఇన్‌స్ట్యూషన్స్‌ని ఐడెంటిఫై చేసుకొని కలెక్టర్ ద్వారా ఆమోదం పొందాలని తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు పాలడుగు వెంకట్రావుగారు అసెట్ క్రియేషన్‌లాగా ఫోకస్ పెట్టాలని సలహా ఇచ్చారు. డిఆర్‌డిఎల్.,లో మేము చేపట్టే కార్యక్రమాలన్నీ అసెట్ క్రియేషన్‌ని టార్గెట్ పెట్టుకొని చేస్తున్నాము. బిలో పావర్టీ లైన్ లైవలీహుడ్ పొందాలని ఈ కార్యక్రమం చేస్తున్నాము. సుధాకర్‌రెడ్డి గారు ఓపెన్ వెల్స్ గురించి మాట్లాడారు. గడచిన వారం, పది రోజులలో చాలా మంది గౌరవ హోమ్ మంత్రిగారు, మంత్రివర్గ సహచరులు అందరూ దీనిమీద మాట్లాడడం జరిగింది. గతంలో ఎక్స్‌పీరియన్సెస్ తీసుకుంటే ఓపెన్ వెల్స్ విషయంలో చాలా పెద్ద ఎత్తున మాల్ ప్రాక్టీసెస్ జరుగుతుండింది. దాని మూలంగా కేస్ బై కేస్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌తో ఐడెంటిఫై చేసుకొని దానికి శాంక్షన్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సోషల్ ఆడిట్ గురించి గౌరవ సభ్యులు అనంతపురం జిల్లా గురించి చెప్పారు. సోషల్ ఆడిట్‌లో ఎన్‌జిఓస్., ఎవరినీ ఇన్‌వాల్వ్‌మెంట్ చేయడం లేదు. ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఎంఎల్ఏస్., ఎంఎల్‌సిలను దీనిలో ఇన్‌వాల్వ్ చేయడం లేదు. సోషల్ ఆడిట్‌లో అక్కడ ఎన్ఆర్ఇజిఎస్., గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పని చేస్తున్నారో, అటువంటి వారిని మోటివేట్ చేసి వారిని సోషల్ ఆడిట్‌లో, అంటే చదువుకున్న యువతీయువకులు ఐడెంటిఫై చేసి ఆ గ్రామ స్థాయిలో, వాస్తవంగా పనులు జరిగాయా, సరిగ్గా ఉన్నాయా, లేదా తేడాలు ఉన్నాయా లేదా అనేది వారి ద్వారా వివరాలు తెలుసుకొని ఆ మండలాలకు సంబంధించిన గ్రామాలన్నింటిలో మండల స్థాయిలో ఒక పబ్లిక్ డిస్కషన్ పెట్టుకొని గ్రామ సభ క్రింద మండల స్థాయి సభ క్రింద దానిలో ఎక్కడ తప్పొప్పులు జరుగుతున్నాయో, వాటిని ఎత్తిచూపడం జరిగింది. డబ్బు రికవరి చేయడం జరిగింది. రూ.3 కోట్లు ఆ విధంగా రికవరి చేశాము. కేవలం రికవరి కాకుండా, మరింత సీరియస్ చేస్తే దీని మీద క్రిమినల్ కేసులు ఫైల్ చేయాలని వారి మీద మాల్ ప్రాక్టీస్ చేస్తే వారి మీద చర్యలు తీసుకోవడానికి క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టబద్ధంగా వారి మీద చర్యలు తీసుకోవడానికి ఇప్పటికే మేము చర్యలు తీసుకున్నాము.

ఉ.10.40

## పోలీసు సిబ్బంది నియామకం

ప్రశ్న నెం. 53 (2549)

శ్రీ బి. మోహన్‌రెడ్డి;

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) శాంతి, భద్రతల నిర్వహణ కోసం పోలీసు సిబ్బంది తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, నియామకం కోసం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి)ః

అ) లేదండీ.
ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో శాంతి, భద్రతల నిర్వహణ కోసం 35831 ఎగ్జిక్యూటివ్ పదవులను మూడు దశలలో అంటే; 2007-08 లో 11,945 పదవులు, 2008-09లో 11,945 పదవులు 2009-10 లో 11,941 పదవుల నియామకానికి మంజూరు నిచ్చింది.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్) ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఎనభైవేలమంది ఉద్యోగులను రిక్రూట్ చేసినట్లుగా సమాధానంలో ఉన్నది. శాంతిభద్రతల పరిరక్షణకు ఇది సరిపోతుందా అని అడుగుతున్నాను. భద్రత విషయంలో ఎమ్ఎల్ఏలకు, ఎమ్ఎల్‌సిలకు మధ్య తేడా చూపిస్తున్నారు. ఎమ్ఎల్ఏలకు పెద్ద పెద్ద గన్‌లు ఇచ్చి గన్‌మాన్‌లను పంపిస్తున్నారు. ఎమ్ఎల్‌సిలకు మాత్రం కా నరాని గన్‌లు ఇచ్చి పంపిస్తున్నారు. ఎమ్ఎల్ఏలది, ఎమ్ఎల్‌సిలకు ప్రాణం ఒక్కటే. ఈ వివక్ష ఎందుకు చూపిస్తున్నారో చెప్పవలసిందిగా మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నారు.

శ్రీ సింగం బసవపున్నయ్య (అసెంబ్లి) ః ఎమ్ఎల్‌సిలకు శత్రువులు ఉండరని బహుశ అలా ఇచ్చి ఉండవచ్చు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) ః అధ్యక్షా, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలలో కొత్తగా చేపట్టబోయే నియామకాలలో ఏఆర్, స్పెషల్ పోలీసు, శాంతిభద్రతల సిబ్బంది అని కాకుండా అందరినీ కలిపి రిక్రూట్ చేస్తారు. కంబైన్డ్‌గా రిక్రూట్ చేసి ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి వాళ్లని turn out basis మీద మారుస్తారు. ఆ ఎక్స్‌పీరియన్స్‌ను బట్టి మనరాష్ట్రంలో కూడా అదే విధంగా రిక్రూట్‌చేసి, తరువాత మార్పిడి చేస్తే అన్ని రంగాలలోనూ వారు అనుభవం సంపాదిస్తారనేది నిపుణుల అభిప్రాయం. అందుచేత మీరు అవలంబించబోయే విధానంలో ఏవైనా మార్పులు చేయబోతున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : చర్లపల్లి జైల్‌లో చాలా ఖాళీలు ఉన్నాయని మంత్రిగారి దృష్టికి నేను తీసుకురావడం జరిగింది. మీరు నియమించినటువంటి పోస్టులలో అక్కడి పోస్టులను భర్తీ చేయడం జరిగిందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజమాబాదు) : అధ్యక్షా, ఎమ్ఎల్‌సిలకు ప్రోటోకాల్ ప్రకారం 2+2 ఉన్నదా లేదా అని అడుగుతున్నాను. ఎమ్ఎల్ఏ అడిగిన వెంటనే పంపించేశారు కానీ, ఎమ్ఎల్‌సిలకు 1+1 పంపించారు.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, మేము ప్రజాప్రతినిధులచేత ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చాము. ఈ సందర్భంలో మా రక్షణ గురించి జిల్లా ఎస్.పిలతో మాట్లాడినప్పుడు ఏఆర్ పోలీస్ రిక్రూట్‌మెంట్ జరగడం లేదు. దాంట్లో కొరత ఉండడం వల్ల మీకు భద్రతకల్పించలేకపోతున్నామని అన్నారు. అసలు ఏఆర్ పోలీసు విభాగంలో కొరత ఉన్నమాట వాస్తవమా కాదా తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, అసలు ఎమ్ఎల్‌సిలలో భద్రత వద్దన్న వాళ్లు ఎంతమంది అనే లిస్టు తమ వద్ద ఉన్నదా లేదా తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Any way, there is short discussion on this subject separately. All of you can participate during the discussion.

శ్రీ తిరుమల శ్రీనివాసులు (కర్నూలు) : అధ్యక్షా, పోలీసు విభాగంలో కొరత ఉన్నదా అని అడిగినప్పుడు లేదని మంత్రిగారు సమాధానమిచ్చారు. అది వాస్తవం కాదని నేననుకుంటున్నాను. The community needs of the police are always not commensurate with the population. ఇతర రాష్ట్రాలలో 1500 కి ఒక పోలీసు ఉన్నారు. అలాగే మన రాష్ట్రంలో ప్రతి 772 మందికి ఒక పోలీసు ఉన్నారు. There is always dearth of the police personnel. It is a chronic problem and the problem cannot be solved that easily. Some of the foreign countries have adopted the community policing system, wherein we shed the role of maintaining the jails, traffic and neighborhood schemes and give it to the people under community policing system. It is a subject, which is currently followed in European countries. It is better, we adopt the community policing in our state too. Last time, I have mentioned this point. No police station is having adequate police personnel, no police circle in the state is having adequate police personnel and they are always facing the dearth of police personnel because our needs are growing very much. లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే పోలీసులందరూ భద్రతకై వెళ్లిపోతారు. ఒక్క సెంట్రీ తప్ప స్టేషన్లలో ఎవరూ ఉండరు. ప్రాక్టికల్‌గా చెబుతున్నారు. It is time for us to think in terms of community policing. మీ ద్వారా నేను మినిస్టరుగారికి విన్నవించేదేమంటే, let her organize some type of workshop so that we can focus some light on this subject.

MR. CHAIRMAN: Madam, one supplementary from me, 35000 పోస్టులకు ఎన్ని ఫిలప్ చేశారు, ఇంకా ఎన్ని భర్తీ చెయ్యవలసి ఉంది?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు కేవలం పోలీసు రిక్రూట్‌మెంట్‌మీద ప్రశ్న వేయడం జరిగింది. కానీ ఇక్కడ సభ్యులు వేసిన ప్రశ్నలు వేరుగా ఉన్నాయి. పర్సంటేజీ ప్రకారం తీసుకుంటే ఎంతమందిని రిక్రూట్ చేసుకున్నా సరిపోని వ్యవస్థ ఉంటుందనేది వాస్తవం. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది ఎంతో

పని ఒత్తిడికి గురవుతున్నారనే విషయం మనకందరకూ తెలిసినదే. దీన్ని గమనించి గత సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు 35,831 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయమని ఆదేశాలిచ్చారు. దేశంలో ఏరాష్ట్రం కూడా ఇంత పెద్ద ఎత్తున పోలీసు నియామకాలను చేపట్టలేదు. అంతకు ముందు 2004 నుండి 2007వరకు కొంతమందిని అపాయింట్ చేసుకున్నాము. ఇంచుమించు 26,988 మంది కానిస్టేబుళ్లని, 2580మంది సబ్ ఇన్స్పెక్టర్లని అప్పటికే అపాయింట్ చేయడం జరిగింది. జీవో ఎమ్.ఎస్. 257 ద్వారా 35831మంది పోలీసు ఉద్యోగులను అపాయింట్ చేయమని చెప్పడం జరిగింది. అందులో భాగంగా 2008-09 సంవత్సరంలో మొదటి దశలో 14254 పోలీసు కానిస్టేబుళ్లను,1439 సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. రెండవ దశలో 15645 పోలీసు కానిస్టేబుళ్లను, 1367 సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. మూడవ దశలో మిగతా పోస్టులను కూడా భర్తీ చేస్తాము. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఇప్పటివరకు మొత్తం దాదాపుగా 58291 పోస్టులను భర్తీ చేయవని ఆదేశాలివ్వగా వాటిని భర్తీ చేసే దిశలో కృషి చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రస్తుత జనాభాతో పోల్చుకుంటే గౌరవ సభ్యులు చెప్పినట్లు 998 మందికి ఒక పోలీసు సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ రిక్రూట్మెంట్ పూర్తయితే 629 మందికి ఒక పోలీసు సిబ్బంది చొప్పున పనిచేయడానికి అవకాశమేర్పడుతుంది. ఇప్పుడు చేపట్టిన రిక్రూట్మెంట్ పూర్తయితే 139341 మంది సిబ్బంది అవుతారు.

ఉ. 10.50

ఆవిధంగా ఇందులో ఉన్న గ్యాప్ని కూడా పూర్తిచేయగలుగుతామని మీకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్టు జైల్ డిపార్ట్మెంట్కి సంబంధించిన ఇష్యూ గతంలో మా దృష్టికి తీసుకువచ్చారు. అందులో ఉన్నటువంటి పోస్టులను కూడా ఈ రిక్రూట్మెంట్ పూర్తి అయిపోతే, భర్తీ చేయడం జరుగుతుంది. తమిళనాడు రిక్రూట్మెంట్, మన రిక్రూట్ మెంట్ మోడలు వేరుగా ఉన్నాయి. దేశంలో ఆంధ్రప్రదేశ్ రిక్రూట్మెంట్ మోడలే బాగుందని చెప్పి చాలామంది ప్రశంసిస్తున్నారు. ఎం.ఎల్.సి.లకు, ఎం.ఎల్.ఏలకు గన్మెన్ల విషయంలోతేడా ఏమీలేదు. ఎవరికైతే తేడా ఉందన్నారో వారందరికీ కూడా గన్మెన్లను ఇవ్వడం జరుగుతుంది. ఎక్కడా, ఎవరికీ చిన్నచూపు చేయడం లేదనే విషయం మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, సివిల్ రిక్రూట్మెంట్లో జాయినయితే అందులోనే రిటైర్ అవుతున్నారు. ఆర్మ్డ్ రిజర్వ్ అయితే, ఆర్మ్డ్ రిజర్వ్లోనే, స్పెషల్ రిజర్వ్డ్ అయితే స్పెషల్ రిజర్వ్లోనే రిటైర్ అవుతున్నారు. దానికి బదులుగా...

<u>పాఠశాలల్లో ట్యూషన్ ఫీజును నియంత్రించుటకు కమిటీ</u>

ప్రశ్న నెం. 54 (2946)

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి;

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో గుర్తింపు పొందిన పాఠశాలలలో బోధనా రుసుంలను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు కమిటీలో తల్లితండ్రుల ప్రతినిధులను చేర్చకపోవడానికి గల కారణాలు ఏమిటి?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు ):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేశారనీ, ఆ కమిటీ వారి రికమెండేషన్ ఇచ్చిందనీ, వార్తాపత్రికలలో పుంఖాను పుంఖాలుగా చదివాము. అది రాష్ట్ర స్థాయి కమిటీనా, లేక స్టడీ కమిటీనా ఏదయినా కావచ్చు. రాష్ట్ర స్థాయి కమిటీ అయినట్లయితే రాష్ట్రంలోని ఎన్ని ప్రాంతాలు పర్యటించారు, వారు సంప్రదించిన విద్యాసంస్థలు, నిపుణుల వివరాలు చెప్పగలరా? తల్లిదండ్రులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ప్రవేశపెట్టలేదనేటటువంటి మీమాంసతో వాళ్ల సంగతి మనకెందుకులే, దీనిమీద కమిటీ వేసి, 'మమ' అనిపించుకుందామనేటటువంటి ఉద్దేశ్యంతో ఉన్నారా,లేక మీ దృష్టికి ఫీజుల పెంపు విషయం సీరియస్‌గా వచ్చినటువంటి విషయం వాస్తవమా? అలాగే 1994 జీవో 1 ప్రకారంగా గుర్తింపు పొందిన పాఠశాలలకు కొన్ని నియమనిబంధనలున్నాయి. ఆ నియమనిబంధనలను 1994 – 2004 వరకు ఎన్ని మినహాయింపులు ఇచ్చారో తెలియజేయగలరా?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, పాఠశాలలో ట్యూషన్ ఫీజు నియంత్రణ ఎప్పటివరకూ జరుగుతుంది. రెండవది ట్యూషన్ ఫీజే కాదు, బిల్డింగ్ ఫండ్ ద్వారా లక్షల, కోట్ల రూపాయలు స్కూళ్ళలో తల్లిదండ్రుల దగ్గర వసూలు చేస్తున్నారు. బిల్డింగ్ ఫండ్‌ని కూడా నిరోధించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా విద్యాశాఖ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఫీజుల నియంత్రణకు సంబంధించి జీవోల ద్వారానే పరిష్కరించాలని అనుకుంటున్నారా, కోర్టు తీర్పుని దృష్టిలో పెట్టుకుని యాక్ట్ ఏమన్నా చేసి, దీనిమీద ఏమైనా నియంత్రణ చేస్తున్నారా?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గుర్తింపు పొందిన పాఠశాలల కమిటీ అన్నారు, అసలు గుర్తింపు పొందని పాఠశాలలలో విపరీతంగాఫీజులు వసూలు చేస్తున్నారు. వాటిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు అనేది నా సూటి ప్రశ్న.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, ఫీజు నియంత్రణ కమిటీ లేదని మంత్రిగారు అన్నారు. ఫీజు నియంత్రణ కమిటీ లేకపోవడం వల్ల రాష్ట్రంలో చాలా స్కూళ్ళలో టైమ్ సెన్స్ ఉండడలేదు. ఫీజు కమిటీ కంపల్సరీగా వెయ్యాలి, ఎప్పటిలోగా వేస్తారు.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రైవేటు పాఠశాలలో వసూలు చేసే ఫీజులకి, టీచర్ల జీతాలకి ఏ మాత్రం పొంతన లేకుండా పోతోంది. వాళ్లు చాలా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. వెట్టిచాకిరీ చేయించుకోవడం

జరుగుతోంది. టీచర్ల క్వాలిఫికేషన్ కూడా చూడడం లేదు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ప్యాస్ అయినవారిని కూడా పెట్టుకోవడం జరుగుతోంది. దీనిమీద కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ మోహన్‌రెడ్డి, , శ్రీ దాచూరి రామిరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీమతి పద్మావతి గార్లు అడిగిన అంశాలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. సభ్యులు అడిగిన ప్రశ్నల ప్రకారం సమాధానం చెప్పడం జరిగింది. ఒక స్టడీ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టుని కూలంకషంగాపరిశీలన చేస్తున్నాము. దానిద్వారా ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రాబోతోంది. శ్రీ కృష్ణారెడ్డి మరో అనుబంధ ప్రశ్న వేస్తూ జీవో ఎం.ఎస్. నెం. 1 కి సవరణలు తెచ్చారా అన్నారు, తెచ్చాము. To Strengthen the Educational Institutions ఆ జీవోకి సంబంధించి మరికొన్ని సవరణలు చేయవలసినవసరం ఉంది. శ్రీ శ్రీనివాసులు నాయుడు ఒక కమిటీ నియంత్రణ ఉండాలని చెప్పారు, ఆయన ఆలోచనని కూడా పరిగణనలోనికి తీసుకుంటామని చెబుతున్నాను. శ్రీ సుబ్బారెడ్డి గుర్తింపు లేని స్కూళ్ళ గురించి అడిగారు, తప్పకుండా అలాంటి స్కూళ్ళమీద చర్యలు తీసుకుంటాము. గౌరవ సభ్యులందరూ తమ దృష్టికి వచ్చిన స్కూళ్ళను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, సభ్యులు చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని త్వరలో ఒక కార్యాచరణ పథకం ద్వారా మీ ముందుకు వస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆగస్టు 04,05 తారీఖులు రెండు రోజులు రిజర్వ్‌డ్ ఫర్ షార్ట్ డిస్కషన్స్. ప్రైమరీ, సెకండరీ, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్, again both are clubbed. What I want to suggest is that one day we can take up discussion on Primay Education and Secondary Education. On the second day we can take up discussion on Higher Education and Technical Education. Is it agreeable to the House?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ సూచన మా అందరికీ అంగీకారమే.

<u>పెట్రోలియం, రసాయన, పెట్రోరసాయన పెట్టుబడుల ప్రాంతీయ బోర్డు</u>

ప్రశ్న నెం. 55 (2785)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, మల్లుల లక్ష్మీ నారాయణ, నిమ్మకాయల చినరాజప్ప;

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారంతెలియజేస్తారా;

అ) పెట్రోలియం, కెమికల్, పెట్రో కెమికల్ పెట్టుబడుల రీజియన్ బోర్డును ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేయడం జరిగింది; అందుకు సంబంధించిన వివరాలతోపాటుగా బోర్డు చేపట్టిన చర్యలు ఏమిటి;
ఇ) చేపట్టాలని ప్రతిపాదించిన కార్యక్రమాల వివరాలు ఏమిటి?

భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ) :

అ) అవునండీ.

ఆ) అండ్ (ఇ) కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, రసాయనిక, పెట్రో కెమికల్ పెట్టుబడుల రీజియన్ విధానానికి అనుగుణంగా, ఈ క్రింది ఉద్దేశాలు/కార్యకలాపాలతో విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలలోని 10 మండలాలకు వర్తింపు చేస్తూ 24-05-2008 తేదీ గల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జిఓఎంఎస్‌నెం. 373 ద్వారా విశాఖపట్టణం - కాకినాడ పెట్రోలియం, కెమికల్, పెట్రో కెమికల్ పెట్టుబడి రీజియన్ స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వికెపిసిపిఐఆర్‌ఎస్‌డిఏ)ని ఏర్పాటు చేయడం జరిగింది.

1. పిసిపిఐఆర్ ప్రాంతం కోసం మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయడం.
2. చుట్టుప్రక్కల ప్రాంతాలలో సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను అభివృద్ధిపరచి, మెరుగు పర్చడంలో అమలు, రెగ్యులేటరీ విధులు.
3. గృహనిర్మాణం వంటి సామాజిక మౌలిక సదుపాయాలు. ఆ ప్రాంతంలో ప్రజల జీవనోపాధి ప్రభావం, జీవన ప్రమాణాల నాణ్యత, పర్యావరణ అంశాలు మొదలగునవి.

పై ఉద్దేశ్యాలను సాధించడానికి కార్యకలాపాలు, కార్యక్రమాలను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిగురించి చాలా సార్లు అభ్యంతరపరచడం జరిగింది. కోస్టల్ కారిడార్‌ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కోస్టల్ కారిడార్‌లో ఒక భాగంగా పిసిపిఐఆర్‌ని నోట్‌పై చేశారు. దీనిని కంటిన్యూ చేస్తున్నారు కాబట్టి కోస్టల్ కారిడార్ ఉన్నట్లేనా?

ఉ. 11.00

రెండవది ల్యాండ్ అక్విజిషన్ చేయమని ఒకసారి చెప్పడం జరిగింది. కాని పాలసీ పేపరులో దాదాపు 250 చ.కి.మీ. మేర గవర్నమెంట్ ల్యాండ్ అక్వయిర్ చేస్తామని చెప్పడం జరిగింది. అంచేత దీని వల్ల రైతులకు, మత్స్యకారులకు, ప్రజలందరికీ అపకారం జరుగుతుంది. ఇప్పటికే విశాఖపట్టణం నగరం చుట్టు ప్రక్కల ఉన్న హిందుస్థాన్ జింక్ ఫ్యాక్టరీ వంటి ఇతర ఫ్యాక్టరీల వల్ల సాయంత్రం మూడు గంటలయ్యేసరికి నల్లటి కాలుష్యం మొత్తం మేఘాల్లాగా కమ్ముకుంటున్నాయి. చాలా బ్యాడ్ స్మెల్ వస్తోంది ఈ చివరి నుండి ఆ చివరి వరకు. కార్లో కూర్చొని ముక్కు మూసుకున్నా, ఇంట్లో తలుపులు వేసుకుని కూర్చున్నా, భరించలేని దుర్గంధం వెలువడుతుంటుంది. దాన్ని భరించలేని పరిస్థితి ఉంది. తూర్పు గోదావరి మరియు విశాఖ జిల్లాల్ని పూర్తిగా పొల్యూట్ చేసే పరిస్థితులు ఏర్పడుతాయి కెమికల్ ఇండస్ట్రీస్ వల్ల. విశాఖ జిల్లాలో కెమికల్ ఇండస్ట్రీస్ పెట్టడం వల్ల మాకు ప్రమాదం ఏర్పడుతుంది, అటువంటి కెమికల్ ఇండస్ట్రీస్ పెట్టడానికి వీల్లేదని తీర్మానించడం జరిగింది జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో. ఇటువంటి ఇండస్ట్రీస్ ఏర్పాటు పేరుతో మొత్తం గవర్నమెంట్ ల్యాండ్‌ను ప్రయివేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. గతంలో ఏమో ల్యాండ్ అక్వయిర్ చేయమని క్లియర్‌గా చెప్పడం జరిగింది. మరొక ప్రక్క ఏమో అక్వైర్ చేస్తామని అంటున్నారు. ఇందులో క్లారిటీ లేదు. మేము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం -- ఈ ప్రయత్నాన్ని మీరు విరమించుకుంటారా లేదా? కెమికల్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో మా

జిల్లా ప్రజలందరూ భయాందోళనకు గురవుతున్నారు. మా ప్రాణాలకు గండం ఏర్పడబోతున్నది. కాబట్టి దీన్ని మీరు విరమించుకుంటారా లేదా? రైతుల ప్రయోజనాలను కాపాడతారా లేదా ? అక్కడ ఉన్న ఫిషర్‌మెన్ అంతా సముద్రజలాల మీదనే తమ జీవనోపాధి కోసం ఆధారపడి ఉన్నారు. కాలుష్యం వల్ల ఫిషింగ్ యాక్టివిటీస్ దెబ్బతినే ప్రమాదం ఉంది, కాబట్టి వారి జీవన విధానాన్ని సంరక్షించడానికి గాను దీన్ని విరమించుకుంటారా లేదా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, వీరభద్రరావుగారు చెప్పినట్లుగా కోస్టల్ కారిడార్‌కు, పిసిపిఐఆర్‌కు ఎటువంటి సంబంధం లేదు. ల్యాండ్ అక్విజిషన్ చేయమని చెప్పారు, కాని చేస్తున్నట్లుగా పేపర్‌లో ఉందని గౌ.సభ్యులన్నారు. ఒక్క ఎకరం కూడా ల్యాండ్ అక్వయిర్ చేసే ప్రసక్తే లేదు. మూడవది, పర్యావరణానికి చాలా ఇబ్బంది కల్గుతుందని, మత్స్యకారులకు లేదా, విశాఖ జిల్లా, కాకినాడలో ఉన్న ప్రజలకు చాలా ఇబ్బంది కల్గుతుందని అన్నారు. ఈ విషయంలో ఏ ఒక్కరు కూడా అనుమానం పడటం కాని, భయపడవలసిన పని కాని లేదు. సదరు ఇండస్ట్రీస్ నుండి వచ్చే కాలుష్యపు జలాల్ని కామన్ ఎఫ్ల్యూయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా పూర్తిగా ట్రీట్‌మెంట్ చేసిన తర్వాతే, సముద్రంలో ఒకటిన్నర నుండి రెండు కి.మీ. దూరంలోకి డీప్ సీ లోకి తీసుకుని వెళ్లి కలపడం జరుగుతుంది. దాని వల్ల పర్యావరణానికి ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడదు. పర్యావరణ పరిస్థితులను స్టడీ చేయడానికి జర్మనీ దేశానికి చెందిన కంపెనీకి బాధ్యతలు అప్పగించడం జరిగింది. మన దేశంలోనే కాదు, పర్యావరణ సమతుల్యతను స్ట్రిక్ట్‌గా అమలుచేసే ఏయే దేశాలు ఉన్నాయో, ఆ దేశాలన్నీ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సింగపూర్‌లోని జూరాంగ్ డ్యామ్, చైనాలో షాంఘై, యు.ఎస్.ఏ.లోని హోస్టింగ్, నెథర్లాండ్స్‌లోని రోథమ్ డ్యామ్ ఈ విధంగా ఎక్కడక్కడ అయితే పర్యావరణానికి చాలా ప్రాధాన్యత ఇచ్చే దేశాలున్నాయో, అక్కడ కూడా ఈ కెమికల్ పెట్రో కెమికల్ ఫ్యాక్టరీలున్నాయి. మనం కనుక ఈ విషయంలో ఆసక్తి చూపకపోతే, పెట్రో కెమికల్ ఇండస్ట్రీస్ మన రాష్ట్రానికి రావు. అంతే కాకుండా, పెట్రోలియం ఉత్పత్తుల శుద్ధి కర్మాగారాలు గాని, వాల్యు ఎడిషన్ చేసే సంస్థలు కాని రావు. మన రాష్ట్రం నుండి ఆ ప్రాజక్టులన్నీ బయటి రాష్ట్రాలకు వెళ్లిపోతే, మన సంపద, మనకు వచ్చే ఉద్యోగావకాశాలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు, ఎక్కడెక్కడ అయితే పోర్టు సదుపాయాలు ఉన్నాయో, ఆ రాష్ట్రాలు వారు అప్లయ్ చేసుకోమని సెంట్రల్ గవర్నమెంట్ అడిగినపుడు, గుజరాత్, వెస్ట్ బెంగాల్, కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అప్లయ్ చేసుకున్నాయి. వీటిలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, గుజరాత్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు అనుమతి ఇవ్వడం జరిగింది. వీటి వల్ల రైతులకు గాని, మత్స్యకారులకు గాని ఏ విధమైన ఇబ్బంది కలుగదు. ఒక్క ఎకరం కూడా ఫర్దర్‌గా అక్వయిర్ చేసే ప్రసక్తే లేదు. అంతేకాకుండా మన రాష్ట్రంలోని కాకినాడ, విశాఖపట్టణంలో మొత్తం దగ్గర దగ్గర అయిదు సెజ్‌లు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూల్స్ ప్రకారం ఈ అయిదు సెజ్‌లు సరిపోతాయి. అచ్యుతాపురంలోని ఫార్మా సెజ్, విశాఖపట్టణంలోని బ్రాండిక్స్ టెక్స్‌టైల్ సెజ్, విశాఖపట్టణంలోని పెట్రో డ్రగ్స్ సేజ్, నక్కపల్లి , కాకినాడ దగ్గర ఉన్న సెజ్‌లు -- ఈ అయిదు సెజ్‌లు – మనకు ఉన్న పరిస్థితులను బట్టి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం మనకు సరిపోతాయి. ఫర్దర్‌గా ఒక్క ఇంచు భూమిని కూడా అక్వయిర్ చేసి, డెవలప్ చేసే ప్రసక్తే లేదు. అంతేకాకుండా పిసిపిఐఆర్ అనేది ఒక స్పెషల్ అథారిటీ. ఇప్పుడు వుడా, హుడా, తుడా, సైబరాబాద్ డెవలప్‌మెట్ అథారిటీ, సత్యసాయి డెవలప్‌మెంట్ అథారిటీ, షంషాబాద్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ వంటి అథారిటీ సంస్థలు ఏ విధంగా ఉన్నాయో, ఆ విధంగానే పిసిపిఐఆర్ సంస్థ ఒక డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థ తప్ప మరొకటి కాదు. కాబట్టి దీని గురించి గౌ.సభ్యులు కాని, ప్రజలు గాని, మత్స్యకారులు గాని ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. మనం రూ. మూడు లక్షల కోట్ల పెట్టుబడిని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. దీంట్లో ఇప్పటికే కమిటెడ్ ఇన్వెస్టుమెంట్ దగ్గర దగ్గర లక్ష కోట్ల రూ.లు మనకు వచ్చింది. దీని ద్వారా దగ్గర దగ్గర పన్నెండు లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఇప్పటికే

దగ్గర దగ్గర కేంద్ర ప్రభుత్వం రూ.మూడు వేల కోట్లను రోడ్ల విస్తరణకు కాని, రోడ్ల నిర్మాణానికి గాని మనకు ఇచ్చింది. కాబట్టి దీని గురించి ఏ ఒక్కరూ అనుమానం పెట్టుకోవలసిన అవసరం లేదు. కోస్టల్ కారిడార్కు, పిసిపిఐఆర్కు ఏ విధమైన సంబంధం లేదని గౌ.సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఆయా దేశాలు పర్యావరణ పరిరక్షణ కొరకు చాలా బాగా పనిచేస్తున్నాయని చెప్పారు. కాబట్టి దీని విషయమై ఒక హౌజ్ కమిటీని వేసి, ఆ దేశాలకు పంపిస్తే బాగుంటుంది.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు :అధ్యక్షా, పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా ప్రభుత్వం సమాధానం ఇస్తున్నది తప్ప, రైతుల ప్రయోజనాలను కాని, మత్స్యకారుల ప్రయోజనాలను కాని, ప్రజల ప్రయోజనాలను గాని కాపాడాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనపడటం లేదు. తరువాత మంత్రిగారు ఇప్పుడు మాకు ఇచ్చిన సమాధానంలో చెప్పలేదు గాని, వారు తమ వెబ్లో పెట్టారు. అందులో పెట్టిన సమాధానానికి, ఇప్పుడు మంత్రిగారు సభలో చెప్పిన దానికి పొంతన లేదు. వెబ్లో ఏం పెట్టారంటే, it will notify the PCPR area under the relevant Act and acquire or assist in acquiring the land necessary for setting up of the infrastructure processing and non processing areas. అని చాలా స్పష్టంగా వారు చెప్పారు. కాని ఇప్పుడు మంత్రిగారు ఏం చెపుతున్నారు ఒక్క ఎకరం కూడా అక్వయిర్ చేయమన్నారు. Andhra Pradesh has already acquired 6,000 acres of land and another 20,000 acres was in process for fishing. In addition to this ONGC setting up 7.5 million tonnes refinery project in 1,000 acres of land in Kakinada SEZ of 9,000 acres.

ఉ. 11.10

అధ్యక్షా, ఆల్రెడీ 9 వేల ఎకరాలు ఆక్విజిషన్ చేయడం జరిగింది. ఆరు వేల ఎకరాలు ఆక్విజిషన్ చేయడం జరిగింది. ఇరువయి వేల ఎకరాలు ఆక్విజిషన్ చేస్తామని పేపరులో చెప్పడం అనేది జరిగింది. ఇన్ని చేసిన తర్వాత వీరు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. The PCPR may include one or more Special Economic Zones Industrial Parks, Free Trade, Ware House Zones and Export oriented units. ఇది అంతా చూస్తే, పరిశ్రమలకే మరల కట్టబెట్టడం కోసం ఆక్విజిషన్ చేయడానికి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది పూరక పిసిపిఐఆర్ అనే పేరు పెట్టారు. అనేక రకాలైనటువంటి పరిశ్రమలు కూడా రావడం జరుగుతుంది. పెట్రో కెమికల్ అనేదే కాకుండా ఇతరత్రా కూడా రావడం జరుగుతుంది. It is another SEZ. ఇందులో ఎన్ని సెజ్లు వస్తాయో కూడా తెలియదు. ఇప్పటికే సెజ్లు ఎక్కువై పోయి భూములు ఉపయోగించుకోక వాటిని కాన్సిలేజేషన్ చేయబోతే, వారు కోర్టుకు వెళ్లి స్టే ఉత్తర్వులు తెచ్చుకుంటున్నారు ఆల్రెడీ. ఇటువంటి పరిస్థితులలో మీరు ఇంకా అదనంగా సెజ్లు పెడతామంటున్నారు. గోవాలో సెజ్ల మీద ప్రజలు ఆందోళనలు చేస్తే, మొత్తం సెజ్లన్నింటిని కూడా స్టేట్ గవర్నమెంట్ రద్దు చేసింది. మీకు అవసరమైనటువంటివి మీరు వాడుకోండి. పారిశ్రామిక వేత్తలను, రైతులను ఒప్పించి, మెప్పించి మీరు ఆక్వైర్ చేసుకోండి. ప్రభుత్వం ఆక్వైర్ చేయదు అని చెబుతున్నారు. ఇందులో మీరు ప్రభుత్వం ఆక్వైర్ చేస్తుందని చెబుతున్నారు. మంత్రి గారి సమాధానంలో ఏమో ఒక ఎకరం కూడా మేము ఆక్వైర్ చేసే పరిస్థితి లేదని అంటారు. మాటలకు, పేపరుకు పొంతన లేకపోతే ఎట్లా సార్? అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా అడుగుతున్నాము, దయచేసి మీరు విరమించుకుంటారా లేదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఇది పూర్తిగా ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, నిరుద్యోగ యువత ప్రయోజనాల కోసం అవసరం. ఇది కనుక మనం చేపట్టకపోతే, ఈ రాష్ట్రంలో భవిష్యత్తు తరాలకు జవాబు చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో సంవత్సరానికి మూడు లక్షల మంది విద్యార్థులు బయటకు వస్తూ వున్నారు. ఐటిఐ గాని, పాలిటెక్నిక్ గాని, ఇంజనీరింగ్ కాలేజీలలో చదివి వాళ్లకు మనం భవిష్యత్తులో ఆన్సర్‌బుల్‌గా వుండే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడే దాంట్లో సమాధానం చెప్పారు. ఆల్‌రెడీ మన దగ్గర ఎస్‌ఈజెడ్ లలో గైడ్‌లైన్స్ మాత్రమే చదివారు అంతే. నేను ఏమి చెప్పానంటే మనకు ఆల్‌రెడీ ఆక్వైర్ చేసిన దాంట్లో అయిదు ఎస్‌ఈజెడ్ లు విశాఖపట్టణం, కాకినాడలలో వున్నాయి. కాబట్టి ఫర్‌దర్‌గా ఒక ఇంచ్ ఆఫ్ ల్యాండ్ కూడా ఆక్వైర్ చేయాల్సినటువంటి అవసరం లేదు. ఫర్‌దర్‌గా అంక్వైర్ చేయాలంటే రోడ్డు వైడెనింగ్ స్కీమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్‌కు తప్ప పరిశ్రమల కోసం ఒక ఎకరం భూమి కూడా ఎస్‌ఈజెడ్ ల కోసం ఎక్కడ కూడా ఆక్వైర్ చేయాల్సినటువంటి అవసరం లేదు. ఇది నిరుద్యోగుల కోసం, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరం. పెట్రో కెమికల్ ఇండర్‌స్ట్రీస్ కెమికల్ ఇండర్‌స్ట్రీస్ జోన్స్ వుండబట్టే, భారత దేశంలో గుజరాత్ నెంబర్ వన్ అయింది. Otherwise, గుజరాత్ నెంబర్ వన్ అయ్యే పరిస్థితి కాదు. పారిశ్రామికంగా వెనుకకు వెళ్లే పరిస్థితి. దీనికి బ్యాక్ గ్రౌండ్ ఏమిటంటే మన్‌మోహన్ సింగ్ గారు అమెరికాకు పోయినప్పుడు అక్కడ వున్నటువంటి ఇన్వెస్టర్‌లు ఇన్‌వైట్ చేయడం జరిగింది. ఇన్వెస్టర్‌లు ఇన్‌వైట్ చేసినప్పుడు పెట్రో కెమికల్ ఇండర్‌స్ట్రీస్, పెట్రో కెమికల్ ప్రొడక్ట్స్ ప్రాసెస్ ఇండర్‌స్ట్రీస్, ఫార్మా ఇండర్‌స్ట్రీస్ సపరేట్ జోన్స్‌గా రాకపోతే, మీకు మేజర్‌గా వున్నటువంటి ఇన్వెస్టుమెంట్స్ భారత దేశానికి వచ్చే పరిస్థితి కాదు, అందుకని మీరు అవి స్పెషల్ ఎకనామిక్ జోన్స్ ద్వారా గాని, స్పెషల్ డెవెలప్‌మెంట్ అథారిటీ రూపంలో గాని చేస్తే తప్ప భారత దేశం అభివృద్ధి కాదు, ఇన్వెస్టర్స్ రారనేటటువంటిది అక్కడ ఇన్వెస్టర్స్ ఇచ్చిన సలహా మేరకు, ఆయన ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేసి, టాస్క్‌ఫోర్స్ ద్వారా చేసి తర్వాత ఎక్కడెక్కడైతే పోర్ట్ ఫెసిలిటీ వున్నటువంటి రాష్ట్రాలలో applications ఫైల్ చేసుకోమనండి after guidelines framed by the Government of India. టాస్క్‌ఫోర్స్ రికమెండెషన్స్ మేరకు అప్పుడు మనకు ఆరు రాష్ట్రాలు అప్లయ్ చేసి వున్నాయి. మూడు రాష్ట్రాలు ఇన్‌క్లూడింగ్ వెస్టు బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఈ మూడు రాష్ట్రాలకు శాంక్షన్ అయి వున్నాయి. ఇది పూర్తిగా ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసం, నిరుద్యోగ యువత ప్రయోజనాలకు తప్ప ఇంకొకటి కాదు. దగ్గర దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.......

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఇంతవరకు వారు ఎంత మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ యిచ్చారు? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు అనే దాని మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, దీని వల్ల 12 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం వుంది. మూడు లక్షల కోట్ల రూపాయలు ఇన్వెస్టుమెంట్ ఆంధ్ర రాష్ట్రానికి వస్తుందని అనుకుంటున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కేంద్ర ప్రభుత్వానికి గాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని లేకపోతే ప్రైవేటు వ్యక్తుల ద్వారా గాని ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్‌కు దాదాపుగా రూ.20 వేల కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. ఆ లోకల్‌గా వున్నటువంటి విశాఖపట్టణం, కాకినాడ మధ్యలో వున్నటువంటి రోడ్లు అభివృద్ధి చేసే దాని విషయం గురించి మనవి చేయడం జరిగింది. ఇప్పటి వరకు దగ్గర దగ్గర మనకు ఎస్‌ఈజెడ్ లలో 61,000 ల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇది కనుక వస్తే, దాదాపు 12 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే పరిస్థితి వుందని నేను ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, ప్రొటెస్ట్ చేస్తామంటే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని వ్యతిరేకించినట్లు. ఎవరైతే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని వ్యతిరేకించాలని ప్రయత్నం చేస్తున్నారో, వాళ్లు మాత్రమే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తారు. వాళ్లు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును వ్యతిరేకించే వాళ్లు వ్యతిరేకించాలే తప్ప, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎవరూ కూడా అభివృద్ధిని వ్యతిరేకించరు. అభివృద్ధి నిరోదకులు మాత్రమే దీనిని వ్యతిరేకించాలి తప్ప, అభివృద్ధిని కాంక్షించే వాళ్లు మాత్రం దీనిని వ్యతిరేకించరు. అంతవరకు నేను చాలా క్యాటగారికల్‌గా చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ప్రభుత్వ వ్యతిరేకతకు మేము నిరసన తెలియజేస్తు వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు కార్మికులు**

Q.No.56 (2474)

MR. CHAIRMAN: Question No.56 is postponed. Now, Question No.57 is deemed to have been answered.

**REGISTRATION OF TWO WHEELERS**.

Q.No.57. (2661)

Sarvasri Bommidi Narayana Rao, Balasani Lakshminarayana, Ibrahim Bin Abdullah Masquiti;

Will the Minister for Transport be pleased to state:

a) whether it is a fact that there is a rule of present PAN Card for the registration of Two Wheelers;
b) the number of registrations stopped due to the said rule; and
c) the steps being taken to relax the rules for the registration of two wheelers ?

MINISTER FOR TRANSPORT (SRI S.VIJAYA RAMA RAJU)

a) Yes Sir
b) No Sir
c) Government has addressed a letter to Secretary, Ministry of Shipping and Road Transport and Highways to exempt the categories of Two wheelers, Three Wheelers, Tractor and Trailers.

<u>గుర్తింపు ఉన్న పాఠశాలలపై నియంత్రణ</u>

ప్రశ్న నెం.58 (2653)

శ్రీ పాలడుగు వెంకట రావు;

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

అ) ప్రైవేటు వ్యక్తులు నడుపుతున్న గుర్తింపు పొందిన పాఠశాలలపై ఏదైనా నియంత్రణ వుందా;

ఆ) కొంత శాతం విద్యార్థులకు అవే ప్రాంగణాలలో ఉచిత రెసిడెన్షియల్ విద్యను సమకూర్చడం కోసం దానిని బాధ్యతాయుతంగా చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?

సెకండరీ ఎడ్యుకేషన్, రెసిడెన్షియల్ స్కూల్స్, వయోజన విద్య శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు) :

అ) అవునండీ.

ఆ) లేదండీ.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, ఇక్కడ స్పెషల్ గ్రాడ్యుయేషన్ స్కూల్స్ ఏవైతే వున్నాయో వాటిని ఓపెన్ చేయాలి. ఈ రాష్ట్రంలో సెకండరీ ఎడ్యుకేషన్ పెద్ద బిజినెస్ అయింది. ఇప్పుడు కోట్ల రూపాయలు సంపాదించేటటువంటి కాన్వెంట్స్ వున్నాయి. వాళ్లందరికి రికగ్నిషన్ ఇచ్చేశాం. అవి ఎక్స్, వై, జడ్ పేరులు కూడా నేను చెప్పడం బాగుండదు. ఒకొక్క దాంట్లో 40 వేల మంది నుంచి 50 వేల మందిని తీసుకున్నటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి. వాళ్లను గురించి నేను ఏమి అడుగుతున్నానంటే కనీసం ఇంత డబ్బు ఎడ్యుకేషన్‌కు బిజినెస్‌కు మార్చిన ఈ దశలో ఒక 10 శాతమో, 15 శాతమో వాళ్లను ఫ్రీగా లేక పనికి వచ్చే వాళ్లనో తీసుకొని వాళ్లే భోజనం పెట్టి, వాళ్లే హాస్టల్‌లో వుంచి, వాళ్లే బాధ్యత తీసుకోవడానికి అభ్యంతరం ఏమిటని అడుగుతున్నాను. ఈ సమాజంలో బాధ్యతలను తీసుకునే వాళ్లు ఎవరు?

మిస్టర్ ఛైర్మన్ : వెంకట్రావు గారు సప్లమెంటరీలు వేయండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, నేను సప్లమెంటరీలనే అడుగుతున్నాను. ఈ సాంఘిక బాధ్యతను అనుసరించి ఈ స్కూల్స్ దత్తత తీసుకోవలసిన అవసరం వుంది. వాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. విద్యార్థులు పాసు అయిన తర్వాత వాళ్లు ఇచ్చే యాడ్స్‌ను చూస్తేనే సిగ్గుపడవల్సినటువంటి దశ వస్తుంది. కాబట్టి ఆ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్స్ ఫ్రీగా భోజనం పెట్టి, చదివించి బయటకు పంపడానికి అవకాశం వుందా, లేదా? వాళ్ల మీద ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటారా, లేదా? లేకపోతే వాళ్లు ఎడ్యుకేషన్‌లో బిజినెస్ ఎందుకు చేయాలని నేను అడుగుతున్నాను.

ఉ. 11.20

మిస్టర్ ఛైర్మన్ :11.20 అయింది. Please take your seat. I have to close the Question Hour by 11.00 A.M. You have taken two minutes time. మీరు క్వశ్చన్ వేశారు. సుబ్రహ్మణ్యం గారూ

రేపు మీ సబ్జక్టు ఉంది. You want to support others too. I have to take initiative. Now, I am not allowing you.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు పాలడుగు వెంకట రావుగారు చాలా ఆవేదనతో ఈ ప్రశ్న వేశారు అనిపిస్తుంది. విద్యాసంస్థలకు ప్రభుత్వపరంగా మేము పర్మిషన్ ఇవ్వవచ్చు. అవకతవకలు ఉంటే విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆ విధమైన కంట్రోల్ ప్రభుత్వానికి ఉంది. స్వంత రెస్పాన్సిబిలిటీగానే కొంతమంది పేద విద్యార్థులకు చదువు బాగుంటుందని ఇనీషియేషన్ చేస్తున్నాము. ఇది విద్యాసంస్థలతో చర్చించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ విద్యాసంస్థలు ఈ మధ్యకాలంలోవిద్యావ్యవస్థను గందరగోళ పరుస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. పత్రికలద్వారా తెలుసుకుంటున్నాము. ఈ పరిస్థితులలో విద్యావ్యవస్థను గందరగోళ పరుస్తున్న మరింత ముందుకు తీసుకుని పోవడానికి, పేదప్రజలకు అందుబాటులో వాల్యూబుల్ ఎడ్యుకేషన్‌ను తేవడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మంచి ప్రణాళికతో ముందుకు పోతున్నాము. ప్రభుత్వ పరంగా ఈ అంశం క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట రావు : అధ్యక్షా, మంత్రిగారిని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రైవేటు విద్యాసంస్థలు నారాయణ, చైతన్య వికాస్‌లలోలక్షలాదిమందిని తీసుకుంటున్నారు. సమాజాన్ని వారు శాసించడమే కాదు. డిఫర్ అయ్యే విధంగా చేస్తున్నారు. వందలాది మందిని వచ్చే జనరేషన్‌ను కూడా నాశనం చేస్తున్నారు. వారిపైన కంట్రోల్ పెట్టకుంటే, ఆ విద్యార్థులు ఎసి బస్సులలో దిగుతుంటే, పేదవాడు గోచి పెట్టుకుని చదువుతున్నాడు. దీనిపై చర్య తీసుకోకపోతే ప్రమాదానికి మనమే కారణం అవుతాము.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేది, 6 14 సంవత్సరాల మధ్యవున్న పసిపిల్లలకు స్కూల్‌లో ఎన్నిగంటలు ఇన్‌స్ట్రక్షనల్ అవర్స్ పెడుతున్నారు? ఈ విధంగా 12 గంటలు రోజుకు చదువు చెప్పడం వలన ఆ పిల్లల మనసులపై ఎంతటి ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు? దీనిని ప్రభుత్వం ఖండిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, జివో ఎంఎస్ నెం. 1 ప్రకారం రికగ్నేషన్ ఇస్తున్నారు. కానీ నార్మ్స్ పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలేదు. నార్మ్స్ తప్పిన పాఠశాలలను ఎన్నింటిని చూశాము. పర్యవేక్షణ కరక్టుగా జరుగుతున్నదా? ప్రభుత్వం ఇచ్చిన ఎకడమిక్ క్యాలెండరు ప్రభుత్వ పాఠశాలల్లో పాటిస్తున్నారు తప్ప ప్రైవేటు పాఠశాలల్లో పాటించడంలేదు. ఉదయం 7.00 గం. నుండి రాత్రి 7.00 గం. ల వరకు నాలుగు గోడల మధ్య కూర్చోబెట్టి వారికి క్రీడలు ఇతర యాక్టివిటీస్ లేకుండా చేస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాజ్యసభలో ఎలాగూ బిల్ పాస్ అవుతున్నది. లోక్‌సభకు ఎడ్యుకేషన్ బిల్లు వచ్చింది. 25 శాతం పేద బడుగు బలహీన వర్గాలకు సెపరేట్‌గా సీట్లు రిజర్వేషన్ చేయాలని బిల్‌లో ఎమెండ్‌మెంట్ రాబోతున్నది. దీనివిషయంలో మన రాష్ట్రప్రభుత్వం ఆ విధమైన పద్ధతిలో, గౌరవనీయులు పాలడుగు వెంకటరావుగారు అడిగినట్లుగా ప్రత్యేకమైన బాధ్యత తీసుకుని ఉచితంగా విద్యను అందించేదానికి ఏమన్నాచర్యలు చేపట్టడానికి ఆలోచన చేస్తుందా?

శ్రీ కె. ఎస్. లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, ఈ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో తప్పకుండా ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించేవిధంగా చట్టం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : సార్, గౌరవసభ్యులు చుక్కా రామయ్యగారు, శ్రీనివాసులు నాయుడుగారు, సుబ్బారెడ్డిగారు, లక్ష్మణ రావుగారు లేవనెత్తిన అంశాలను పరిశీలిస్తున్నాము. సుబ్బారెడ్డిగారు తెలియజేస్తున్నట్లుగా కొంత పర్సంటేజ్ ఆఫ్ సీట్లను విద్యాసంస్థలు ఇవ్వాలని కొత్తగా రైటాఫ్ ఎడ్యుకేషన్ బిల్లులో ఉన్నట్లుగా చూశాను. ఆ విధానం వచ్చిన తరువాత రాష్ట్రప్రభుత్వం దానిని పరిశీలిస్తుంది. చుక్కా రామయ్యగారు చెప్పిన అంశం పరిశీలించాల్సి ఉంది. లక్ష్మణరావుగారు కొన్ని సీట్లు రిజర్వు చేయడానికి చట్టం చేస్తే బాగుంటుందని సూచన చేశారు. తప్పకుండా ఈ అంశాలు పరిశీలిస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

## సవరించిన యు.జి.సి. స్కేళ్లను అమలు చేయుట

Q.No.59 (2504)

MR.CHAIRMAN: Question No.59 postponed at the request of the Member. Now, Question No.60.

## నకిలీ కరెన్సీ చలామణి

ప్రశ్న నెం. 60 (2773)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి;

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) అనేక అసాంఘిక శక్తులు రాష్ట్రంలో కోట్లాది రూపాయల విలువచేసే నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న విషయం వాస్తమేనా;

ఆ) ఇటీవల కాలంలో పోలీసు అధికారులు లక్షలాది రూపాయల నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి):

అ) అసాంఘిక శక్తులకు రాష్ట్రంలో కోట్లాది రూపాయల విలువచేసే నకిలీ కరెన్సీని చలామణి చేయడంలో ప్రమేయం ఉన్నమాట వాస్తమే. అసాంఘిక శక్తులతో పాటు అనేక నకిలీ కరెన్సీ కేసులలో విదేశీశక్తుల ప్రమేయం కూడా వున్నట్లు దృష్టికి వచ్చింది.

ఆ) అవునండీ. ఇటీవలి కాలంలో లక్షలాది విలువ గల నకిలీ కరెన్సీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2007, 2008, 2009లో జూన్ వరకు నమోదయిన నకిలీ కరెన్సీ కేసుల వివరాలను దిగువ ఇవ్వడమయింది .

| | 2007 | 2008 | 2009లో జూన్‌వరకు |
|---|---|---|---|
| నమోదయిన కేసుల సంఖ్య | 198 | 327 | 230 |
| అరెస్టయిన వ్యక్తుల సంఖ్య | 216 | 221 | 85 |
| స్వాధీనంచేసుకున్న మొత్తం నకిలీకరెన్సీ | 32062980 | 4498370 | 5593570 |

ఇ) నకిలీ కరెన్సీ నోట్లను సమర్థవంతంగా నియంత్రించడానికి ప్రభుత్వం సాధ్యమయిన అన్ని చర్యలను తీసుకుంటుంది.

1. ఎఫ్‌సి ఐ ఎస్ (నకిలీ భారతీయ కరెన్సీనోటు) కేసులను తక్షణమే రిజిస్టరు చేయడమయింది. వాటిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయడమయింది.

2. అన్ని కేసులలో సత్వరమే నిందితులను అరెస్టు చేయడమయింది. వారి నెట్‌వర్క్‌ను వెలికితీయడమయింది.

3. సి ఐడి, ఆర్థిక నేరాల విభాగంలోని ఎఫ్ ఐ సిఎస్ సెల్ రాష్ట్రంలో నకిలీ కరెన్సీతో ప్రమేయం ఉన్న అన్ని కేసులను పర్యవేక్షిస్తుంది. స్థానిక పోలీసులు ఇంటిలిజెన్సు ఇన్‌పుట్స్‌పై చర్య తీసుకుంటారు.

4. సత్వర దర్యాప్తు కోసం సర్క్యులర్లు, అడ్వైజరీ మెమోలను నియతకాలికంగా జారీచేయడమవుతున్నది.

5. సంఘటిత ముఠాల ప్రమేయానికి సంబంధించి, నకిలీ కరెన్సీకి బాధ్యులైన వారిపై న్యాయస్థానాలలో అన్ని కేసుల విచారణను సీనియరు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

6. ఎఫ్ ఐ సి ఎస్ రాకెట్లలో చాలామటుకు దేశం వెలుపల నుండి నిర్వహిస్తున్నందున, రాష్ట్ర పోలీసులు భారతీయ రిజర్వుబ్యాంకు ఆర్థిక మంత్రిత్వశాఖ ఎకనమిక్స్ ఇంటిలిజెన్సు బ్యూరోతోను, ఇతర ఇంటిలిజెన్స్ ఏజెన్సీలతో అనుసంధానాన్ని కలిగి వుంటున్నారు.

7. ప్రజలు విదేశీ రహస్య ప్రదేశాల నుండి ఎఫ్ ఐ సి ఎన్‌లను తీసుకుని రావడానికి నిరోధించడానికి అంతర్జాతీయ విమానాశ్రయాలలో తనిఖీని తీవ్రతరం చేయడమయింది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లి) : అధ్యక్షా, చాలా డీటెయిల్డ్‌గా గౌరవ మంత్రివర్యులు సమాధానం ఇచ్చారు. ఐ బి ఇన్ఫర్మేషన్ ప్రకారం, మన టాస్క్‌ఫోర్స్ పోలీసు, ఐ ఎస్ ఐకి సంవత్సరం క్రితం లింక్ పెట్టబడినట్లు నాదృష్టికి వచ్చింది. ఇది చాలా సీరియస్ మ్యాటరు. నా పక్కనే వున్న సభ్యుడు కూడా విక్టింగా ఉన్నారు. ఇండూస్ బ్యాంకు విశాఖపట్టణంలో ఆయన డ్రా చేస్తే నాలుగు వెయ్యి రూపాయల నోట్లు ఫేక్ కరెన్సీ నోట్లు రావడం జరిగింది. దీనికి డిటెక్టివ్ మెషీన్స్, మెకానిజం, ప్రజలను ఎడ్యుకేట్ చేసే మెకానిజం యుద్ధప్రాతిపదికన పనిచేయాలి. చాలా గందరగోళమైన పరిస్థితి ఉంది, ఆర్‌బి ఐ లింకేజ్ గురించి మంత్రివర్యులు చెప్పారు. దీనిని డిపార్ట్‌మెంట్ ఎప్పటికప్పుడు మానీటర్ చేయడంతో పాటు ఎడ్యుకేట్ చేయడం, పబ్లిసిటీ చేస్తూ, దొంగనోట్లు ఎట్లా వు ంటాయనే విషయాన్ని పెద్దఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.30

దీని మీద ఇంకా డిటెక్టివ్ మెషిన్స్, చెకింగ్ మెషిన్స్‌ను గురించి పెద్ద ఎత్తున ఏమైనా చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఇంకా దీనికి సంబంధించిన లేటెస్ట్ ఇన్‌పుట్స్ ఏమైనా వున్నాయా? ఇంటర్నేషనల్ టెర్రరిస్ట్

ఆర్గనైజేషన్స్, ఐఎస్ఐ కాకుండా ఇంకా ఏమైనా వున్నాయా ? మంత్రి గారు మేము అడిగిన విధంగా రిపోర్టు ఇచ్చారు, అందుకు ధన్యవాదాలు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సర్, నకిలీ నోట్లను నిరోధించడానికి స్పెషల్‌గా ఒక విభాగాన్ని ఏర్పరచే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా? వుంటే ఎప్పటిలోగా చేస్తారు? ఎందుకంటే, నకిలీ నోట్లు ఎక్కువ చలామణిలోకి వస్తే, మన ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తాయి కాబట్టి, ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకుంటోంది?

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు (విశాఖపట్నం) : అధ్యక్షా, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రక్కన పెడితే, నకిలీ కరెన్సీ నోట్లు బ్యాంకుల నుంచే వస్తున్నాయి. బ్యాంకులకు కనుక నకిలీ కరెన్సీ నోట్లు వచ్చినట్లయితే, ఆర్‌బిఐ ఆదేశాల ప్రకారం వాటిని కాల్చివేయాలి. కాని వారు అట్లా కాల్చివేయకుండా వాటిని బండిల్స్‌లో పెట్టి తిరిగి చలామణిలోకి తీసుకువస్తున్నారు. అటువంటి బ్యాంకుల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో నమోదైన కేసుల సంఖ్యకూ, అరెస్టయిన వ్యక్తుల సంఖ్యకూ చాలా తేడా వుంది. ఉదాహరణకు 2008లో 327 కేసులు నమోదైతే, 221 మంది మాత్రమే అరెస్టు చేసారు.

అట్లాగే 2009లో 230 కేసులు నమోదయితే, 85 మందిని మాత్రమే అరెస్టు చేసారు. దీనికి గల కారణమేమిటి ? దానికి సంబంధించిన వివరాలు చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : సర్, నేను మొదట్లోనే చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. దొంగనోట్లు చలామణిలో పెడుతున్న మాట వాస్తవం. ఇందులో విదేశీ అసాంఘిక శక్తుల చేతులు కూడా వున్నాయి. గౌరవ సభ్యులు శ్రీ సుధాకర రెడ్డి గారు అడిగిన దానికి అఫ్తాభట్టి అనే ముఠాపై కేసును నమోదు చేయడం జరిగింది. వారికి దీంతో సంబంధం వుందని తెలిసింది కాబట్టి వారిపై కేసును నమోదు చేయడం జరిగింది.

నకిలీ కరెన్సీ అనేది మన రాష్ట్రమే కాకుండా దేశం మొత్తం ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య. ఈ మధ్యనే భారతదేశం ఎదుర్కొంటున్న నకిలీ కరెన్సీని గురించి కేంద్ర ఆర్థిక ఇంటెలిజెన్స్ బ్యూరో ఒక సదస్సును నిర్వహించడం కూడా జరిగింది. దొంగనోట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని, వివిధ ఉగ్రవాద సంస్థలు వాటిని వినియోగిస్తున్నారని అందులో చర్చించడం కూడా జరిగింది. గత 4 సంవత్సరాల నుంచి దొంగ నోట్లను ఎక్కువగా పట్టుకోవడం జరుగుతోంది. కొన్ని కోట్లాది రూపాయలను పట్టుకోవడం జరిగింది. దొంగ నోట్లను రవాణా చేస్తున్న వారి మీద కేసులను పెట్టడం కూడా జరుగుతోంది

50 శాతం వరకూ మన కంట్రీలోనే జరుగుతోంది, మరొక 40 శాతం ఇతర మార్గాల దారా మన దేశానికి వస్తున్నాయి. బ్యాంకుల ద్వారా చలామణీ అయినట్లయితే, అటువంటి వారి మీద ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నారని అడగడం జరిగింది. ఆగస్టు 3న ఆర్‌బిఐతో రెవ్యూ మీటింగ్‌ను కండక్ట్ చేస్తున్నాము. బాంకుల యొక్క ప్రమేయం వుందని తెలిస్తే, వారి మీద కూడా తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది, అందులో ఏ రకంగానూ వెనుకాడము.

ఈ మధ్య సిఐడి వారితో ఒక కాన్ఫరెన్స్‌ను కండక్ట్ చేయడం జరిగింది. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఇందులో పాల్గొని ఏ విధంగా దీనిని కంట్రోల్ చేయాలని చర్చించడం జరిగింది. నకిలీ కరెన్సీ నోట్లను అరికట్టేందుకు గాను సిఐడి వారి నుంచి మనకు వచ్చే ఇన్ఫర్మేషన్ ప్రకారం యాక్షన్ తీసుకుంటాము. ఇదే కాకుండా, సిఐడి వారితోపాటుగా విదేశాలలో ముద్రితమవుతున్న నకిలీ కరెన్సీ నోట్లను అరికట్టేందుకు గాను కేంద్ర ఎకనామిక్ ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర ప్రభుత్వం నిఘా విభాగాలతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 60-ఎ (22 సి)

శ్రీ బి. చెంగల్‌రాయుడు

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) ఎంసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఏదేని వయోపరిమితిని నిర్ధారించారా;

(ఆ) ఫలితాలు ప్రకటించిన తరువాత వయసు తక్కువ అనే కారణంపై కొంత మంది విద్యార్థులకు అడ్మిషన్‌ను నిరాకరించిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఎంసెట్‌లో ర్యాంకు పొందిన విద్యార్థులకు వయస్సు నిబంధనలను సడలించే ప్రతిపాదన ఏదైనా వుందా?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణారావు):

(అ) అవునండి. అడ్మిషన్ల సంవత్సరం డిసెంబరు 31వ తేదీ నాటికి ఇంజనీరింగు కోర్సులో అడ్మిషను కోరే విద్యార్థులకు 16 సంవత్సరాలు, మెడికల్ కోర్సులో అడ్మిషను కోరే విద్యార్థులకు 17 సంవత్సరాల కనీస వయో పరిమితిని నిర్ణయించడమయినది.

(ఆ) అవునండి. మెడికల్ కోర్సులో ముగ్గురు విద్యార్థులకు అడ్మిషన్‌ను నిరాకరించడమయింది.

(ఇ) అవునండి. ప్రభుత్వం, విద్యార్థుల అభ్యర్థనపై నిర్ణయించిన వయో పరిమితులలో సడలింపును ఇస్తున్నది.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ మధ్య ఏజ్ రిలాక్సేషన్ గురించి ఇద్దరికి జిఒ ఇచ్చినా కూడా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి నిబంధనల ప్రకారం వారికి సీట్లను తిరస్కరించడం జరిగింది. తిరస్కరించిన తరువాత వారు మళ్లీ కోర్టుకు వెళ్లి తెచ్చుకోవడం జరిగింది. ఇక్కడ 21 సంవత్సరాల వయస్సును ఓటు వేయడానికి వయస్సుగా నిర్ధారించడం జరిగింది. దానిని 18 సంవత్సరాలకు రిలాక్స్ చేసారు.

ఇప్పుడు విద్యార్థులు 17 సంవత్సరాలకు ఇంటర్మీడియట్ పాస్ అయి వుంటారు. ఆ తరువాత వారు ఎంసెట్ పాస్ అయి వుండాలి. దానిని బేస్ చేసుకుని తదుపరి కోర్సులో అడ్మిషన్ ఇవ్వకుండా, మీకు 17 సంవత్సరాలు కంప్లీట్ కావాలి, 18 సంవత్సరాలు కంప్లీట్ కావాలని నిబంధనలు పెట్టడం వల్ల మేధావంతులవలైన

విద్యార్థులకు అడ్మిషన్ రాకుండా పోతోంది. ఒరిజినల్‌గా వారు ఒసిలో రావలసిన వారు బిసిలో రావడం జరిగింది. ఈ సంవత్సరం వారు గట్టెక్కారు. ఉత్తరోత్రా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్‌లో కాని, టెక్నికల్ ఎడ్యుకేషన్ గైడ్‌లైన్స్‌లో కాని ఏజ్ ఫాక్టర్‌ను తీసివేయాలని, మెరిట్ ప్రకారం తీసుకోవాలని, ఇంటర్మీడియట్ పాసై, ఎంసెట్ పాసైన వారిని మెరిట్ మీద తదుపరి కోర్సులలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : ఏజ్ రిలాక్సేషన్‌కు సంబంధించి, సహజంగానే ఎంసెట్ మార్క్స్ బాగా వచ్చి, మంచి ర్యాంకు వచ్చి, తక్కువ ఏజ్ వున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ సంవత్సరం ఇద్దరు పిల్లలు గవర్నమెంటు ముందుకు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వున్న నిబంధనలను అనసరించి, ఏజ్‌ను మన ప్రభుత్వం రిలాక్స్ చేయడం జరిగింది. వారికి ఇద్దరికి ఇచ్చిన తరువాత మరొక ముగ్గురు మెడికల్ విభాగపు విద్యార్థులు వచ్చి అడిగితే వారికి కూడా అదే విధంగా ఏజ్ రిలాక్సేషన్‌ను ఇవ్వడం జరిగింది, మొత్తం 5 మందికి రిలాక్సేషన్‌ను ఇవ్వడం జరిగింది.

అయితే మన రాష్ట్ర ప్రభుత్వపు నిబంధనలను సడలించి విద్యార్థులను అనుమతించినప్పటికీ, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి నిబంధనల ప్రకారం ఏజ్ రిలాక్సేషన్‌ను ఇవ్వడానికి వీలు లేదని వారు రిజెక్ట్ చేయడం జరిగింది. కాని తెలివితేటలు వుండి, వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి ర్యాంకు వచ్చిన విద్యార్థులకు తప్పనిసరిగా అవకాశాన్ని కల్పించాల్సి వుంది. ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఈ మధ్యనే దీని మీద చర్చ కూడా జరిగింది.

ఉ. 11.40

ఎంసెట్ విద్యార్థులకు సంబంధించి వయో సడలింపులో (ఏజ్ రిలాక్సేషన్) ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసు కున్నప్పుడు దానిని యాక్సెప్ట్ చేస్తున్నారు. కానీ ప్రత్యేకంగా మెడిసిన్ విద్యార్థులకు ఏజ్ రిలాక్సేషన్ మెడికల్ బోర్డ్, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నిబంధనలను స్ట్రిక్ట్‌గా ఫాలోఅయ్యే అవకాశం ఉంది. బోర్డ్ పరిధిలో ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. కాబట్టి తప్పకుండా ఏజ్ రిలాక్సేషన్‌కి పెట్టుకున్న విద్యార్థులకు వారి టాలెంట్‌నిబట్టి అవ కాశం కల్పించాలి. వయస్సు నిబంధనల వల్ల కొన్ని కొన్ని సందర్భాల్లో తెలివితేటలకు మించి ర్యాంకులు వచ్చిన విద్యా ర్థులకు అన్యాయం జరిగే పరిస్థితి ఉంది. ఏజ్ రిలాక్సేషన్ మీద అధ్యయనం చేసి వారికి న్యాయం చేకూర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ దిశగా పరిశీలన చేస్తోంది.

శ్రీ బి. చెంగల్‌రాయుడుః మంత్రిగారు అన్నదానితో ఏకీభవిస్తున్నాము. ఈ సభ యునానిమస్‌గా ఒక రెజ ల్యూషన్ పాస్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరాలని అంటున్నాను. ఎందుకంటే ఇది మంత్రిగారు మన చేతుల్లో లేదని చెప్పారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా అడ్మిషన్స్ అన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారంగా జరుగుతాయి కాబట్టి అలా చేయాలన్నాను.

MR. CHAIRMAN: They will pursue the matter with the Centre.

SNQ.No. 60-B (22-L)

SRI SYED ALTAF HYDER RAZVI, SRI PEER SHABBIR AHMED:

Will the Minister for Minorities Welfare, P.Edn. SSA & Libraries be pleased to state:-

a) Whether it is a fact that the A.P. State Wakf Board institution lands are encroached illegally by the Government and private firms in A.P. State in General and particularly in Ranga Reddy District;

b) If so, the details of the Wakf lands available in the State particularly in Ranga Reddy District;

c) Whether it is also fact that the Ranga Reddy Wakf lands cases are pending in A.P. High Court and A.P. Wakf Tribunal if so, details of those cases and their present status.

MINISTER FOR MINORITIES WELFARE, P.Edn., SSA & LIBRARIES
(SRI MOHD AHMADULLA SYED):

a) Yes Sir.
b) Yes Sir.

The details of the Wakf lands available in the State of A.P. and particularly in Ranga Reddy District are as follows;

| Sl.No. | Name of the District | Total Area in Acres | Area under encroachment in Acres | Area free from encroachment |
|---|---|---|---|---|
| 01. | Medak | 23910.11 | 23782.03 | 128.08 |
| 02. | **Ranga Reddy** | **14785.17** | **13480.25** | **1304.92** |
| 03. | Adilabad | 10119.33 | 9189.12 | 930.21 |
| 04. | Mahaboobnagar | 11500.18 | 7864.38 | 3635.08 |
| 05. | Visakhapatnam | 7735.79 | 7597.61 | 138.18 |
| 06. | Chittoor | 6670.93 | 5099.52 | 1571.41 |
| 07. | Krishna | 3723.68 | 2224.51 | 1499.17 |
| 08. | Prakasham | 3414.79 | 1961.17 | 1453.62 |
| 09. | Ananthapur | 9147.64 | 1882.94 | 7264.07 |
| 10. | East Godavari | 1565.21 | 1487.02 | 78.19 |
| 11. | Hyderabad | 1785.17 | 1469.28 | 315.89 |
| 12. | Nalgonda | 5300.31 | 1400.02 | 3900.29 |
| 13. | Srikakulam | 1688.18 | 1338.03 | 350.15 |
| 14. | Guntur | 3822.07 | 934.02 | 2888.68 |
| 15. | West Godavari | 894.00 | 580.32 | 313.68 |
| 16. | Kurnool | 23305.91 | 514.16 | 22791.75 |
| 17. | Kadapa | 1807.92 | 321.51 | 1486.41 |
| 18. | Nellore | 4199.02 | 225.83 | 3973.19 |
| 19. | Khammam | 534.01 | 143.31 | 390.79 |
| 20. | Karimnagar | 1846.26 | 60.03 | 1786.23 |
| 21. | Nizamabad | 4795.25 | 23.12 | 4772.13 |
| 22. | Warangal | 2962.19 | 12.37 | 2949.82 |
| 23 | Vizianagaram | 1.10 | 0.85 | 0.25 |
| | Total:- | 145514.94 | 81591.04 | 63923.54 |

c) Yes Sir. There are 53 cases (1,427 Acs) pending in Wakf Tribunal, 78 cases (4,573 Acs) in High Court and 1 case (510 Acs) in SupremeCourt.

جناب محمد احمد اللہ سید صاحب:

اے) صاحب اے کا جواب یس ہے۔

بی) اور بی کا جواب یس ہے۔ٹوٹل وقف لینڈ آندھراپردیش میں ۱۴۵۵۱۴ اکرس ہے۔اور ٹوٹل وقف لینڈ رنگارڈی ڈسٹرک میں ۱۴۷۸۵ اکرس ہے اور وقف لینڈ انکروچمنٹ میں ۱۳۴۸۰ اکرس ہے اور وقف لینڈ فری انکروچمنٹ رنگارڈی ڈسٹرک میں ۱۳۰۴ اکرس ہے۔

سی) سر سی کا جواب ہے۔۵۳ کیسس ٹریبنل میں پینڈنگ ہے۔ ۷۸ کیسس ہائی کورٹ میں پینڈنگ ہے اور ایک کیس سوپریم کورٹ میں پینڈنگ ہے۔

جناب سید الطاف حیدر رضوی صاحب:

منسٹر صاحب نے کافی ڈیٹیلڈ انسر دیا ہے کہ ریاست آندھرا پردیش میں کتنی وقف جائدادیں انکروچمنٹ میں ہے۔ سر آندھرا پردیش میں ۱۴۵۵۱۴ اکرس جملہ وقف جائدادیں ہے جس میں ۸۱۵۹۱ اکرس انکروچمنٹ میں ہے۔ اس سے اندازہ لگایا جاسکتا ہے کہ کتنی وقف جائدادیں آج حکومت یا خانگی انکروچمنٹ میں ہے۔ اور بالخصوص رنگا ریڈی ڈسٹرک میں ۱۴۷۸۵ اکرس ٹوٹل وقف اراضی ہے۔ جس میں ۱۳۴۸۰ اکرس انکروچمنٹ میں ہے۔ اس بات سے یہ اندازہ لگایا جاسکتا ہے کہ جہاں جہاں وقف جائدادوں کی قیمتیں آسمانوں کو چھو رہی ہے۔ وہی پر وقف جائدادوں کے انکروچمنٹ ہو رہے ہیں۔ اور وقف جائدادوں کا استخلال ہو رہا ہے۔ میں منسٹر صاحب سے آپ کے ذریعہ یہ بات پوچھنا چاہتا ہوں کہ ان انکروچمنٹ کو روکنے کے لئے اس زمین کو واپس حاصل کرنے کے لئے منسٹر صاحب کیا پریکاشنس لے رہے ہے۔ کیا میژرس لے رہے ہے اور کیا ایکشنس لے رہے ہے۔ دوسری چیز سر، وقف جائدادوں کے بارے میں کافی کیسس ہے، قانونی کیسس جو مختلف عدالتوں میں زیر سماعت ہے۔ ۵۳ کیسس ٹریبونل میں، ۸۷ کیسس ہائی کورٹ میں اور ایک سپریم کورٹ میں ہے۔ ان کیسس کے بارے میں گورنمنٹ کتنا سیریس ہے۔ ان کیسس کو کہاں تک تکمیل کیا گیا ہے اور ان کے ڈیٹیلس کیا ہے۔ منسٹر صاحب سے میں خاص طور پر یہ پوچھنا چاہوں گا کہ یہ کیسس کیا اسٹیج پے ہے۔ سر، گورنمنٹ سے جو انکروچمنٹ ہوئے ہے وریس ڈیپارٹمنٹ ان میں انوالو ہے افیسرس ہے، ایک پرٹیکولر کیس کے بارے میں، میں بتلاتا ہوں کہ مہیشورم میں جائداد تھی وقف بورڈ کی جو مسلم مٹرنٹی کے انڈر میں ہے۔ اس میں دو سابقہ گورنمنٹ کے افسرس ہے میری انفارمیشن سے پتا چلا ہے کہ یہ لوگ ان میں انوالو ہے۔ آپ ان کے خلاف کیا ایکشن لئے پس یہ میرا سوال ہے۔

جناب پیر شبیر احمد صایب :

سر، ہمارے منسٹر صاحب نے جو تفصیل دی ہے اس کے اندر یہ ہے، جو زمین ہمارے وقف بورڈ کے قبضے میں ہے، کیا وہ کورٹ کے جائداد ہے اور جو زمین کرائے پے دیا گیا ہے کیا وہ مارکٹ کے حساب سے اس کا کرایا لیا جاتا ہے یا نامنل کرایا لیا جاتا ہے۔ اور دوسری بات یہ ہیکہ اگر وقف بورڈ اس کو صحی طریقہ سے اس کے کرایا اصول کرے تو حکومت سے سالانہ مدد لینے کی ضرورت نہیں پڑیگی اور اس سال جو زمین موجود ہے، ۶۳۹۲۳ اکرس زمین جو ہمارے پاس ہے کیا یہ زمین آئندہ سال ہمارے پاس رہے گی؟۔ اس کے حفاظت کے لئے حکومت کیا کر رہی ہے۔ کیا کمپونڈ والس بنا رہی ہے؟ یا حفاظت کے لئے کچھ اقدامات کر رہی ہے؟ کیا اسی طرح جائدادے ہاتوں سے چلی جائگی؟۔

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : తమ ద్వారా మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడగదలచాను. (1) వక్ఫ్ ఆస్థులను ఆక్రమించినవారికి నామినల్ ధరలకు ఇచ్చే మాట వాస్తవమా? (2)ఆక్రమించిన ఆస్థులు, బహిరంగ వేలం వేయడం వల్ల సంస్థకి అధిక నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా ఎందుకు చేయడం లేదు. (3)ఈ మహమ్మదీయుల ఆస్థుల విషయంలో పెద్ద గందరగోళం రాష్ట్రంలో జరుగుతోంది. ఉన్నటువంటి మహమ్మదీయ సభ్యులు, ఇతరులను కలుపుకొని మంత్రిగారు చర్చించే విషయం ఆలోచన చేస్తారా?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః తమ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, 1,45,514 ఎకరాల 94 సెంట్లు వక్ఫ్ ఆస్థులు ఉన్నాయన్నారు. 81,591 ఎకరాలు అన్యాక్రాంతమని అన్నారు. ఇన్ని ఎకరాలు అన్యాక్రాంతానికి గుర వుతూ ఉంటే, ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? ఆ చర్యలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. కడపలో గౌరవ మంత్రిగారు ఎంఎల్ఏగా ఉన్నారు. 11 ఎకరాల వక్ఫ్ ఆస్థులను అమ్మారని తెలుస్తుంది. అది నిజమా కాదా?

శ్రీ మహమ్మద్ జానీ (డెప్యూటి చైర్మెన్) ః ప్రశ్నలో సాధారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా రంగా రెడ్డి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సంస్థ భూములను ప్రభుత్వం, ప్రయివేట్ ఫర్మ్‌లు అక్రమంగా ఆక్రమించిన విషయం వాస్తవమేనా అంటే దానికి సమాధానం అవునండీ అన్నారు. ప్రభుత్వం ఏమి చేసింది? ఎన్ని ఎకరాలు చేసింది, ప్రైవేట్ వారు ఎన్ని ఎకరాలు చేశారు? అసలు ప్రభుత్వం ఆక్రమించలేదు. ప్రైవేట్‌వారు ఆక్రమించారు. ప్రభుత్వం ఏమి స్వాధీనం చేసుకుంది? అదంతా ప్రైవేట్‌వారు ఆక్రమించారు. ఆ లెక్కలన్నీ తీయమనండి. నిశి తంగా పరిశీలించమనండి. 1,45,000 ఎకరాల మహమ్మదీయుల ప్రాపర్టీ పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు (కరీంనగర్) ః కొన్ని వక్ఫ్ బోర్డ్‌కి సంబంధించిన భూములు ఆల్‌రెడి అన్యాక్రాంత మయి చిన్న చిన్న ప్లాట్‌ఓనర్స్‌గా రిజిస్టర్ కావడం జరిగింది. వక్ఫ్ బోర్డ్‌కి సంబంధించి కోర్ట్‌లో కేసు ఉంది. ఆల్‌రెడి హుడా అప్రూవల్ తీసుకొని ప్లాటింగ్ చేయడం జరిగింది. ఇటువంటి సందర్భంలో చిన్న చిన్న ప్లాట్ ఓనర్స్ కొని మోసపోయారు. వారికి నామినల్ ఛార్జెస్‌తో, రెగ్యులరైజ్ చేయడానికి ఏమైనా అవకాశం ఉందా?

(అంతరాయం)

శ్రీ కసుకుల జనార్ధనరెడ్డి (నామినేటెడ్) ః అధ్యక్షా, పీర్ల పండుగ వస్తే, తెలుగువారు చేస్తారు. , వక్ఫ్ బోర్డ్ గురించి మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకుగాను ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చాలామటుకు వక్ఫ్ బోర్డ్ స్థలాలు (1) బాలన్న ఈద్‌గాహ్ ఉంది. దానికి ఎన్.ఓ.సి., ఇచ్చారు. వేరే వారి కబ్జాలో ఉంది. అది వాస్తవమేనా? (2) మౌలాలిలో అమ్ముగూడ దగ్గర 20 ఎకరాల లేఅవుట్ చేసి అమ్ముకున్నారు. అది వాస్తవమేనా?

ఉ. 11.50

ఆ రెండే కాకుండా లాల్‌బజారులో ఉన్న ఒక స్థలాన్ని ట్రావెలర్స్ వాళ్లకు ఇచ్చేందుకు ఎన్‌ఓసీ ఇచ్చిన మాట వాస్తవమేనా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అహమదుల్లా సయ్యద్ (అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖమంత్రి) ః అధ్యక్షా, గౌ. సభ్యులు అల్తాఫ్ హైదర్ రజ్వి గారు అడిగినదానికి నా దగ్గర రికార్డు ఉంది. వివరాలు పంపిస్తాను. గౌరవ సభ్యులు శ్రీ పీర్ షబ్బీర్ అహ్మద్ గారు అడిగిన దానికి 63 ఎకరాలకు కంచెను వేయడానికి, వక్ఫ్ బోర్డు ద్వారా అక్కడ ఒక బోర్డును ఏర్పాటుచేయడానికి "This land belongs to AP State Wakf Board" అని వ్రాసి పెడతామని తెలియచేస్తున్నాను. వక్ఫ్ బోర్డు అస్తులకు ప్రహరీ గోడలు కట్టడానికి చాలా ఖర్చు అవుతోంది కాబట్టి ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడానకి వక్ఫ్ బోర్డులో చర్చ జరుగుతోంది. తరువాత, గౌ. సభ్యులు షేక్ హుస్సేన్ గారు అడిగిన దానికి మైనార్టీలందరితో చర్చించి ఒక కమిటీని ఏర్పాటుచేయడానికి తగిన చర్యలు తీసుకుంటాం.

(అంతరాయం.)

శ్రీ మహ్మద్ జానీః అధ్యక్షా, ప్రభుత్వం స్వాధీనంలో ఎంత భూమి ఎంత ప్రయివేట్ వాళ్ల స్వాధీనంలో ఎంత భూమి ఉంది?

శ్రీ మహ్మద్ అహమదుల్లా సయ్యద్ : అధ్యక్షా, డిప్యూటీ ఛైర్మన్ గారు అడిగిన వివరాలన్నీ నా దగ్గర ఉన్నాయి. గౌరవ సభ్యులకు అన్ని వివరాలు అందచేస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. After the tea break, I will take up the general discussion on budget. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.52 a.m., for fifteen minutes tea break)

మ.12.10

**(స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ.12.15 లకు తిరిగి సమావేశమైనది.)**
**( గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)**

<u>**అర్జీల సమర్పణ**</u>

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖలో నాన్ టీచింగ్ వాళ్లందరికీ గౌరవ ముఖ్యమంత్రిగారు 010 హెడ్ క్రింద జీతాలు మంజూరు చేశారు. అలాగే టీచర్లందరికీ మంజూరు చేశారు. ఈ మధ్యనే మునిసిపల్ ఉద్యోగస్థులకు కూడా మంజూరు చేశారు. అదేం విచిత్రమోగానీ జిల్లా పరిషత్ స్కూళ్లలో పనిచేసే దాదాపు 30వేలమంది నాన్ టీచింగ్ సిబ్బందికి మాత్రం మూడు నెలల నుండి జీతాలు లేవు. వారియొక్క అభ్యర్థనను పిటీషన్ రూపంలో అందచేస్తున్నాను.

(పిటీషన్‌ను అందచేయడమైనది.)

శ్రీ బి. చెంగల్‌రాయుడుః అధ్యక్షా, కడప జిల్లా కోడూరు మండలంలో 1983 వ సంవత్సరంలో దాదాపు 180 మందికి పట్టాలు ఇష్యూ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వాళ్లకు ఇంకా పొసెషన్ ఇవ్వలేదు. హరిజన, గిరిజన, వెనుబడిన తరగతులకు చెందినవారు మాజీ సర్పంచ్ చెంగయ్య గారికి ఒక రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దయచేసి ఆ పిటీషన్‌ను స్వీకరించవలసిందిగా కోరుతున్నాను.

మరొక పిటీషన్ కూడా ఉన్నది అధ్యక్షా అదేమిటంటే - కడప జిల్లాకు కోడూరు మండలానికి చెందిన అనంతరాజంపేట, బొజ్జనవారిపల్లి చెందిన గ్రామంలో 600 ఎకరాల భూమిని స్వాతంత్ర్యం రాకముందు నుండి కొంతమంది సాగు చేసుకుంటున్నారు. వారికి ఇంతవరకు పట్టాదారు పాసుబుక్కులు, సర్టిఫికేట్లుగానీ ఇవ్వలేదు. బ్యాంకు లోన్ తీసుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు. సదరు భూమిని వారి పేరు మీద రిజిష్టర్ చేయించే విధంగా గ్రామస్థులంతా కలిసి ఒక అర్జీని ఇవ్వడం జరిగింది. ఆ పిటీషన్‌ను కూడా స్వీకరించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్లను అందచేయడమైనది.)

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సమాన పనికి సమానవేతనం అనే ప్రిన్సిపల్‌ని వైలేట్ చేస్తూ పర్మనెంట్, కాంట్రాక్ట్ వర్కర్‌కి మధ్య తేడా చూపిస్తున్నారు. కనుక వేతనాలలో సవరణ తీసుకురావలసిన అవసరముంది. దురదృష్టవశాత్తు ప్రపంచంలో వస్తున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్స్, కాజువల్ లేబర్ మీద ఎక్కువ ఆధారపడవలసి వస్తోంది. వారికి నికరమైన జీతభత్యాలు లేకుండా ఇబ్బందిపడే పరిస్థితులలో యాభై లక్షలమంది కాంటాక్ట్ లేబర్స్ in different walks of life భవన నిర్మాణ కార్మికుల నుండి ఇతర సెక్యూరిటీ జోన్‌లవరకు ఆడవాళ్లు, మగవాళ్లు కేవలం నాలుగువేల రూపాయల మినిమమ్ వేజ్‌తో జీవించవలసి వస్తోంది. ఈ కనీస వేతనాన్ని పదివేలు చెయ్యాలని ఈ రోజు AITUC నాయకత్వంలో ప్రభుత్వానికి నివేదనని సమర్పించడానికి వేర్వేరు జిల్లాలనుండి హైదరాబాదు వచ్చారు. సమానపనికి సమాన వేతనం ఇచ్చేటట్లు చూడవలసిందిగా తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. I have written a letter also to the Government. Through you, it can be submitted to the Government.

(The letter was submitted to the Hon'ble Chairman)

## 2009-2010 సంవత్సర వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్ )పై సాధారణ చర్చ (కొనసాగింపు)

(గౌరవ డెప్యూటి చైర్మెన్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ఆర్థికమంత్రి రోశయ్యగారు 2009-10 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు. మొత్తం ప్రపంచమంతా ఆర్థిక మాంద్యంతో ఉన్నటువంటి నేపధ్యంలోఒక లక్షా మూడు వేల కోట్ల పైన బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యగారికే దక్కుతుంది. ఒక లక్షా పదివేల కోట్ల అప్పు ఉంది అని వారే చెప్పారు. ఇటువంటి నేపధ్యంలో రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా ముందుకు వెడుతుందో ఆలోచించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

మ. 12.20

తలసరి ఆదాయం కూడా ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రలో పెరిగినట్లు కూడా బడ్జెట్‌లో చూపించడం జరిగింది. ముఖ్యంగా, ఎన్నికల మ్యానిఫెస్టోలో చూపించిన అంశాలన్నింటిని కూడా ఏ విధంగా అడ్జస్ట్ చెయ్యాలనేటటువంటి భావనతో ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని నేను భావిస్తున్నాను. ఆర్థికమంత్రి రోశయ్యగారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియచేయాలి. ఎందుకనగా ఇంతటి ఆర్థికమాంద్యం ఉన్నప్పటికీ కూడా 3.96 శాతం ద్రవ్యలోటును చూపించినటువంటి ఘనత ఆయనకే దక్కుతుంది.

ఈ రాష్ట్రంలో విద్యకు బడ్జెట్‌లో కేటాయింపు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ఈ సంవత్సరం కూడా రూ. 11,150 కోట్లు ఇచ్చారు. కానీ ఇది 30 శాతం ఆదాయంలో ఇవ్వవలసినది చాలా తక్కువ. అంతేకాకుండా సక్సెస్ పాఠశాలలని చెప్పి 6,500 స్కూళ్ళను ప్రారంభించినటువంటి రాష్ట్ర ప్రభుత్వం సెకండరీ విద్యకు 522 తక్కువ ఇచ్చినటువంటి పరిస్థితి కూడా ఉంది. దీనిని బట్టి 'సక్సెస్' సక్సెస్ అవుతుందా అనేటటువంటి భావన కూడా మీకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఈరాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు తగినన్ని పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పలేకపోయినటువంటి పరిస్థితులలో మైనారిటీ సంస్థలు, క్రిస్టియన్ మైనారిటీ, ముస్లిం మైనారిటీ, ఇతర స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కోట్ల రూపాయల ఆస్థులతో ఎయిడెడ్ పాఠశాలలను నెలకొల్పారు.

ప్రభుత్వమే అందరికీ ఎయిడ్‌ను మంజూరు చేసింది. ఈనాడు ఎయిడెడ్ పాఠశాలల పరిస్థితి కాన్సర్ రోగిలాగా ఎప్పుడు హతమవుతుందో చెప్పలేని దయనీయ పరిస్థితిలో ఉంది. ప్రభుత్వం ఈ విషయం మీద తగినంత శ్రద్ధ బడ్జెట్‌లో కనబరచలేదు, దయచేసి కనబరచాలని కోరుకుంటున్నాను. స్కూల్ ఎడ్యుకేషన్‌లో కానీ, జూనియర్ కాలేజీలలో కాని, డిగ్రీ కాలేజీలలో కానీ 9,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యాక్ట్ 37 అని స్కూళ్ళకు, కాలేజీలకు సంబంధించి 26 యాక్ట్ అని పెట్టారు. వాటి యొక్క విత్ డ్రా కానీ, పోస్టులు ఫిలప్ చేయడం కానీ, ప్రమోషన్లు ఇవ్వడం కానీ, ఖాళీలు నింపడం గానీ చేయలేదు. నేను ఒక సూచన ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరు చేయలేనటువంటి పరిస్థితి ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి వాళ్ళైనా, కనీసం ప్రభుత్వమయినా హ్యాండోవర్ చేసుకుని వాటన్నింటిని కూడా అన్‌ఎయిడెడ్ స్కూల్స్‌గా, అన్‌ఎయిడెడ్‌గా జూనియర్ కాలేజీలుగా, అన్‌ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలుగా నడిపేటటువంటి ప్రయత్నం చేస్తే బాగుంటుందేమో. లేకపోతే ఆ పాఠశాలలు కానీ, ఆ కళాశాలలు కానీ నడిచే పరిస్థితిలో లేవనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

క్రిందటి సమావేశాలలో తెలుగుకు ప్రాచీన భాష హోదా వచ్చిందని చాలా ఆనందపడ్డాము. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఇందుకోసం చాలా కృషి చేశారు. తెలుగుకు ప్రాచీన భాష హోదా వచ్చిన నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఏమైనా ఫండ్స్ వచ్చేటటువంటి అవకాశం ఉందా? భాషాభివృద్ధి కోసం రూ.24.96 కోట్లు ఖర్చుపెడుతున్నాము. ఈ బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించలేదేమోనని భావిస్తున్నాను. దీనికి మరింత బడ్జెట్ కేటాయించి భాషాభివృద్ధికి కృషిచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని మనవి చేస్తున్నాను.

నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినటువంటి విషయం మీ కందరికీ తెలుసు. ఈ నేపధ్యంలో 1 నుండి 10 వ తరగతి వరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి లేకపోయినా, కేంద్ర ప్రభుత్వం ముందుగానే 10వ తరగతి వరకూ పెట్టాలన్న ఆలోచన లేకపోయినా, రాష్ట్రప్రభుత్వమే క్రిందటి సంవత్సరం మనందరం కోరిన మేరకు 1నుండి 8వ తరగతి వరకూ కాకుండా 1నుండి 10వ తరగతి వరకూ మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈనాడు ధరలు పెరిగిన నేపధ్యంలో విద్యార్థులకు పెట్టేటటువంటి భోజనంలో సరైన పౌష్టికాహారం లేదనేటటువంటి మాట వాస్తవం. ప్రభుత్వం కేవలం చారునీళ్లు, అన్నం పెట్టేటటువంటి పరిస్థితిలో ఉంది. దీనికోసమై ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి, వారికి కనీస పౌష్టికాహారం కలిగేటట్లు చూడాలి. గుడ్డు ధర రూ. 3 పలుకుతోంది. విద్యార్థులకు గుడ్డు పెట్టాలంటే మనము ఇచ్చే రెమ్యూనరేషన్ సరిపోవడం లేదు. ఒక గుడ్డు కొరకు రూ.2.50 పైసలు, రూ.2.25 పైసలు, రూ.1.75 పైసలు, రేట్లు పెట్టలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నది. ధరలు పెరిగిన నేపధ్యంలో మధ్యాహ్నభోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలు అమలు చేసేటటువంటి కార్యక్రమంలో మరింత పెంచే ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆరోగ్యశ్రీ అనేది చాలా మంచి పథకం. ఇది కొనసాగవలసింది. కానీ అమోంట్ ఇచ్చే విషయంలో ప్రభుత్వ వైద్యానికి సంబంధించి అభివృద్ధిపరచడం కోసం కేవలం రూ. 277 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్ట్రెంగ్తెనింగ్‌కు ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్య సరిగా లేదు, దీనిని మరింత పెంచవలసినవసరం ఉంది. అందువలన ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలమీద ప్రత్యేక దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఆరోగ్యశ్రీని కొనసాగిస్తూనే, అక్కడ కావలసినటువంటి మౌలిక వసతులను, డాక్టర్లను పెంచవలసినవసరం ఉంది. గ్రామీణ ప్రాంతానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సాహసోపేత కార్యక్రమాలు చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు నాలుగు

వేళ్లూ నోట్లోకి పోయేదానికి తగినంత ఆర్థిక పరిస్థితి లేనటువంటి దయనీయ పరిస్థితిలో, క్రిందిస్థాయిలో ఉన్నారు. నిత్యావసరవస్తువుల ధరలు పెరిగిన కారణాన వారికోసం ప్రత్యేకమైన చర్యలు చేపట్టేటటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయమై గౌరవ సభ్యులు పాలడుగు వెంకట్రావుగారు కూడా చెప్పడం జరిగింది. గోడౌన్లలో ఉన్నటువంటి అక్రమ నిల్వల మీద, దొంగ వ్యాపారాల మీద ప్రభుత్వమే కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుతున్నాను. ఆ విధంగా చేయడం వలన గోడౌన్లలో ఉన్నటువంటివి బయటకు వస్తాయి. అక్రమ వ్యాపారం చేసేటటువంటి వారి దగ్గర ఉన్నవి కూడా బయటకు వచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. బయటకు వచ్చిన వాటిని పౌర సరఫరాల ద్వారా పేద ప్రజలకోసం ప్రభుత్వం సక్రమంగా అమలుచేసేటటువంటి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. రాజు అయినటువంటి వారు ప్రజలకు కూడు, గూడు, విద్య, వైద్యం అందించాలని రాచరిక వ్యవస్థ నుంచి మన పెద్దలు చెప్పారు. క్రింది స్థాయి వారందరూ కూడా ఆనందంగా ఉండాలని, ఏ ఒక్కరూ ఏడవకూడదు, బాధపడకూడదు. అలా బాధపడినప్పుడు రాజుకు కూడా బాధ కలుగుతుంది. కావున అలా బాధ కలగకుండా ఉండాలంటే, ఇవన్నీ అందేటట్టు చూడవలసిన బాధ్యత రాజుకి ఉంది. ప్రజలకు ఉచితంగా ఇవ్వడం వలన నష్టాలు జరుగుతాయని చాలామంది అంటూ ఉంటారు. ప్రజలకు శ్రమ విలువ తెలియకుండా ఉచితంగా అందించడం వలన కొన్ని ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది, కావున శ్రమ విలువను గుర్తించే పద్ధతిలో పని కల్పించి, వారికి నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లేటటువంటి పరిస్థితి కల్పించాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకించి కోరుతున్నాను.

నిరుద్యోగం విలయతాండవం చేస్తున్న పరిస్థితులలో రాజీవ్ ఉద్యోగశ్రీ అని రకరకాల ప్రోగ్రాములతో కొంతమంది నిరుద్యోగులను, ఉద్యోగంలోకి తీసుకున్నప్పటికీ, ప్రైవేటు యాజమాన్యంలో కంప్యూటర్ రంగం తీవ్రమైనటువంటి పరిస్థితులను ఎదుర్కొంటోంది. అనేకమంది ఉద్యోగులు సుమారు రూ.1,50,000 జీతాలు తీసుకున్న వారు ఈరోజు రూ.5,000, రూ.10,000 తీసుకునే పరిస్థితి కనిపిస్తోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఉద్యోగ కల్పనలకోసం ప్రత్యేకమైన ఆలోచనలు చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. నిరుద్యోగులు పెడమార్గం వైపు పయనిస్తే, మన దేశానికి భవిష్యత్తు ఉండదు. దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, నిరుద్యోగులను కాపాడేందుకు అనేక పథకాలను రూపొందించవలసి ఉంది. అన్నం లేకపోయినా ఒకరోజు, రెండు రోజులు బ్రతకవచ్చేమో కానీ నీరు లేకపోతే బ్రతకడం కష్టం. మంచినీటికి ప్రాధాన్యతనిచ్చే విషయంలో చాలా తక్కువ డబ్బులు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దానిని రివైజ్ చేయవలసివసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.12.30

ఈ రాష్ట్రంలో లక్షలు, కోట్లు సంపాదించిన బడా పారిశ్రామిక వేత్తలు అనేక మంది ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక మాంద్యం నుండి ఈ ప్రభుత్వాన్ని ఆదుకోవలసిన బాధ్యత వారి మీద కూడా ఉంది. కంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు అనేక మంది ఉన్నారు. నేనేమి తప్పు పట్టడం లేదు కాని, ఇటీవల ఒక పారిశ్రామిక వేత్త తిరుమల వెంకటేశ్వరస్వామి వారికి రూ.45 కోట్ల వ్యయంతో ఒక బంగారం కిరీటం బహుకరించాడు. నేను దాన్ని తప్పు పట్టడం లేదు కాని, అటువంటి దాతలు ఈ సమాజంలో చాలా మంది ఉన్నారు. అటువంటి వారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వంతో సహకరించి, ముందుకు వచ్చి పేద పిల్లల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలకు విరాళాలు ఇచ్చినట్లయితే బాగుంటుందనేది ఈ సందర్భంగా సవినయంగా మనవి చేస్తున్నాను.

నిత్యావసర వస్తువులకు సంబంధించి డిమాండ్ రూ. 171 కోట్లు అయితే, ప్రభుత్వం కేవలం రూ. 70 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఆర్థిక మాంద్యం అని మనం అనుకుంటే చాలా ఇబ్బంది పడే ప్రమాదం ఉంది. అట్లాగే బి.సి. సంక్షేమానికి సంబంధించి ఈ సంవత్సరం కేటాయింపు తగ్గించారు. వాస్తవానికి బడ్జెట్‌లో కోతలు పడ్డాయి. అయితే కోతలు పడినందుకు బాధ లేదు కాని, కుంభకోణాలు జరగకుండా చూడాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎక్కడ చూసినా స్కాలర్‌షిప్పుల కుంభకోణాలు. వీటిని కనుక అరికట్టగలిగితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగవుతుంది. వీటిని సద్విమర్శలుగా ఈ ప్రభుత్వం తీసుకుని ఈ యొక్క ప్రభుత్వాన్ని సజావుగా నడిపించే విధంగా చర్చలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, సాహసోపేతమైన, విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా క్రియాశీలక అంశాలకు, మౌలిక అంశాలకు సముచితమైనటువంటి కేటాయింపులు చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో పురోగతి సాధించే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించినటువంటి ఆర్థిక శాఖామాత్యులు డాక్టర్ కొణిజేటి రోశయ్యగారికి, నేతృత్వం వహించినటువంటి మన ప్రియతమ నాయకులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారికి మీ ద్వారా అభినందనలు అందచేస్తున్నాను.

ప్రతిపక్షాలు మాట్లాడుతూ బడ్జెట్ అంతా అంకెల గారడీగా అభివర్ణించారు. వారు చెప్పిన దాన్ని చెప్పి చర్వితచరణం చేయకుండా, కేవలం బడ్జెట్‌లో ఉన్నటువంటి అంశాలకు ఏ విధమైన ప్రాముఖ్యత ఇచ్చారో తెలియచేస్తాను. వివిధ అభివృద్ధి పథకాలను పర్యవేక్షించే వివిధ శాఖలకు తగు విధమైన పటిష్టమైన అధికారుల్ని నియమించి, ఆ ప్రక్రియ వేగవంతంగా జరిగే దానికి నేను కొన్ని సూచనల్ని మీ ద్వారా తెలియచేస్తాను. కొంత మంది గౌ.సభ్యులు మాట్లాడుతూ లకారం దాటించారని మొట్టమొదట చెప్పారు. ఇది లకారం దాటించడం కాదు, ఆర్థిక మాంద్యంలో ఉన్న ఈ పరిస్థితుల్లో లకారానికి బడ్జెట్‌ను కుదించారు. అంటే బడ్జెట్‌ను ఎక్కువకు తీసుకునిపోతే, ఆర్థిక మాంద్యంలో తిరిగి మనం ఎక్కడ అనవసరమైన ఇబ్బందులకు గురవుతామో అనే ఉద్దేశ్యంతో, ఆశ అయితే ఎక్కువ చేయాలని ఉన్నా, ఆర్థిక మాంద్యాన్ని దృష్టిలో ఉంచుకుని లక్ష కోట్ల రూ.లకు దానిని కుదించారు. డాక్టర్‌కు ముందుగా పేషెంట్ యొక్క రోగ నిర్ధారణ ముఖ్యం. అయితే ఈ ముఖ్యమంత్రిగారు రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్య పరిష్కార నిర్ధారణ ఏమిటి అనేది ఆయన ఒక డాక్టరుగా పరీక్షిస్తూ వస్తున్నారు. గత అయిదు సంవత్సరాల్లో కానివ్వండి, ఇప్పుడు జరగబోయే ప్రక్రియలో కానివ్వండి, ప్రజా సమస్యలేమిటి, వాటికి పరిష్కార నిర్ధారణ ఏమిటి అని ఆలోచించి, అన్ని రంగాలకు సమాన ప్రాముఖ్యత ఇస్తూ, ఈ బడ్జెట్‌ను ముందుకు తీసుకుని వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. జలయజ్ఞం అనేది ఒక సాహసోపేతమైన విప్లవం. దాని గురించి నేను ఎక్కువ చెప్పకుండా కొన్ని విషయాలు మాత్రమే ప్రస్థావిస్తాను. 1 లక్షా 36 కోట్ల రూ.లు ఎక్కడ నుండి తీసుకుని వస్తారని కొంత మంది గౌ.సభ్యులు తమ సందేహాన్ని లేవనెత్తారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించారు. అదే మాదిరిగా, ప్రతి సంవత్సరం 5 వేల కోట్ల రూ.లు పెంచుకుంటూ పోయినట్లయితే, అయిదు సంవత్సరాల్లో పూర్తియ్యే లోపల 1 లక్షా 36 వేల కోట్ల రూ. లక్ష్యాన్ని సాధించే దాంట్లో మనకు సులభతరం అవుతుందని గౌ.సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. జలయజ్ఞంలో భాగంగానే జల వివాదాలకు సంబంధించి వచ్చిన అనేక అవార్డులను అమలుపరచడానికి ఒక రెగ్యులేటరీ అథారిటీ ఉంటే బాగుంటుందని మీ ద్వారా నా సూచనను తెలియచేస్తున్నాను. మరి ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు ప్రాజక్టులు ఎలా పూర్త వుతాయి, ఎప్పటిలోగా పూర్తవుతాయని. ఇది కేవలం అందని ద్రాక్ష మాదిరిగా అవుతుందా అని ప్రతిపక్షాలు చెపుతూ వస్తున్నాయి. అసలు వాళ్ల పరిపాలనలో ఇలాంటి ఆలోచన గాని, ఊహ గాని

చేయకుండా, ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సాధించే దిశలో పని చేస్తోంది. గత అయిదు సంవత్సరాలుగా చూస్తూనే వచ్చాము. కాని వాళ్లు అడ్డు పుల్లలు వేస్తూ వచ్చారు. వాళ్ల వాళ్ల రాజకీయ అవసరాల కోసం కోర్టులకు కూడా వెళ్లే పరిస్థితి ఏర్పడింది. 1994 నుండి 2004 సంవత్సరం వరకు ఒక్క ప్రాజక్టు అయినా కట్టారా ఒక్క ప్రాజక్టుకు అయినా జాతీయ హోదా తీసుకుని వచ్చే ప్రయత్నం చేశారా అని మీ ద్వారా వారిని సూటిగా అడుగుతున్నాను. అలాగే వ్యవసాయ రంగానికి ప్రధానమైనది నీరు. అందుకే జలయజ్ఞం కార్యక్రమం చేపట్టారు. జలయజ్ఞం ఫలాలు అందాలంటే వ్యవసాయ రంగానికి కూడా సముచిత ప్రాధాన్యం కల్పించవలసిన అవసరం ఉంది. కాబట్టి వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రధానంగా పరిశోధనా రంగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఎందుకంటే రాను రాను వ్యవసాయ రంగంలో పరిశోధన అనేది తక్కువ అయిపోతున్నది. అందువల్ల, ఇప్పుడు ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కానివ్వండి, రాబోయే విశ్వవిద్యాలయాలు కానివ్వండి, వ్యవసాయ పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రధానంగా విత్తనోత్పత్తికి కావలసింది సీడ్ టెక్నాలజీ. కాబట్టి సీడ్ టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, రాబోయే కాలంలో పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూషన్లో సీడ్ టెక్నాలజీ కోర్సులను ప్రవేశపెడితే బాగుటుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అలాగే సరస్వతీ యజ్ఞం అనే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఆ పథకం నిరుపేదలకు ఒక పెన్నిధి వంటిది. దాదాపు 51 లక్షల మంది పేద విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయడమే కాకుండా, Economically Backward Classes కు చెందిన సుమారు రెండు లక్షల ఏభై వేల మంది విద్యార్థులకు కూడా ఫీజు రీఇంబర్స్ చేయడం జరిగింది. ఈ సరస్వతీ యజ్ఞంలో భాగంగానే మన రాష్ట్రానికి టెక్నికల్ ఇనిస్టిట్యూషన్స్ వచ్చాయి. అందులో ప్రధానమైనది ఐఐఐటి . ఇటీవలనే నేను, గౌ.సభ్యులు లక్ష్మణరావుగారు, రాయపాటి శ్రీనివాస్‌గారు అక్కడకు వెళ్లి చూచి రావడం జరిగింది. అక్కడకు పోయి చూస్తే, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సుకతతో చదువు నేర్చుకోవడం చూశాము. అంతేకాకుండా, ఆ విధంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తోంది. ప్రతి విద్యార్థికి ఒక లాప్ టాప్, ఎ.సి. రూమ్‌లో విద్యను అందించడం, అదే విధంగా చక్కటి అకామడేషన్ కల్పించడం, స్టార్ హోటల్ వంటి భోజన సదుపాయలు ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. అయితే ఐఐఐటి ప్రవేశాల్లో కొన్ని అవకతవకలు జరిగాయని చెపుతున్నారు. దాన్ని ఉన్నత విద్యా మండలి పరిశీలించి, అన్ని విధాలుగా అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తూ ఇటీవలనే ఫలితాలు ప్రకటించడం జరిగింది. మౌలిక వసతుల అభివృద్ధి విషయానికి వస్తే, మౌలిక వసతి సదుపాయాలు లేకపోయినట్లయితే, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల పరిమాణంపై ప్రభావం చూపుతుంది. ఉదయమే ప్రశ్నోత్తరాల సందర్భంగా మాట్లాడుకోవడం జరిగింది. పెట్రో ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలను, ఇతర పరిశ్రమలను కనుక మనం తీసుకుని రాకపోయినట్లయితే అభివృద్ధి ఆగిపోతుంది. కాబట్టి ప్రతిపక్షాలను ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను మీరు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నారా లేకపోతే అభివృద్ధి నిరోధానికి ప్రయత్నిస్తున్నారా?

మ. 12.40

అధ్యక్షా, జలుబు వచ్చింది గనుక ముక్కు కోసుకోవడం కాకుండా, ఆ జలుబుకు నివారణ ఏమిటి? పర్యావరణ పరిరక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఏమిటి, ఆ పర్యావరణ పరిరక్షణలో ఏవిధమైన జాగ్రత్తలు మనం తీసుకుంటే, మనకు పరిరక్షణ జరుగుతుందనే విషయం ఆలోచించాలి. గాని, అసలు పరిశ్రమలే వద్దు అనేది అసంబద్ధంగా కనపడుతుంది. ఇది అభివృద్ధి నిరోధకులే మాట్లాడుతారు. కాని, అభివృద్ధి కోరే వారు మాత్రము

కోరరని నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. కొంతమంది సభ్యులు మాట్లాడారు సంక్షేమం కాదు, సంక్షోభం అని, సంక్షేమం సంక్షోభం లేదు. సంక్షేమం మాత్రం క్షేమంగా వుంది. ఈ సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచే దాంట్లో సైంధవులుగా మాత్రం మీరు అడ్డుకోవద్దు. స్నేహితులుగా మీరు ఆదరించండి. ఎంత వరకు వీలైతే అంత వరకు ఆ సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచే విధానంలో అధికారులలో కానివ్వండి, మిగతా రంగాలలో ఏమైనా పొరపాట్లు జరిగితే సరిద్దిదడానికి మనందరం సహకరించి పేద, బలహీన, బడుగు వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలు అందే దానికి మన ప్రయత్నాన్ని మనవంతుగా చేస్తే, సంక్షేమ పథకాలు అభివృద్ధిబాటలో వుంటాయని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఆరోగ్యం గురించి, వైద్యం గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు. వైద్యం గురించి ఒకటే చెప్పాను, నా సూచన ఏమిటంటే ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లలో వైద్యులు ఉదయం. 10.30 గంటలకు వస్తారు. మామూలుగా గ్రామీణ స్థాయిలో వున్నటువంటి ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లలో వర్కింగ్ అవర్స్ మార్చి, ఉదయం 7.00 గంటల నుంచి గనుక పెడితే, వ్యవసాయ పనులకు పోయేముందరగా వారు ఆసుపత్రికి వచ్చి డాక్టర్ గారిని సంప్రదించేటటువంటి అవకాశం, వెసులుబాటు కలుగుతుందని ఈ విధంగా ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లలో డాక్టర్స్‌ను ఉదయాన్నే ఎవైలబుల్‌గా వుండే విధంగా చేయాల్సినటువంటి సూచనను నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. నేను ఇంకొక్క విషయం చెప్పి ముగిస్తాను. ఇప్పుడు దేశ సంపదకు ధర్మకర్తలు ఎవరు? దేశ సంపదకు ధర్మకర్తలు ప్రభుత్వమే. సర్వ సత్తాక సార్వభౌమాధికారం వున్నటువంటి ప్రభుత్వమే ధర్మకర్త. కాని ఇప్పుడు మనకు కె.జి., బేసిన్ గురించి వివాదం జరుగుతుంది. అదేమిటంటే అన్నదమ్ముల వివాదం. మరొకపక్క దేశ జాతీయ సంపదపై విధివిధానాలు ఏ విధంగా వుండాలి? సర్వోన్నతమైనటువంటి కోర్టు కూడా ఈ విషయంలో పరిశీలన జరుపుతూ వుంది. రెండు కార్పొరేట్ సంస్థలకు అధిపతులైనటువంటి ఇద్దరు అన్నదమ్ముల మధ్య కుదిరినటువంటి ఒప్పందం లాంటిది, దేశ సహజ వాయువు సక్రమ వినియోగాన్ని ప్రశ్నార్థకం చేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు సహజ వాయువు వివాదం అంబాని కుటుంబ సభ్యుల మధ్య పరిష్కారమై లేదా పరిష్కారం కావల్సినటువంటి విషయం కాదని చెప్పి, వద్దు అని నొక్కివక్కాణించారు. అదేవిధంగా ప్రభుత్వం సర్వసత్తాక సార్వభౌమాధికారం ఒక కుటుంబం ఒప్పదం మీద లేదని ప్రభుత్వం దేశ ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకునే విధాన నిర్ణాయాలు తీసుకోవాల్సి వుంటుందని చెప్పినటువంటి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని మీ ద్వారా అభినందిస్తున్నాను. సహజ వాయువు ప్రభుత్వానిది అయినప్పుడు రిలయెన్స్ ఇండస్ట్రీస్‌ను, రిలయెన్స్ నేచురల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మధ్య వున్న ఒప్పందం కంటే ప్రజా శ్రేయస్సే ముఖ్యము. అవసరం అయితే కాంట్రాక్ట్‌ను రద్దు చేసేటటువంటి ఆలోచన మనం ఎందుకు చేయకూడదు? మనం ఒక తీర్మానాన్ని పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు తెలియపర్చకూడదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. దేశ సర్వోన్నతమైన న్యాయ స్థానం రెండు కంపెనీల వివాదం దాటి వెళ్లి దీని మీద ఎరువులు, విద్యుత్తు జాతీయ థర్మల్ కార్పోరేషన్ ఆర్థిక భవిష్యత్తును కూడా పరిశీలించవల్సిన అవసరం వుంది. ఎందుకంటే నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్, ఇప్పుడు ప్రవేశపెట్టినటువంటి నాలుగు డాలర్‌లు మించి కూడా లేట్ అయినట్లైతే రు.30 వేల కోట్ల నష్టాన్ని చవిచూడవలస్సినటువంటి అవసరం వస్తుంది. అందువల్ల ఈ విషయాలన్నింటిని మీ ద్వారా ప్రభుత్వానికి, సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినటువంటి మీ అందరికి కూడా హృదయ పూర్వకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, రోశయ్య గారి తరఫున రెవిన్యూ మంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మొట్టమొదట ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. బడ్జెట్ ప్రసంగం లోని రెండవ పేజీ నాలుగవ పేరాలో గత 50 సంవత్సరాలలో మన ప్రజాస్వామ్య సంస్థల అసాధారణ పరిణామాత్మక ప్రక్రియలో ఒక సాక్షిగా ఉండడటంతో పాటు, చురుకుగా

పాల్గొనడం నా అదృష్టం. సుస్థిరత, సమర్థత కలిగిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో మన రాష్ట్ర ప్రజలు మంచి పరిపక్వతను చూపారు. తద్వారా ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటులో సంక్షిప్తంగా ప్రస్తావించినట్లు, మునుపెన్నడూ లేని విధంగా ప్రపంచ ఆర్థికమాంద్యం నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో, మన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని కొనసాగించాలనే గొప్ప గురుతర బాధ్యతను మాపై ఉంచారు అని చెప్పడం జరిగింది. అనేకమైన పరిమితుల మధ్య 2009 - 10వ సంవత్సరం బడ్జెటు మన ముందు ప్రవేశపెట్టారని అర్థం అవుతుంది. వున్నటువంటి లిమిటెడ్ రిసోర్సెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనేటటువంటి క్రమములో ఆయన చెబుతూ 25వ పేజీలో "పరిమితమైన రాష్ట్ర వనరులను సాధనంగా ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వాములు, బ్యాంకులు వంటి వాటి నుండి గరిష్టంగా నిధులు పొందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాము. అందుకనుగుణంగా, వివిధ రంగాలలో రాష్ట్ర ఉజ్జీ వాటాల క్రింద తగినన్ని నిధులు కేటాయించాము. అంతేకాక, నిధుల కొరత వల్ల ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలు, కార్యక్రమాలు ఏవీ కుంటుపడకుండా ఉండేందుకు కృషి చేస్తాము. ఈ ప్రసంగం ప్రారంభంలో నేను ప్రస్తావించిన ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మరియు ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం అతి త్వరలో ప్రారంభమవుతుందనే ఆశతో, విశ్వాసంతో బడ్జెటును ఆమోదం కోసం సభకు సమర్పిస్తున్నాన"ని మంత్రి గారు చెప్పడం జరిగింది. అనేకమైనటువంటి విషయాలను ఈ రెండు పేరాగ్రాఫ్‌లలో స్పష్టంగా అందరికి అర్థం అయ్యేటట్లుగా చెప్పినటువంటి విషయం. అదే క్రమములో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారు అయినటువంటి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఇటీవల జరిగినటువంటి ఎన్నికలలో అభివృద్ధి, సంక్షేమం, సమర్థత అనే ఒక గొప్ప నమ్మకాన్ని ప్రజలకు కలిగించి, వాటి మీద మాత్రమే ఎన్నికలు నెగ్గడం అనేది కూడా కనబడుతున్నది. ఈ క్రమంలో నేను రెండు, మూడు విషయాలను స్పష్టంగా మీ ముందు వుంచి చాలా క్లుప్తంగా నేను నా ప్రసంగాన్ని ముగించదలుచుకున్నాను. ఈ బడ్జెటులో రాష్ట్ర జనాభాలో 80 శాతం మంది ప్రజలు వారికి సరిపోయే సంక్షేమ కార్యక్రమాలను గత 5 సంవత్సరాలలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ఎన్నికలలో తిరిగి గెలిచామని చెప్పడం జరిగింది. ఈ దేశంలో స్వతంత్రం వచ్చిన 65 సంవత్సరాల తర్వాత, దాదాపు ఈ 15 సార్లు జరిగినటువంటి ఈ సాధారణ ఎన్నికలు ఏవైతే వున్నాయో వాటికంటే మొన్న జరిగినటువంటి ఎన్నికలకు చాలా ప్రత్యేకత వుందని ఈ రాష్ట్ర ప్రజలు, ఈ రాష్ట్రంలో వున్నటువంటి రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులందరు కూడా దీనిని ఒప్పుకొని తీరుతున్నారు. 50 శాతం ప్రజలకు సరిపోయే సంక్షేమ కార్యక్రమాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం పోయినసారి అందించింది కాబట్టే ప్రజలు కూడా గెలిపించడం జరిగిందనేది ఈ బడ్జెటు ద్వారా తెలియజేస్తున్నారు. అయితే ఈ 80 శాతం మందిలో శ్రామిక వర్గాలుగా గుర్తించబడినటువంటి 62 శాతం మంది, వీరందరూ కూడా ఉపాధి కోసం వస్తున్నారు. అనేక కార్యక్రమాలను సెంట్రల్ గవర్నమెంట్ నుంచి గాని స్టేట్ గవర్నమెంట్ నుంచి కూడా తీసుకొని వచ్చే ఒక కార్యక్రమం కనబడుతుంది. ప్రధానంగా భారత దేశం వ్యవసాయక దేశం. దాదాపుగా 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నటువంటి ఒక గొప్ప ఉన్నతమైనటువంటి దేశమని మనం చెప్పుకుంటున్నాము. ఈ వ్యవసాయాన్ని సరిగా చూడకుండా దానిని నిర్లక్ష్యం చేసినట్లైతే రాబోయే కాలంలో ఈ రాష్ట్ర ప్రజలకు గాని, లేకపోతే ఈ దేశ ప్రజలకుగాని సరైనటువంటి ఆహారం, ఆహారం నిల్వలు వుండవు అనే భయంతోనే ఒక innovative policyని ఈ బడ్జెట్‌లో చూపించడం జరిగింది. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు నిన్నగాక మొన్న చెప్పడం మనందరం చూసి వున్నాం. దానిలో ప్రధానంగా నేను అయితే భావిస్తున్నాను. ఈ రైతుల సహకార వ్యవసాయం this is a totally innovative policy.

మ. 12.50

ఈ అనుమానాలన్నింటి మధ్య నిజంగా చేయగలమా? రాష్ట్రప్రభుత్వం గానీ పాలకులుగాని సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ప్రతిపక్షం గాని, మిగతా ప్రజలు గానీ కల్పించడానికి సిద్ధంగా వున్నారా? దీనిపై రెండు సూచనలు

తమద్వారా చేయదలచాను. రైతులకు కూడా ఈ విషయం సరిగా అర్థం కావడంలేదనే నేను భావిస్తున్నాను. ఎక్కడయినా, రాష్ట్రంలోగాని, దేశంలో గాని ఆత్మగౌరవమైన విషయం రైతులు భూమిని కలిగి ఉండడమే. ఎకరం గాని, అర ఎకరం గాని కుంట గానీ ఎంత ఉన్నా వ్యవసాయదారుడు అది నా భూమి అని భావిస్తాడు. మేము భూమి లాక్కోము, దోచుకోము, బహుళ జాతి సంస్థలకు ఇవ్వబోము అని రైతులకు ఖచ్చితంగా గ్యారంటీ ఉంటుందని భరోసా రాష్ట్రప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? ఇందాక దాడి వీరభద్రరావుగారు మాట్లాడుతూ వరంగల్‌లో గాని, ఇతరంగా గానీ అనేకం వస్తాయి. దీనిని హిస్టారికల్ ఈవెంట్‌గా, తేవాలని అనుకుంటే ధైర్యంగా, సాహసంగా చేయాలని అనుకుంటే చేయవచ్చు. మన ముఖ్యమంత్రిగారు చాలా దయ, కరుణతో సమస్యను అర్థం చేసుకుంటూ, ఏదో కొంత చేయాలనే ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు. రైతుల తరఫున ఇక్కడ వున్న నాయకులు పార్టీలకు అతీతంగా ఎక్స్‌పర్‌మెంట్ చేయగలిగితే భారతదేశంలో గాని, ప్రపంచంలో గాని చాలా సుందరంగా ఉంటుంది. సహకార వ్యవసాయం కావాలని భావిస్తున్నాను. జలయజ్ఞంలో రూ. 1 లక్ష 76వేల కోట్లు ఖర్చుతో 81 ప్రాజెక్టులు చేస్తున్నారు. చాలా స్పష్టంగా అవుతున్నాయి. వ్యవసాయం మీద, ఆధారపడిన వ్యవసాయేతర కూలీలుగా ఉన్న అనేకమంది వ్యవసాయ కూలీలు డ్యాముల క్రింద మాకు భూములు కావాలని కోరుకుంటున్నారు. పండని ఎడారుల క్రింద కాకుండా వారికి అక్కడ ఉన్న సెలఏళ్ల క్రింద భూమి ఇవ్వగలిగితే వారు సంతోషంగా గౌరవంగా బ్రతకగలుగుతారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్యశ్రీ, రెండురూపాయలకు కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, భూమి పంపిణీ, ఉచిత రీ ఇంబర్స్‌మెంట్, పావలా వడ్డీ వీటిద్వారా ఒకటి అర్థం అవుతున్నది. రాష్ట్రంలో మనకు ఇచ్చిన డైరీ చాలా కాంట్రడిక్టరీగా ఉంది. బడ్జెటు ప్రసంగంలో లిటరసీ రేటుపైన, డ్రాపవుట్స్‌పైన హాస్టల్స్ మీద అసంపూర్ణమైన సమాచారం ఉంది. రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా, మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, జిల్లా కలక్టర్లు అంతా కూడా హాస్టల్స్‌ను పరిశీలించి, అభివృద్ధి చేయాలని అన్నారు. హాస్టల్స్‌లో స్థితిగతులు చాలా దారుణంగా ఉన్నాయి. కొన్ని చోట్ల బాగున్నాయి. ఈ మధ్యకాలంలో నేను అనేక రెసిడెన్షియల్ స్కూల్స్ చూశాను. ఈ పరిస్థితి ఇలాగే వుంటే, మరొక ఐదు సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తే ఒక విషయం చెప్పి ముగిస్తాను. 5,10 సంవత్సరాల తరువాత రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ గురించి, ఇందిరమ్మ ఇండ్లు రాకముందు పేదలు, దళితులు కరంటు రాకముందు వారి పిల్లలను హాస్టల్స్‌కు పంపి చదివించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన మార్పు వలన సమాజంలో అందరికీ ఇండ్లు ఉండాలి, గుడిసెలు ఉండకూడదనే డా. రాజశేఖర రెడ్డిగారు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వలన ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన తరువాత ఇంటిపక్క మరొక రూం వేసుకుని, ఆ ప్రాంతంలో కరంటు వచ్చి, ఇంటికొక ట్యూబ్‌లైటు వచ్చిన తరువాత ఏ తండ్రిగాని, తల్లి గానీ తన బిడ్డ చదువుకోడానికి సాయంత్రం లైటు ఉంది, ఇల్లు ఉంది చాలీచాలని స్థితిగతులు ఉన్నప్పటికీ హాస్టల్స్‌కు పంపను అనే నిర్ణయానికి వస్తున్నారు. ఇప్పుడు ఉన్న హాస్టల్స్‌ను మనం సరిగా మేనేజ్ చేయలేకపోతే, రాబోయే ఐదు సంవత్సరాలలో హాస్టల్స్‌ను మూసివేసే పరిస్థితి వస్తుంది. దీనిని విజయలైజ్ చేయాలని చెబుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, ఈ శాసనమండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటుపై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు. బడ్జెటు ప్రవేశపెట్టిన రోశయ్యగారు మొదటినుండీ తెలుసు. ఆయన ఎలా చేయగలరో, ఎలా చూపించగలరో, బడ్జెటును ఎంత చక్కగా చూపగలరో మాకు తెలుసు. ఆయన చేతలతో, హావభావాలతో, ఎలా మెప్పించగలరో సమాధానం కూడా అలాగే వుంటుందని అనుకుంటున్నాను .

నాకు తెలిసి నేను కాంగ్రెస్‌పార్టీలో14 సంవత్సరాల పైన ఉన్నాను. టిడిపి ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత................దయచేసి ఒకటి వినండి. నిన్న కూడా వారు మాట్లాడుతుంటే మేము నిశ్శబ్దంగాఉంటున్నాము. ఇక్కడ మాట్లాడుతున్నపుడు రన్నింగ్ కామెంటరీ చేయవద్దని చెప్పండి. ఈరోజుఒకటి ఆలోచించాలి. అసలు ఒక గంట పెన్ష పడుతుంది. 26, 28 నిముషాలలో అక్కడ రోశయ్యగారు, ఇక్కడ ధర్మాన ప్రసాద రావుగారు ముగించారు. సబ్జక్టు చాలా తక్కువగా ఉంది. ఇందులో పెద్ద పెద్ద అక్షరాలు రాసి చెప్పింది, జలయజ్ఞం, పొగడ్తలతో సరిపోయింది. బడ్జెటు గాని, గవర్నరు ప్రసంగం గానీ ఎవరికి అనుకూలంగా వారు రాసుకుంటారు అది మనకు తెలుసు. ఈ ప్రభుత్వమయినా రేపు రాబోయే ప్రాజెక్టులు, దాని గురించి కంటే ప్రస్తుతం వర్షాలు లేక అవస్థ పడుతున్నాము. వర్షాలు ఎప్పుడు వస్తాయోచెప్పలేని పరిస్థితి ఉంది. వర్షాలు రానపుడు ఎలక్షన్లకు ముందు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తరఫున సమాచారశాఖ ద్వారా గానీ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రకటన ద్వారా గానీ మేము వస్తేనే వర్షం పడుతుంది టిడిపి వస్తే వర్షాలు పడవు అని స్పష్టంగా చెప్పారు. ఇపుడు చంద్రబాబు నాయుడుగారు ముఖ్య మంత్రిగాఉండి ఉంటే, రోజుకు అరడజను మంది మంత్రులు, 50 మంది శాసనసభ్యులు, అక్కడ పిసిసిలోను, ఇక్కడ సిఎల్‌పిలోను చంద్రబాబు నాయుడు గెలవడం వలన ఈ వర్షాలు కురవడంలేదని చెప్పేవారు. ఇప్పుడు ఏమీ మాట్లాడడం లేదు. వరుణదేవుడు మాపార్టీలోనే వున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడుగారు వస్తే వర్షాలు పడవని ప్రచారం చేశారు. నిన్న కూడా రఘువీరారెడ్డిగారు వర్షాలు పడకపోతే కొందరికి సంతోషంగా ఉంటుందని వ్యంగ్యంగా మా నాయకుడి గురించి మాట్లాడారు. వర్షాల గురించి వరుణదేవుడి గురించి పక్కన పెడితే మనం ఏమి చేయగలుగుతున్నాము. నారుమళ్లు వేయలేదు. వేసినవి ఎండిపోయినాయి. త్రాగునీరు, సాగునీరు లేదు. గుంటూరు జిల్లాలోని మేడికొండూరు మండలంలోని అనేక గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు లేదు. కప్పలకు, గాడిదలకు పెండ్లిండ్లు చేయడం జరుగుతుంది. విగ్రహాలకు 108 బిందెల నీళ్లు పోయాలంటే, 108 బిందెల నీళ్లు లేవని చెప్పి 108 గ్లాసులతో నీళ్లు పోసిన పరిస్థితి ఉంది. పక్కగ్రామాల నుండి పైపులతో నీళ్లు తెచ్చుకుంటున్నారు. వర్షాలు కురుస్తాయో లేదో తెలియని పరిస్థితి ఉంది. దీనికి పరిష్కారం ఏమిటి? శాశ్వత పరిష్కారం గురించి చెబుతున్నారు. ప్రాజెక్టులు కడితే వద్దని ఎవరన్నారు? వీటికి యుద్ధప్రాతిపదికపైన చేయాల్సిన కార్యక్రమం ఏమిటి అనేది ఆలోచన చేయాలి. నిత్యా వసర వస్తువుల ధరలు...................

శ్రీ పాలడుగు వెంకట రావు : పాయింటాఫ్ ఆర్డరు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : చెప్పండి.

మ. 1.00

శ్రీ పాలడుగు వెంకట్రావు : సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మొన్న ఈ మధ్యన సింధియా గారో, లేక ఎవరో ''మమ్మల్ని రాణి అని కాని వేరే పేర్లతోనూ పిలవకూడదని'' చెప్పారు. బ్రిటిష్ కాలంలో, ఫ్యూడల్ పరిపాలనలో వచ్చిన పేర్లు అవి. ఇప్పుడు దొర గారని కాని, బాబు గారని కాని, నిజాం కాలంలోను, బ్రిటిష్ కాలంలోను వున్నటువంటి పేర్లను పెట్టి పిలవకూడదు. జానీ గారని అంటే తప్పు లేదు. గాదె వెంకట రెడ్డి గారంటే కూడా తప్పు లేదు. కాని బాబు గారు అని పిలవడమనేది you are treating the people submissive. నేను కూడా ఎప్పుడైనా చంద్రబాబు గారని అన్నాను కాని, చంద్రబాబు నాయుడు గారని అనలేదు. అందువల్ల బాబు గారు అనే మాటను రికార్డుల నుంచి తొలగించాలని నేను కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, సభలో లేని వారి గురించి ప్రస్తావన చేసారు కాబట్టి నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

(తిరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ : వారు చెప్పినట్లుగా నేను తొలగిస్తే మీరు చెప్పాలి. ఆయన కామెంట్ చేసారు, నేను ఆగాను.

(తిరిగి అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకట్రావు : సర్, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పాను. అది వర్తిస్తుందా లేదా అనేది మీరు చెప్పాలి.

(తిరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ : ఆయన ఎవరి గురించీ పర్టిక్యులర్‌గా అనలేదు, జనరల్‌గా చెప్పారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : సర్, ఏదైతే త్రాగునీరు, సాగు నీరు లేదో, వర్షాలు పడడం లేదో, ఇది కేవలం రైతులకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, మనం అందరం కూడా, మీరు కాని, నేను కాని, పట్నాలలోనూ, నగరాలలోను వుండే వారు నెయ్యి కావాలన్నా, పెరుగు కావాలన్నా, పాలు, కూరగాయలు కావాలన్నా, బియ్యం, గోధుమలు వంటి నిత్యావసర వస్తువులు కావాలన్నా, గ్రామీణ ప్రాంతాలలో వర్షాలు పడి, వారు పంటలు పండిస్తే తప్ప, మనకు వేరే దిక్కు లేదు. అది వారు ఆలోచించాలి.

పేద, బలహీన వర్గాలు, మధ్య తరగతి కుటుంబాల వారే కాకుండా పంట పండించిన ఆ రైతు కుటుంబాల వారు కూడా నిత్యావసరాల ధరలు బాగా పెరిగిపోయి అల్లాడుతున్నారు. కందిపప్పు పోయి పంద పప్పు అయింది. మేము కిలో రూ.50 లకు, రూ.60 లకు ఇస్తున్నామని చెబుతున్నారు కాని, కందిపప్పు, గ్రామీణ ప్రాంతాలలో కూడా రూ.100 లకు ఇస్తున్నారు. ఈ నిత్యావసర వస్తువుల ధరలను తగించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకుంటున్నదో చెప్పాలి.

ముఖ్యంగా, పెద్ద ఉల్లిపాయలు కాని, టొమాటో కాని, బంగాళా దుంపలు కాని, వాటి రేట్లు పెరిగి సామాన్య ప్రజానీకానికి చాలా ఇబ్బందైపోయింది. ఢిల్లీలో ఒకసారి ఖురానా గారి ప్రభుత్వం ఉల్లిపాయల రేట్ల వల్లే పడిపోయి, షీలా దీక్షిత్ గారి ప్రభుత్వం వచ్చిందని అనుకున్నారు కూడా. ఇప్పుడు మన దగ్గర ఎలక్షన్లు లేవు కదా, మొన్ననే కదా ఎలక్షన్లు అయిపోయాయి, ఇంకా మనకు చాలా టైమ్ వుంది కదా అని మీరు చెప్పవచ్చు.

కాబట్టి ఈ రోజున పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలను ఏ విధంగా అదుపు చేస్తారో చెప్పాలి. ప్రతి వస్తువూ బ్లాక్ మార్కెట్‌కు వెళ్లిపోతోంది. నిల్వలను దాచేస్తున్నారు. వాటిపై చర్యలు లేవు. డిడిఆర్‌సి మీటింగులలో కాని, జిల్లా పరిషత్ మీటింగులలో కాని మేము మాట్లాడుతున్నాము. ఒక వేళ వారి మీద దాడులు చేసినా తిరిగి

వారికే పర్మిషన్ ఇచ్చే పరిస్థితి వుంది. కాబట్టి నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడానికి ఎటువంటి చర్యలను తీసుకుంటున్నారో చెప్పాలి. అట్లాగే కూరగాయలను పండించడానికి వర్షాలు లేక కూరగాయల రేట్లు పెరిగిపోతున్న పరిస్థితి వుంది.

పరిస్థితి ఎంత ప్రమాదభరితంగా వుందంటే, ఇంతకు ముందు మనం ఇతర దేశాలలో వున్న పరిస్థితిని గురించి వినేవాళ్లం, ఇప్పుడు ఈ రాష్ట్రంలో ఇంత కరువు ఏమిటనేది ఒకసారి ఆలోచించాలి. దీనిపై యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలి.

అట్లాగే దేవాలయాల గురించి, వక్ఫ్ బోర్డు గురించి నిన్ననే చర్చ వచ్చింది. ఒక్కొక్క దేవాలయానికి కాని, మసీదుకు కాని ఎంత పొలం వుంది, అది ఎవరి ఆధీనంలో వుంది, ఎంత ఖర్చువుతోంది, ఇంకా ఎంత మిగులుతోంది, ఎవరు తింటున్నారు, అసలు అజమాయిషీ వుందా అనే విషయాలు గురించి ఆలోచించాలి.

(బెల్)

అట్లాగే రహదారులను గురించి కూడా ఆలోచించాలి. పోయిన తెలుగుదేశం గవర్నమెంటులో రోడ్లకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఫ్లై ఓవర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఈ రోజు రోడ్లను గురించి ఎవరూ పట్టించుకునే దిక్కు లేదు. పల్లెలలో కాని, పట్టణాలలో కాని, రవాణా సౌకర్యం బాగుండాలి, ప్రయాణ సౌకర్యం బాగుండాలి.

బడ్జెట్‌లో ఎక్కువగా ఆరోగ్యశ్రీ గురించి గొప్పగా చెప్పారు. కార్పొరేటు ఆసుపత్రులకు డబ్బులు ఇస్తున్నారు, ఆపరేషన్లు చేయిస్తున్నారు, పేపర్లలో పబ్లిసిటీ బాగా వస్తోంది, మీరు చూపించుకుంటున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలో 100 పడకల ఆసుపత్రో, లేక 200 పడకల ఆసుపత్రో వుంటుంది. అటువంటి ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్య పరంగా ఎటువంటి సదుపాయాలను సమకూరుస్తున్నారో చెప్పాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు అనుకూలమైన విధంగా వుండేలా వైద్య విధానం అవలంభించాలని కోరుకుంటున్నాను.

ఇక శాంతిభద్రతల విషయానికి వస్తే, అమ్మాయిల గొంతు కొయ్యడాలూ, యాసిడ్ దాడులు చేయడాలూ చార్మినార్ మీద నుంచి తోసెయ్యడాలు జరిగాయి, జరుగుతున్నాయి, నిన్న, మొన్నా కూడా జరిగాయి. హోమ్ మంత్రి గారు ఇక్కడే వున్నారు, మా మీద దాడి జరిగినా మీరు ఖండించకపోవచ్చును కాని అమ్మాయిల మీద దాడి జరుగుతూ వుంది. మీరు చూడడానికి వెళ్లారు, చాలా సంతోషం, కాని, ఆడపిల్లలను బయటకు పంపించాలంటే భయం వేస్తోంది. దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి ః అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా వైపు నుంచి సుబ్రహ్మణ్యం గారు మొట్టమొదట బడ్జెట్ మీద మాట్లాడారు. వారు ఒక కోణం నుంచి మాట్లాడారు, నేను రెండో కోణం నుంచి మాట్లాడాలని అనుకుంటున్నాను.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి పథకాలను మేము విమర్శించదలచుకోలేదు. వాటిలో ముఖ్యంగా, ప్రభుత్వం చెప్పినా, ఇతరులు చెప్పినా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంచి పథకం, ఆరోగ్యశ్రీ పథకం

మంచి పథకం, పావలా వడ్డీకే రుణాలు పథకం మంచి పథకం, కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం మంచి పథకం. అయితే ఇది ఒక కోణానికి మాత్రమే సంబంధించిన అంశం. ఇది తప్పని అనము.

ముఖ్యమంత్రి గారు కాని, ఆర్థిక మంత్రి గారు కాని కొన్ని లక్ష్యాలను పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. వాటిలో ప్రధానంగా 2015 నాటికి అందరికీ విద్య అందించాలని ప్రభుత్వం యొక్క లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అంటే, 6 సంవత్సరాలలోపు అందరికీ విద్యను అందించడానికి, డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి ఏమి చర్యలు తీసుకోవాలో దానికి ఎంత డబ్బు కేటాయించాలో ఈ బడ్జెట్‌లో ఒక ఆలోచన లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఈ బడ్జెట్‌కు ఇంకొక లక్ష్యం కూడా వుంది.

కేటాయించి ఖర్చు పెట్టకుండా కోతలు కూడా పెడతారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి పనితీరులో కొంత లోపము కూడా వుంది. ప్రభుత్వం ఏదైనా కాని, జీరో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఒక శాఖకు డబ్బు కేటాయించిన తరువాత, ఆ పద్దు మీద ఆ శాఖకు అధికారం లేకుండా, ప్రతి చిన్న అంశాన్నీ మళ్లీ ఫైనాన్స్‌కు పంపించి, ఆ శాఖకు కేటాయించిన డబ్బును అడుక్కునే పరిస్థితి ప్రతి శాఖకూ ఏర్పడింది. అందువల్లనే ఆ శాఖకు కేటాయించిన మొత్తాలు ఖర్చు కావడం లేదు, వేరే శాఖకు కేటాయిస్తున్నారు.

మ. 1.10

ఏ శాఖకి ఎంత కేటాయిస్తారో ఆ శాఖకు ఖర్చు పెట్టుకోవడానికి స్పష్టమైన అధికారం ఉండవలసిన అవసరం ఉంది. అలాగే, ఒక్క విషయం గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. బాల కార్మికవ్యవస్థ నిర్మూలన చేయకుండా మానవ అభివృద్ధి లేదు. దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. 10 సంవత్సరాల నుండి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంటున్నారు. దానిని నిర్మూలించాలంటే, 14 సంవత్సరాల లోపు పిల్లలు హోటళ్లలో, ఎంఎల్‌ఏ క్వార్టర్స్‌లో, పొలాలలో, మెకానిక్‌వర్క్‌షాప్‌లలో పని చేయకుండా చదువు కోవాలి అవసరమయితే వారిని హాస్టల్స్‌లో పెట్టి చదివించాలి. పోయిన సంవత్సరం చర్చించినప్పుడు చట్టాలు చేస్తున్నామన్నారు. కాలేదు. వారి లక్ష్యానికి అనుగుణంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకి ఏమైనా చర్యలు చేపట్టారా, ఎంత డబ్బు ఖర్చు అవుతుంది, ఈ విషయాలు చెబుతూ స్పష్టంగా దానికి కేటాయింపులు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఆరోగ్యశ్రీ పథకం గురించి అందరూ చెప్పారు. బాగానే ఉంది. జబ్బు వచ్చిన తరువాత స్కీమ్ ఆరోగ్యశ్రీ పథకం. జబ్బులు లేకుండా ఉండే పథకం ఏమైనా ఆలోచించమని కోరుతున్నాను. ఇటీవల కాలంలో ప్రకృతి వైద్యం పాపులారిటీ వచ్చింది. యోగా, ప్రాణాయామం, ఆహార నియమాలు దీనికి సంబంధించిన కేటాయింపులు ఆరోగ్య శాఖకి కేటాయించిన దానిలో అలోపతికి, ఇతర వాటికి కేటాయించారు. న్యాచురోపతికి తక్కువ కేటాయించారు. ఎక్కువగా రాబోయే రోజులలో ఉపయోగపడేది న్యాచురోపతి. ఈరోజు అవునన్నా, కాదన్నా చాలా మంది ముఖ్యమంత్రిగారితోసహా అందరూ యోగాసనాలు, ప్రాణాయామం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు ఇది చేరాలంటే, ప్రతి జిల్లా కేంద్రంలో న్యాచురోపతి, హోమియోపతి కేంద్రాలు ఉండాలి. ప్రతి పాఠశాలలో పిల్లలకు దాని ప్రాధాన్యత చెప్పాలి. సిలబస్ మార్చాలి. అదనపు కేటాయింపు చేయవలసిన అవసరం ఉంది.

ఈ రోజు ఒక మాట చెప్పారు. పన్నులు లేని బడ్జెట్ నేను ప్రకటిస్తున్నానని అన్నారు. పన్నులు లేకుండా బడ్జెట్ ప్రతిపాదించిడం వాస్తవమేనా? ప్రత్యక్ష పన్నులు లేకుండా ప్రవేశపెట్టడం వల్ల అర్థముంది. పరోక్ష పన్నులు విపరీతంగా పెరుగుతున్నాయి, అందరూ కడుతున్నారు. ప్రత్యక్ష పన్నులు డబ్బుకలవారు కట్టాలి. వారికి పన్ను

వేయడానికి సాహసం లేదు. ఉచిత కరెంట్ పెడితే బీద, మధ్య తరగతి వారికి ఉపయోగపడాలి. కానీ వందల, వేల ఎకరాలు ఉన్న వారికి ఉచిత కరెంట్ ఇవ్వరాదు. అవునన్నా, కాదన్నా వాస్తవానికి వారి పొలాన్ని చిన్న చిన్న ముక్కలు చేసుకొని అయినా వారు కట్టడం లేదు. వారి మీద కొద్దిగా పన్నులు వేయాలి.

కార్పొరేట్ ఆసుపత్రుల మీద పన్నులు వేసి వసూలు చేయడం లేదు. ఆరోగ్యశ్రీ పథకం వచ్చిన తరువాత కార్పొరేట్ హాస్పటల్స్ అగ్రిమెంట్ ప్రకారంగా పది శాతం ఉచితంగా వైద్యం చేయాలి. ఉచిత వైద్యం కార్పొరేట్ హాస్పటల్స్‌లో మేము ఊహించడం లేదు. డబ్బుగలవారు కోటి రూపాయలతో ఇళ్లు కట్టుకున్నవారు ఉన్నారు, అటు వంటి వారు రూ.30,000లు అదనంగా పన్ను కట్టలేరా? సంపద ఉన్న వారు కట్టకపోతే బడ్జెట్ ఎలా వస్తుంది? భరించేవారి మీద డబ్బు ఉన్న వారు పన్నులు వేసి లోటును భర్తీ చేసి ఆ డబ్బు అనుకున్న లక్ష్యాలకు కేటాయించాలని కోరుతున్నాను.

విద్యకి సంబంధించినంతవరకూ, సంక్షేమానికి సంబంధించి అన్ని కోతలు పెట్టారు. విద్యకి రూ.8,232 కోట్లు కేటాయించారు, బాగానే ఉంది. ఈ డబ్బు ప్లాన్‌కి సరిపోతుందా, నాన్ ప్లాన్‌కి సరిపోతుందా చూడాలి. ఎక్కువ భాగం నాన్ ప్లాన్‌కి సరిపోతుంది. ప్లాన్ అభివృద్ధి కాదు. అనుకున్న లక్ష్యం చేరాలంటే ప్రతి పాఠశాలకి కావలసిన మినిమం ఫండ్స్ వస్తే, కాంపౌండ్‌వాల్స్, టాయిలెట్స్, వాచ్‌మెన్ అవకాశం ఉంటుంది. ఇవన్నీ ఉండాలి. వాటికి కేటాయింపులు ఎక్కడా ఒక్క రూపాయి కూడా చూపలేదు. వాచ్‌మెన్ లేకుండా ఏ రకమైన పాఠశాల నడుస్తుందో తమకు తెలుసు. ఒక ముఖ్యమైన విషయం గుర్తు పెట్టుకోవాలి. ఉదాహరణకి రూ.50,000 లతో గేదె కొన్నప్పుడు, రూ.4 పెట్టి పలుపుతాడు కొనకపోతే, ఆ గేదె ఊళ్లో పాలిచ్చి, మన ఇంట్లో గడ్డి తింటుంది. అడ్మినిస్ట్రేషన్ని స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఈ రోజు పి.ఓ పోస్టులు, ఎం.పి.డి.ఓ పోస్టులు ఇలా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్నింటిని స్ట్రెంగ్తెన్ చేయకుండా ఉంటే అవి దుర్వినియోగం అవుతాయి. ఇటీవల కాలంలో ఎగ్జిక్యూటివ్ పోస్టులు కూడా ఖాళీ ఉన్నాయి. ఇవ్వకపోతే, ఏ పనీ సక్రమంగా జరగడానికి అవకాశం లేదు. అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ కోసం తగిన నిధులు కేటాయించడం అవసరం. ఆ చర్య వెంటనే చేసి డబ్బును సద్వినియోగం చేయాలని కోరుతున్నాను.

కంప్యూటర్ విద్యకు బాగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు ఒక్కో దానికి రూ.5,000, వరకూ కేటాయించారు. మెయిన్‌టెనెన్స్ పట్టించుకోవడం లేదు. కొద్ది కొద్దిగా వద్దు. అన్ని పాఠశాలలో కంపూటర్స్ పెట్టి దానికి కావలసిన డబ్బు కేటాయించండి. అన్ని ఒకేసారి రావడానికి అవకాశం ఉంటుంది. పేదవారు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది.

ఆఖరు విషయం, దండగమారే స్కీమ్స్ రద్దు చేయమంటున్నాము. ముఖ్యంగా అడల్ట్ ఎడ్యుకేషన్‌కి ఒక్క రూపాయి కూడా ఖర్చు కావడం లేదు. రూ.20కోట్ల డబ్బు మిగుల్తుంది. అది మరొకదానికి వాడుకోవడానికి అవకాశం ఉంటుంది. అడల్ట్ ఎడ్యుకేషన్ ఏమీ పని చేయడం లేదు.

ఇక కరువు గురించి మాట్లాడదలచాను. కాస్తో, కూస్తో, నీరు విడుదల చేసినపుడు మొట్టమొదట సాగు కాకుండా త్రాగునీరుకు విడుదల చేయమంటున్నాను. కుంటలు, గుంటలు ఆక్రమణకి గురయ్యాయి. ఇళ్లు కట్టుకున్నారు. వాటన్నింటిని పునరుద్ధరించి, నీటిని సప్లై చేయవలసిన పరిస్థితి వచ్చింది. డబ్బు కలవారిని అంద

రిని అడగండి, తలా రెండు గ్రామాలకు ఒక ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేసి కరువు పరిస్థితిని బయట పడవేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. ఈ విషయం తమరు క్లారిఫై చేయాలని కోరుతున్నాను. వర్షం రాలేదని అనుకోకుండా, కరువు వచ్చింది, నీరు పొదుపు చేయండని మున్సిపల్ ట్యాప్స్ బాగా జాగ్రత్తగా వాడుకోండని అంటే అర్థం ఉంది కానీ, యాగాలు, యజ్ఞాలు చేయమనడం తప్పు. మానసిక పరిస్థితిని డైవర్ట్ చేయడం జరుగుతుంది. జనాన్ని అశాస్త్రీయమైన పద్ధతిలో తీసుకుపోవడం జరుగుతోంది. దేవాదాయ శాఖా మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటె, యజ్ఞాలు చేస్తే వానలు వస్తే , ఇక డ్యామ్‌లు కట్టుకోవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

కాలువలు త్రవ్వడం ఎందుకు, కుళాయిలు ఎందుకు? జనాన్ని తప్పుదారి పట్టించవద్దని తమ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. సుధాకర్ రెడ్డిః రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రిగారు శ్రీ కొణిజేటి రోశయ్యగారు 2009-10 సంవత్సరానికిగాను రు.1,03,485.33 కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రపంచ ఆర్థిక మాంధ్యం నెలకొన్న పరిస్థితిలో మన సంక్షేమ కార్యక్రమాలన్నీ కొనసాగించాలనే లక్ష్యంతో మరొకసారి అవకాశం ఇచ్చారు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారికి ప్రజలు. వారి మీద ఉన్న మోజుతో ఈ 5 సంవత్సరాల్లో మళ్లీ వారి ప్రభుత్వం కొనసాగాలని ప్రజలు భావించారు. గత 5 సంవత్సరాలలో ఎన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ మొన్న జరిగిన ఎన్నికలలో తప్పనిసరిగా ఈ పరిస్థితి కొనసాగాలని ఈ ప్రభుత్వమే కొనసాగాలనే ఉద్దేశ్యంతో వారికి పట్టం కట్టడం జరిగింది. అయితే, ఈ సంవత్సరంలో ఆర్థిక మాంధ్యం ఉండడంతో వర్షాభావం వల్ల కూడా 23 జిల్లాల్లో కరువు తీవ్ర పరిస్థితులున్నాయి. 100 సంవత్సరాల క్రితం ఇటువంటి పరిస్థితే వచ్చిందని పేపర్లో చదివాము. ఆ పరిస్థితిని అధిగమించడానికి ఆర్థిక శాఖామంత్రి సరైన వ్యూహం రూపొందించాలి ఏ పద్దు అవసరమైనా నిధులను సమకూర్చవలసిన బాధ్యత వారి మీద ఉంది. కాబట్టి సంక్షేమ కార్యక్రమాలన్నింటిలో మేము వారికి మద్ధతు ప్రకటిస్తున్నాము. ఉన్న కార్యక్రమాలకు, గ్రామీణ ప్రాంతాలలో మాత్రమే ప్రజలందరూ బాగా హర్షిస్తున్నారు. వారు అన్నట్లుగా గృహాల నిర్మాణాలు బాగా జరుగుతున్నాయి. అటువంటి మాట వచ్చినప్పుడు కొంత అవినీతి ఉందన్న మాట వస్తుంది. అటువంటి అవకాశం లేకుండా మంత్రులను అధికార గణాన్ని అప్రమత్తం చేసి సరైన పంథాలో నిర్మాణం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి. రెండవ విషయం, ఉచిత విద్యుత్. అన్ని సంక్షేమ కార్యక్రమాలకు మన రాష్ట్ర ప్రభుత్వం రెండు వాగ్ధానాలు చేసింది. 1) ఉచిత విద్యుత్ 7 గంటలకు బదులు 9 గంటలు ఇస్తున్నామన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితిలో మాత్రం ఇక్కడ థర్మల్ ప్రాజెక్ట్స్‌కి ఇబ్బంది కలుగుతోంది.

మ. 1.20

అధ్యక్షా, హైడ్రో ప్రాజెక్టులకు నీళ్లు లేకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుందనే ముందు ఆలోచన లేకుండా రెండు గంటలు ఎక్కువ ఇస్తామనే మాటను చెపుతున్నారు. 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామనే సరికి రైతులు మాత్రం హర్షిస్తున్నారు. కాని బోర్లలో నీళ్లు లేనటువంటి పరిస్థితి కనిపిస్తోంది. బోర్లలో నీళ్లు

లేకపోయినప్పటికీ 9 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చినా వ్యవసాయదారులు సంతృప్తికరంగా ఉండే అవకాశం లేదు. కాబట్టి జలవనరులను పెంచాలనే ఉద్దేశ్యంతో పాలక ప్రభుత్వం జలయజ్ఞంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. జలయజ్ఞంలో అనేక ప్రాజెక్టులను ఏకమొత్తంగా తీసుకురావడం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. గత ఐదు సంవత్సరాల నాటికి ఈ సంవత్సరానికి మన ముఖ్యమంత్రి గారి వైఖరిలో చాలా మార్పులు చూస్తున్నాం. పెద్దలు గౌరవ సభ్యులు వెంకట్రావు గారు అన్నట్లు గతంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రికి బదులుగా ఈ సంవత్సరం వచ్చిన ముఖ్యమంత్రి మాత్రం స్టేట్స్‌మన్ గా వ్యవహరిస్తున్న విషయాన్ని గమనిస్తున్నాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

దీనికి మేమందరం హర్షిస్తున్నాం. భవిష్యత్‌లో కూడా ఇదే ఒరవడి కొనసాగాలని ఆశిస్తున్నాం. రెండవ విషయం, ఈ మధ్యకాలంలో మా కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా చాలా వరద కాలువలను చూశాం. వరద కాలువల మూలానా ప్రక్కనున్న భూములన్నింటిలో కూడా నీటి వనరుల సామర్థ్యం పెరగడంతో రైతులందరూ హర్షిస్తున్నారు. అక్కడక్కడ వరద కాలువల వల్ల ఏమి లాభమని విమర్శలు వస్తున్నప్పటికీ రైతులు మాత్రం వరద కాలువల వల్ల నీటి వనరులు బాగా పెరుగుతున్నాయని చెపుతున్నారు. కాబట్టి వరద కాలువల వల్ల రైతులకు ఎంతో లాభసాటిగా ఉందనే విషయాన్ని సభ్యులందరికి మనవి చేస్తున్నాను.

ఉచిత విద్యుత్ విషయానికి వస్తే, ఈనాడు పాఠశాలలకు కంప్యూటర్లు, వీడియోలు, రేడియోలు మొదలైన అధునాతన పరికరాలను ఇస్తున్నప్పటికీనీ కరెంట్ మాత్రం ప్రధానోపాధ్యాయులే సమకూర్చుకోవాలి అని అనడం వల్ల అవినీతి జరుగుతోంది కాబట్టి ఆ విధంగా జరగకుండా ఉండేందుకు పాఠశాలలకు కూడా ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని మరొకసారి విద్యుత్ శాఖ మంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను.

విద్యా శాఖ పద్దు విషయానికి వస్తే, ప్రాథమిక మరియు సెకండరీ విద్యకు సంబంధించిన ఇద్దరు మంత్రులు కూడా కొత్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు కాబట్టి వారికి రెండు విషయాలు మనవి చేస్తున్నాను. ఒకటి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రీకృత సెంటరలైజ్డ్ స్కీములన్నింటిని సద్వినియోగము చేసుకోలేకపోతున్నాం. గత ఆర్థిక సంవత్సరం 2008-09లో 9 తరగతి చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ బాలికలు ఎంత మందైతే ఎస్సీ, ఎస్టీ బాలికలు చదువుతున్నారో, అదే విధంగా కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న బాలికలందరికి కూడా ఒక్కొక్కరికి రూ.3000లు డిపాజిట్ చేసే ప్రత్యేకమైన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. దానిని మనం సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. మహిళా మంత్రులు ఇక్కడ ఉన్నారు కాబట్టి వారు కూడా దీని మీద దృష్టి పెట్టాలి. విద్యాశాఖ మంత్రి గారు హరిజనుడు కాబట్టి ఈ పథకం మీద తప్పకుండా ఆలోచన చేసి అమలుజరిగేటట్లు చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి దాదాపు రూ.24 కోట్లు వస్తున్నాయి కాబట్టి అవి దుర్వినియోగం కాకుండా ఈ పథకం సద్వినియోగం అయ్యేట్లు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లి) : అధ్యక్షా, ఇంత ఆర్థిక మాంద్యంలోనూ, పెద్దలు రోశయ్య గారు మాంద్యంలో ఇంత కన్నా ఏమీ చేయలేమని అంటూనే మరో భారీ బడ్జెట్‌ను తీసుకొని వచ్చారు. దాదాపు రూ.1,03,485 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంత భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా గతంలో పూర్తి స్థాయిలో అత్యధిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారి రికార్డును సమం చేశారు. వచ్చే సంవత్సరం కూడా రోశయ్య గారే బడ్జెట్‌ను ప్రవేశపెడతారు కాబట్టి ఆ రికార్డును కూడా వారే అధిగమిస్తారని రోశయ్య గారికి ముందుగా ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తున్నాను. ఒకసారి బడ్జెట్‌ను చూస్తే నక్కబావ, కొంగబావ కథ మాదిరిగా లక్ష కోట్ల బడ్జెట్ అని చెప్పుకుంటూ, బడ్జెట్‌లో కేటాయింపులు జరిపి తీరా వ్యయానికి వచ్చే సరికి అంతగా వ్యయం చేయకపోవడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ఎందుకంటె, 2004-05 నుండి 2008-09 సంవత్సరాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లలో జరిపిన కోతలను ఒకసారి పరిశీలిస్తే, దాదాపు రూ.50 వేల కోట్ల వరకు కోతలు పెట్టినట్లు సమాచారం ఉంది. ఈ రూ.50 వేల కోట్లతో మరో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం వచ్చేది. అదే విధంగా, 2007-08 వ సంవత్సరంలో 2.6 శాతంగా ఉన్న ద్రవ్యలోటు ఈ సంవత్సరానికి 3.96 శాతానికి పెరిగింది. అలాగే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రణాళిక వ్యయం తగ్గి ప్రణాళికేతం వ్యయం భారీగా పెరిగింది. ప్రజల మీద ఒక్క పన్ను కూడా వేయమని గొప్పగా చెప్పుకునే ఈ ప్రభుత్వం ఆదాయ పన్నుల లక్ష్యాన్ని వృద్ధి రేటుతో పొంతన లేకుండా భారీగానే పెంచింది. వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల ద్వారా దాదాపు రూ.40664 కోట్లను రాబట్టాలని బడ్జెట్‌లో ప్రభుత్వం నిర్దేశించింది. ఇంత పెద్ద ఆదాయం ప్రభుత్వానికి రావాలంటే ఆ శాఖలు అందుకనుగుణంగా కాంతులీనుతుండాలి. కాని, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే, 2008-09 సంవత్సరానికి వృద్ధి రేటు 5.53 శాతానికి పడిపోయింది. ఇంతకు ముందు గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర వార్షిక వృద్ధి రేటు 9.5 ఉందని, ఇది జాతీయ సగటు వృద్ధి రేటుకన్నా ఎక్కువని చాలా గొప్పగా గర్వంగా చెప్పడం జరిగింది. కాని బడ్జెట్ దగ్గరకు వచ్చే సరికి పరిస్థితి ఆ విధంగా లేదు. 2008-09 వ సంవత్సరానికి ఆశించిన ఆదాయం రాకపోయేసరికి బడ్జెట్‌లో కేటాయించిన దాని కంటె భారీగానే కోతలు పడ్డాయి. 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి నాలుగు నెలలు పూర్తయినా వృద్ధిలో అనూహ్యమైన మార్పులు ఏమీ లేవు కాబట్టి ప్రభుత్వం ఈ సంవత్సరం సవరించిన బడ్జెట్ కంటె సొంత పన్నులలో దాదాపు రూ.4925 కోట్లు ఎక్కువగా ఆశిస్తున్నది. వృద్ధి రేటు పెరగకుండా ఇంతటి భారీ ఆదాయము రావాలంటే తప్పనిసరిగా ఏదో రూపంలో ప్రజలపై పన్నులు వేయక తప్పదు. ఇంతకు ముందు ప్రజలపై ఒక్క రూపాయి కూడా పన్ను వేయమని చెప్పిన ప్రభుత్వం మాంద్యం ఉన్నా ప్రజల కోసం ఇంత భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి మరల ప్రభుత్వాన్ని సక్రమంగా నడపడంకోసం ప్రజలపై పన్నుల రూపంలో బాదుడుకు దిగుతుందని చెప్పడానికి ఇంత కంటె నిదర్శనం ఏమీ అక్కరలేదు. అలాగే, పేద కుటుంబాలకిస్తున్న సబ్సిడీ బియ్యాన్ని పెంచినందున ఆ పథకానికి అదనంగా రూ.3500 కోట్లు ఇస్తూనే అదే సమయంలో అంతకంటె ఎక్కువ రాబడిని మద్యం అమ్మకం ద్వారా రాబట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. అమ్మకాల స్థానే అప్పులు తెస్తామంటున్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులపై కూడా ఎక్కువ ఆశలు ఈ ప్రభుత్వం పెట్టుకుంది. మొత్తం రూ.78963 కోట్ల రెవెన్యూ ఆదాయంలో కేంద్ర పన్నుల ద్వారా ప్రభుత్వ వాటా రూ.12109 కోట్లు. గ్రాంట్లు రూ.13244 కోట్లు అలాగే, రుణాలు రూ.2481 కోట్లుగా ఆశిస్తున్నది. ఇవన్నీ ఇవ్వాలంటే కేంద్ర ఆదాయ పరిస్థితి కూడా బాగుండాలి కదా. కేంద్ర ఆదాయ పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. ప్రత్యక్ష పన్ను సేకరణలో వృద్ధి రేటు 3.65 శాతానికి పడిపోయింది. ఈ విధంగా కేంద్రప్రభుత్వమే ఇబ్బందులను ఎదుర్కొంటుంటే రాష్ట్రం ఆశించిన స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందా అనేది ముఖ్యమైన అంశం.

జలయజ్ఞానికి వస్తే, అందరూ ఊహించినట్లుగానే జలయజ్ఞానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి దాదాపు రూ.18000 కోట్లు కేటాయించారు. కాని ప్రభుత్వం ముందున్న లక్ష్యంతో పోల్చి చూస్తే ఈ కేటాయింపులు చాలా తక్కువగానే కనిపిస్తున్నాయి. గత వారంలో రాష్ట్రంలో పర్యటించిన ఆర్థిక సంఘానికి కూడా ఏమి చెప్పారంటే ఇప్పటివరకు జలయజ్ఞానికి రూ.41000 కోట్లు ఖర్చు పెట్టామని, రాబోయే 5 సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని ఆ విధంగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని చెప్పారు. లక్ష్యాన్ని పూర్తి చేయాలంటే ప్రతి సంవత్సరం దాదాపు రూ.30000 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా గత ఒక్క ఆర్థిక సంవత్సరమే దాదాపు రూ.16000 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఖర్చు చేసింది మాత్రం రూ.10000 కోట్లు మాత్రమే. ఈ లెక్కన జలయజ్ఞం కింద ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయనే సందేహం కలగక మానదు.

సంక్షేమ విషయానికి వస్తే, ప్రభుత్వం, అందరూ చెప్పేది అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని. కాని, కేటాయింపుల దగ్గరకు వచ్చే సరికి ఈ ప్రభుత్వానికి సంక్షేమం ఒక అప్రధానమైన అంశంగా కనబడుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, వికలాంగులకు కార్పోరేషన్లకు ఒక్కో దానికి రూ.50 కోట్లు కేటాయించి అందరిని నిరాశ పరచారు.

(ఈ దశలో అధ్యక్ష స్థానంలో ఉన్న డెప్యూటీ ఛైర్మన్ పద్మజ గారిని ఉద్దేశించి మీకు ఇచ్చిన సమయం మించిపోతుందనగా, ఆరోగ్యం గురించి మాట్లాడటానికి మరో రెండు నిమిషాలు సమయాన్ని కేటాయించవలసిందిగా రెక్వెస్ట్ చేశారు.)

మ. 1.30

అధ్యక్షా, ఆరోగ్యం గురించి ఒక్క నిముషం మాట్లాడదలుచుకున్నాను. ప్రజారోగ్య వ్యవస్థను ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దవలసిన ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. "ఆరోగ్యశ్రీ"ని తప్పుపట్టడం లేదు. కార్పొరేట్ ఆసుపత్రులకు భారీగా నిధులను మళ్లించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ప్రభుత్వాసుపత్రులను నిర్వీర్యం చెయ్యడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది.

గడచిన అయిదేళ్లలో ఆహారధాన్యాల ఉత్పత్తి బాగుంది. మన రాష్ట్రంలో యాన్యువల్ గ్రోత్ రేటు 8.98 శాతమన్నారు. నేషనల్ గ్రోత్‌రేటు 1.9 శాతమన్నారు. మరి ఇంత గ్రోత్ రేటు ఉంటే ఆహార ధాన్యాల రేట్లు ఎందుకు కంట్రోల్‌గా లేవు? ప్రభుత్వం ఎందుకని దీనిపై చర్యలు తీసుకోవడంలేదని అడుగుతున్నాను. ధరలు చుక్కలను అంటుతుంటే, బడ్జెట్ కేటాయింపులు మాత్రం శాసన మండలి, శాసనసభ గోడలను దాటడంలేదని నేను మనవి చేస్తున్నాను.

SRI TIRUMALA SRINIVASULU : I thank the Chair for giving me this opportunity to speak in favour of the Budget. In the back ground of financial melt down in the world, it is a very bold Budget. It is a very good Budget. It is very transparent Budget. I will speak purely on the Budget. This is a Budget which has got more than 1,40,000 estimates. In which Rs.63,000 crores of the Budget is non plan, and there is a deficit of Rs.16,000 to 162,000 crores. There is a financial surplus of about 3,000 crores. In all these things I can only say that the Budget is within the permissible limites. I will not go into various things. There are various categories of projects earmarked. అసలు మనకు ఎన్ని నిధులు వస్తున్నాయి, ఏం వస్తున్నాయని

చూస్తే if we look para Nos. 17 and 26 there is a clear assertion on para No.5. I assure you that our Government will do best to honour all its promises under the able leadership and guidance of our Hon'ble Chief Minister Dr.Y.S.Rajasekhara Reddy. This is a promise which the Finance Minister had made. We have tried to ensure that no priority sectors and programmes of the Government suffer due to shortage of funds. కొంతమంది కేటాయింపులలో కోత ఉంటుందని చెప్పారు. But, here there is a solemn pledge by the Finance Minister. We have to trust him. We have to support the Government. ఇకపోతే Rs. 16,162 కోట్లు ఎలా వస్తాయంటే 4 % is permissible. If the capital expenditure is 4% it is permissible under the Budgetary principles. But, the capital expenditure is going to be Rs. 17,700 cores. The capital expenditure from 1994 onwards is the highest capital expenditure. So, this is 110% more. I do not have any doubt that this Budget will go through without any cuts. We will not have any problems with funds. The Finance Minister has also said that we will access funds of the Government of India. For the Jawaharlal Nehru National Urban Rural Mission they have already indicated 268 projects with Rs. 12,790 crores. The accessing has started. Now, they have also gone to get two or three projects to be declared as national projects. So, I am confident that as a statesman our Hon'ble Chief Minister will definitely get the funds to the State. I will not go into various details.

మిస్టర్ ఛైర్మన్ : త్వరగా ముగించండి.

SRI TIRUMALA SRINIVASULU : I can only conclude by saying that this is the best Budget. The previous Budget was very bold Budget. It had no back ground of melt down. Here, I will speak one or two things. ఒకసారి ఈ మెల్ట్ డౌన్ విషయంలో బ్రిటీష్ మహారాణి అక్కడకు వెళ్లిన ప్రెసిడెంట్స్‌ని, ప్రధానమంత్రులను ఎందుకు మీరు ఫోర్‌కాస్ట్ చెయ్యలేరు అని అడిగారట. కాబట్టి దీనిపై మనం ఎంత ఎక్కువ ఎక్స్‌పెండిచర్ చేస్తే అంత బాగుంటుంది. ఇందాక బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు కీన్స్ సెటైరికల్‌గా చెప్పారని we should see that as much expenditure as possible is generated so that we have the liberty. అపోజిషన్ పార్టీ వారు కూడా చాలా బాగా మాట్లాడారు. ఒకరో ఇద్దరో సభ్యులు చాలా మంచి సూచనలు చేశారు. It is a very good development in this House. Sincerely I feel that there is a terrific improvement in the House. So, we should pass this Budget. I welcome this Budget. I thank the Hon'ble Chairman for giving me this opportunity to speak on this Budget.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, బడ్జెట్‌లో రోశయ్యగారు అనేక వివరాలు ప్రతిపాదించారు. జలయజ్ఞం తదితర పథకాల ద్వారా రాష్ట్రంలో సంపద ఏ విధంగా సృష్టించబడుతుందో వారు చెప్పారు. కాని గత రెండు దశాబ్దాలుగా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధిని తీసుకున్నప్పుడు మానవాభివృద్ధిని ప్రధానంగా తీసుకుంటారు. ముఖ్యంగా అమర్త్యసేన్ గారు చెప్పిన తరువాత దీనిమీద పెద్ద చర్చ జరగడం ప్రారంభమైనది. మానవాభివృద్ధి విషయంలో మనం చూసినప్పుడు ప్రపంచంలో మన దేశం 127వ స్థానంలో ఉంది. అట్లాగే బేగంపేటలో ఉన్న ప్రభుత్వ సంస్థ అయిన సెంటర్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ స్టడీస్ వారు చేసిన రీసెర్చ్ ప్రకారం మనరాష్ట్రం పదవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో మానవాభివృద్ధిని సాధించడంలో అనేక జిల్లాలు వెనకబడి ఉండడం చూస్తున్నాము. అందుకని సంపద సృష్టితో పాటు ప్రాథమిక విద్య, ఆరోగ్యం, శిశు మరణాలు, అక్షరాస్యత మొదలైన అంశాలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

మ. 1.40

ముఖ్యంగా మనం అక్షరాస్యత విషయం తీసుకున్నట్లయితే 2001 జనాభా లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా 65.38 శాతం ఉంటే మన రాష్ట్రంలో కేవలం 61 శాతం మాత్రమే ఉంది. కొన్ని జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నాయి. అభివృద్ధి చెందిన జిల్లాలలో కూడా కొంత వెనుకబడి ఉండడం మనం చూస్తున్నాం. ఉదాహరణకి గుంటూరు జిల్లాలో అక్షరాస్యత 62 శాతం ఉన్నప్పటికీ పల్నాడు ప్రాంతంలో 40 శాతం మాత్రమే ఉంది. ప్రతి జిల్లాలో ఏదో ఒక ప్రాంతం ఆరోగ్యంలో కానీ, అక్షరాస్యతలో కానీ, వెనుకబడి ఉంటున్నది. అందుకని రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరములుగా జలయజ్ఞం ఇతర అనేక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చింది. ఇకముందు జరగబోయే వాటిలో ఖచ్చితంగా మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడే అంశాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిమీదా దృష్టిపెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీటికి సంబంధించిన పథకాలు ఉదాహరణకి డీఆర్‌సి మీటింగులు జరిగినపుడు వ్యవసాయం, పెన్షన్లు మొదలైన వాటిమీద చర్చ జరుగుతున్నది. కానీ ప్రాథమిక ఆరోగ్యం, విద్య తదితర అంశాలకు సంబంధించి తగినంత చర్చలు జరగడం లేదు. నేను మొన్న శనివారం కృష్ణాజిల్లాలో డీఆర్‌సి మీటింగ్‌కి హాజరయ్యాను. ఆ మీటింగ్‌లో మిగిలిన అంశాలను కూడా చర్చించారు. అవన్నీ అవసరమే కాదనడం లేదు కానీ ప్రాథమిక విద్య, ఆరోగ్యానికి సంబంధించి కేవలం 10 నిమిషాలు మాత్రమే చర్చించడం జరిగింది. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటి మీద దృష్టి పెట్టినట్లయితే మన రాష్ట్రం 28 రాష్ట్రాలలో మొదటి 10 రాష్ట్రాలలోకి చేరడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నాకు ఈ సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, 2009-10 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రోశయ్య గారు శాసనమండలి సభ్యులుగా బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఎం.ఎల్.సిల గౌరవం మరింత పెరిగిందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు అనేక ప్రజోపయోగ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వారు చేసిన సూచనల మేరకు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు రోశయ్యగారికి, ఆయన తరఫున శాసన మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన శ్రీ ధర్మాన ప్రసాదరావుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 104, 108 సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా నిర్వహించడం వల్ల పేద ప్రజలకు, అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జిల్లా కేంద్ర ఆసుపత్రులలో పోస్టుమార్టం జరిగిన తరువాత యాక్సిడెంట్లో చనిపోయిన వారు గానీ, ఏ రకంగానైనా చనిపోయిన వారిని గానీ పోస్టుమార్టం చేసిన తరువాత వారి స్వగ్రామానికి తీసుకువెళ్ళడం కానీ ఒక సేవా కార్యక్రమానికి వాహనాలను ఏర్పాటు చేసినట్లయితే అవి పేద ప్రజలకు ఇంకా అందుబాటులోకి వస్తాయని భావిస్తూ రాజీవ్ స్వర్గధామం పేరిట చనిపోయిన పార్థివ శరీరాలకి పోస్టుమార్టం తరువాత వారి గ్రామాలకు చేరవేసే ఒక క్రొత్త పథకాన్ని ప్రారంభించినట్లయితే పేద ప్రజానీకం దోపిడీకి గురవకుండా ఉంటుందని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. ఇందుకోసం శాసనమండలి ద్వారా పెద్దలు కొన్ని సూచనలు చెయ్యాలని మేమందరం కోరుకుంటున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి జిల్లాలో రెండు గ్రామాలకు కలిపి రైతు సహకార సంఘాలు ప్రయోజనాత్మక ప్రాతిపదికపైన అమలు చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా రైతుకు ఆర్థిక పరిపుష్టి, ఉత్పాదన కూడా పెంచాలని, భూమి నిరుపయోగంగా ఉండకూడదనే సంకల్పించడం నిజంగా హర్షించదగ్గ అంశం. ఈ రకమైన ఆలోచన చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉంటోంది. వ్యవసాయాధికారులు రైతుమిత్ర, ఆదర్శ రైతులు, ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తున్నటువంటి వర్కర్లు కూడా ఉన్నారు కాబట్టి ఎక్కడైతే ఖాళీ భూమి

ఉన్నదో ఆ భూమిని తీసుకుని అందులో కాయగూరలను, పంటలని ఉత్పత్తి చేయడం ద్వారా ఆ ప్రాంతాలలో అవసరమైనటువంటి వినియోగ వస్తువులని ఉత్పత్తి చేసుకోవడం ద్వారా ఈ ధరలను అదుపు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా విత్తనాలు, ఎరువుల విషయంలో నాణ్యమైనవి ఇవ్వడం ద్వారా రైతు నష్టపోకుండా పంట దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది.

ఆరోగ్యం పాడవకుండా ఉండడానికి చాలామంది పది రూపాయలు ఖర్చు పెట్టి మినరల్ వాటర్ త్రాగాలని కోరుకుంటారు. మన ముఖ్యమంత్రి ధనవంతులకే కాదు, పేద ప్రజలకు కూడా వర్తించాలని ప్రతి మండల కేంద్రంలో కూడా తక్కువ ధరకు మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించడం చాలా మంచిది. హృదయంతో ఆలోచించే వారి ఆలోచనా శక్తికి, ప్రజల కష్టసుఖాలను తీరుస్తున్నారనడానికి ఇది చక్కని నిదర్శనమని వారికి సభ ద్వారా మా అభినందనలు తెలియజేస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఎన్నో రకాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది. స్వచ్ఛందంగా ప్రజలు దేవునికి లక్షల లక్షల రూపాయలు చెల్లిస్తున్నారు. ఆ దేవాలయం ద్వారా అనాథశరణాలయాలు, మానసిక వికలాంగులకోసం సంరక్షణా కేంద్రాలు, ఓల్డేజ్ హోంలు ఎవరైతేవికలాంగులు, అంధులు ఉంటారో వారిని సంరక్షించడం కోసం జిల్లా కేంద్రాలలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాసుని పేరు మీద సంరక్షణా కేంద్రాలని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు దేవుడికిచ్చిన డబ్బుని తిరిగి ప్రజలకోసం ఖర్చు పెట్టడం ద్వారా మరికొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఆ దిశగా ఆలోచనలు చేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

పత్రికలు మొదలైన వాటిద్వారా చాలామంది మాట్లాడుతున్నదేమిటంటే ర్యాగింగులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు జరుగుతున్నాయి అని. వీటన్నింటికీ కారణం విద్యార్థి దశ. 5వ తరగతి నుంచి తీసుకుంటే కార్పొరేట్ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థి ఉదయం 8.00 గంటలకు స్కూలుకు వెడితే తిరిగి రాత్రి 8.00 గంటలకు ఇంటికి వస్తున్నారు. ఇల్లు, స్కూలు తప్ప ఎటువంటి సామాజిక అంశాలు కూడా అతనిని స్పృశించడం లేదు. విద్యార్థులకు ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు ఏమీ లేవు. ఎంతవరకూ చదవడం, చదవడం, చదవడమే. దానివల్ల ఆ విద్యార్థులు కొన్ని రుగ్మతలకు లోనవడం ద్వారా ఆ రుగ్మతలలోనే విద్యార్థులు తనకి దొరకని అంశాన్ని ఎప్పుడైతే అవమానంగా భావిస్తాడో వెంటనే ఇటువంటి వికృత కార్యకలాపాలకి పాల్పడతాడు. దానిని నివారించాలంటే ఖచ్చితంగా సమయపాలన పాఠశాలలో ఉండాలి.

క్రీడలను ప్రోత్సహించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా క్రీడా కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ విద్యార్థి క్రీడలలో ఓడిపోయినట్లయితే, ఓడిపోయామని కృంగిపోకుండా, తేలికగా తీసుకుని మళ్ళీ గెలిచే ప్రయత్నం చేసేలా వారిని ప్రోత్సహించాలి. అప్పుడు విద్యార్థులలో తను అనుకున్నది సాధించలేకపోయినా, అవమానం పొందినా, అతని జీవితంలో విషాద సంఘటనగా భావించకుండా, దుర్మార్గమైన ఆలోచనలకి, కార్యక్రమాలకి పాల్పడకుండా తిరిగి తరువాత గెలుస్తామన్న నమ్మకంతో వారు ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా నేరాలని, యాసిడ్ దాడులని, విద్యార్థులను, యూత్‌ని నడిపించడానికి చక్కని అవకాశం ఉంటుంది.

ఉద్యోగస్థులకు సంబంధించి ఏసీబి దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏసీబి దాడులు అనేక రకాలు ఉంటాయి. అవినీతిని ఎవరూ సమర్థించరు. తప్పనిసరిగా తప్పుచేసిన అధికారికి శిక్ష పడవలసినదే, దానిని ఎవరూ కూడా సమర్థించరు. నిజంగా ఉద్యోగస్థుడు అక్రమ సంపాదన సంపాదించాడో లేదో తెలియదు కానీ, అతని కుటుంబ సభ్యులు, మిత్రులు అందరూ సఫరవుతున్నారు కాబట్టి దీనిని ఆలోచించి తగు చర్యలు చేపట్టాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అధ్యక్షా, బడ్జెట్‌మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ప్రస్థుత ఆర్థిక మాంద్యంలో ప్రపంచ గ్లోబల్ ఎకనామిక్ రెసిషన్‌లో చిక్కుకున్నాం. దీనివల్ల చాలామందికి ఉద్యోగాలు పోతున్నాయి. ఆ సమయంలో ఈ బడ్జెట్ ఎలా ప్రతిపాదిస్తారా అనుకున్నాము. క్రిందటిసారి బడ్జెట్‌లో ఎక్కువ ప్రతిపాదించడం జరిగింది. ఈసారి ఎలా ఉంటుందోనని అందరం ఆతృతగా ఎదురు చూశాం. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా మన ఆర్థిక మంత్రి అతి సాహసోపేతంగా రూ.1,03,485 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఇందులో ఫిజికల్ డెఫిసిట్ రూ.16,162 కోట్లు ఇప్పుడుండే ఆర్థిక మాంద్యంలో మాత్రం మనకి పూడ్చుకోవడానికి అవకాశం ఉంది. ఎందువలనంటే కేంద్రం నిర్దేశించిన ఫైనాన్షియల్ డిసిప్లైన్ 4 శాతం కంటే కూడా 3.96 శాతం ఫిజికల్ డెఫిసిట్‌లో ఉన్నాము.

మ.1.50

కాబట్టి మనకు కేంద్రం నుండి ఆరు వేల కోట్ల రూ.లు అదనంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ బాగా చేసినందుకు వస్తుంది. అంతేకాకుండా, కేంద్రం నుండి ఏఐబిఎఫ్, జెఎన్ఎన్‌యుఆర్ఎం, ఎన్.ఆర్.ఇం.జి.ఎస్. కింద అదనపు నిధులు వస్తాయి కాబట్టి, ఆ నిధులతో ఫిస్కల్ డెఫిసిట్ యొక్క గ్యాప్‌ను మనం ఫిల్ అప్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అన్నిటి కంటే ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో కూడా ఈ బడ్జెట్‌ను కేయిన్స్ ప్రతిపాదించిన Money and Employment లో చెప్పిన ప్రకారం డిమాండ్ క్రియేట్ చేసి, ఇన్వెస్టుమెంట్ ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేయడమయింది. ఆ విధంగా చేయడం వల్ల ఈ విధమైన ఆర్థిక మాంద్యంలో కూడా మనం నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మౌలిక రంగాలైన విద్య, ఆరోగ్యం, ఆహార భద్రత, గూడు ఈ నాలుగు రంగాలకు కూడా మనం చాలా పెద్ద పీట వేయడమయింది. విద్యా రంగానికి వస్తే, ప్రైమరీ, సెకండరీ, టెర్షరీ రంగాలకు దాదాపు రూ. 12,654 కోట్లు కేటాయించడం జరిగింది. ఏ రాష్ట్రంలో కూడా విద్యకు ఇంత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేదు. ముఖ్యంగా మన రాష్ట్రంలో రూ.1514 కోట్లను ఫీజు రీఇంబర్స్‌మెంట్ కింద చదువుకోలేని పిల్లలు చదువుకొనడానికి గాను కేటాయించడం జరిగింది. అదే విధంగా చదువును కొనసాగించేందుకు స్కాలర్‌షిప్పుల కొరకు కూడా చాలా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, విద్యకు పెద్ద పీట వేయడం జరిగింది. ఆరు లక్షల మంది విద్యార్థుల కొరకు 1,92,165 ఇంజనీరింగ్ సీట్లు కూడా మన రాష్ట్రంలో ఉన్నాయి. అదే విధంగా ఐఐటి లను నెలకొల్పడం జరిగింది. అదే విధంగా జిల్లాల వారీగా యూనివర్సిటీలను స్థాపించుకున్నాము. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక ఐటిఐ స్థాపించాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది.

అదే విధంగా, ఆహార భద్రత విషయానికి వస్తే, ఈ రంగానికి ప్రధానంగా కావలసింది ఇరిగేషన్. అందుకే ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ. 1.76 లక్షల కోట్లు కేటాయించింది. 21.75 లక్షల ఎకరాలను స్థిరీకరించడమే కాకుండా, మరో వంద లక్షల ఎకరాలకు అదనంగా సాగునీటి సామర్థ్యాన్ని కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా సబ్సిడీలు ఇవ్వడం ద్వారానూ, కనీస మద్దతు ధరలు ఇవ్వడం ద్వారానూ రైతులకు ఇతోధికంగా

సహాయం అందించి, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇక, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం విషయానికి వస్తే, ఇది చాలా మంచి కార్యక్రమం. వైద్య, విద్యా రంగాలకు ప్రభుత్వం రూ. 1470 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా మౌలిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోంది. సీ పోర్టులను, రోడ్లను అభివృద్ధి చేసి, మానవ వనరుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పేట వేస్తోంది.

బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు. రాజ్యాధికారం అనేది వస్తూంటుంది, పోతుంటూంది. కాని అన్ని పార్టీలు ఏకమై, ఒక వ్యక్తిని దెబ్బ తీయాలని ఆల్ ఫ్రీ పథకాలతో ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం మరియు అంతరాయం)

అమలు కానటువంటి ఎ.టి.ఎం.లతో, టి.వి.లతో ముందుకు వచ్చి ప్రజల్ని మభ్యపెట్టాలని చూసింది. అయినా కూడా ఈ డూప్లికేట్ ఎ.టి.ఎం.లను ఏ మాత్రం ప్రజలు నమ్మకుండా, మాట మీద నిలబడే వ్యక్తి అయిన రాజశేఖర్‌రెడ్డిగారికే పట్టం కట్టిన ప్రజానీకానికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, పదిహేనుసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పూజ్యులు గౌరవనీయులు రోశయ్యగారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సభలో వారితోపాటు నేను కూడా ఒక సభ్యురాలిగా ఉన్నందుకు ఒక అదృష్టంగానూ, గర్వంగానూ భావిస్తున్నాను. అధ్యక్షా, ఇంతకు ముందు మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులు ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ అని అన్నారు. అయితే ఇది అంకెల గారడీ కాదు, చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకునే ప్రయత్నమే ఈ బడ్జెట్ అని రోశయ్యగారు అన్నారు. వారు ఎప్పుడూ మాట మీద నిలబడే వ్యక్తి. ప్రస్తుతం నెలకొని ఉన్న ఆర్థిక మాంద్యంలో గొప్ప గొప్ప దేశాలు కూడా ఆర్థికంగా దెబ్బతిన్నాయి. లక్షలాది రూపాయల జీతాలు తీసుకుని, కార్లు మేయిన్‌టేయిన్ చేసే వాళ్లు అమెరికాలాంటి దేశాల్లో రోడ్ల మీదకు వచ్చి, డేరాల్లో ఉంటున్నారని మనం నిత్యం పేపర్లో చూస్తున్నాము. కాని ఆ ప్రభావం మన రాష్ట్రం మీద ఏ మాత్రం పడకుండా, పేదవాడి నడ్డి విరచకుండా, కొత్త పన్నులేవీ వేయకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రోశయ్యగారిని నేను అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా కొన్ని విషయాలు మీ ముందు ఉంచాలనుకుంటున్నాను.

గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, రైతుల నడ్డి విరిచి, రైతుల్ని జలగల్లాగ పీల్చి పిప్పి చేసింది. కాని రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతును ఒక రాజుగా నిలబెట్టారు. జలయజ్ఞం కార్యక్రమంలో ఏదో అవినీతి జరిగిపోతున్నదని గగ్గోలు చేసిన వారి మొహం మీద కొట్టినట్లుగా ఆధునిక దేవాలయాలుగా పిలవబడే నీటిపారుదల ప్రాజక్టులను ఒక్కొక్కటి పూర్తి చేస్తూ వస్తున్నారు. దీనికి అనేక సాక్ష్యాధారాలున్నాయి. ప్రధానంగా దేవాదుల మొదటి దశ పనులు పూర్తి అయి, నీటిని కూడా విడుదల చేయడమయింది. ఈనాడు అక్కడ నీళ్లు నిండుగా ప్రవహిస్తున్నాయి. మనం అక్కడకు వెళ్లి చూస్తే తెలుస్తుంది......

(దేవాదుల ప్రాజక్టు ఎవరు ప్రారంభించారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అన్నారు)
మీరు పునాదులకే పరిమితమయ్యారు. ఒక్క పైసా అయిన కేటాయించిన దాఖలాలు లేవు. కాని ఈనాడు ప్రాజక్టు మొదటి దశను పూర్తి చేయడమే కాకుండా, నీటిని కూడా విడుదల చేసిన ఘనత ఒక్క రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కుతుంది. ఇకపోతే .....

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : చాలు కూర్చోండి.

శ్రీమతి పుల్లా పద్మావతి : ఇది చాలా అన్యాయం సార్. రాక రాక మాకు ఒక అవకాశం వస్తుంది.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు.

ఆర్థిక మాంద్యం నేపథ్యంలో వస్తు డిమాండ్ తగ్గుతుంది. అందుకే సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి కుంటు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ద్రవ్య లోటును పూడ్చడానికి అనేక చర్యలు చేపట్టింది. ప్రణాళిక పద్దు కింద రూ. 40,184 కోట్ల వ్యయం చేయాలని అంచనా వేయడమయింది.

మ. 2.00

అధ్యక్షా, కొంతమంది గౌరవ సభ్యులు ప్రణాళికా వ్యయం చాలా తక్కువగా వుందని చెప్పడం జరిగింది. కాని, మన ప్రక్క రాష్ట్రాలతో మనం పొల్చుకున్నట్లైతే మన రాష్ట్రంలో రూ. 40,184 కోట్లుగా ప్రణాళికా వ్యయం వుంది. కర్ణాటక రాష్ట్రంలో ప్రణాళికా వ్యయం రూ. 24,515 కోట్లు మాత్రమే వుంది. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం తీసుకున్నట్లైతే ప్రణాళికా వ్యయం రూ. 17,500 కోట్లు మాత్రమే వుంది. కేరళ రాష్ట్రం తీసుకున్నట్లైతే ప్రణాళిక వ్యయం రూ. 16,000 కోట్లు మాత్రమే వుంది. కాని, సంక్షేమ పథకాల కేటాయింపులు పెరగడముతో ప్రణాళికేతర వ్యయం ఏదైతే వుందో అనివార్యంగా కొద్దిగా మన రాష్ట్రంలో పెరిగింది. ఇంకా అప్పు విషయానికి వచ్చినట్లైతే ఎఫ్.ఆర్.బి.ఎం, చట్టం ప్రకారంగా ఈ రోజైతే 4 శాతం ఏదైతే పెంచారో దాని ద్వారా రూ.16,570 కోట్లు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో అప్పుగా పేర్కొనడం జరిగింది. అయితే అప్పు చేయడం ఒక విధి అయితే, ఈ రోజు నాకు ఒక రూపాయ అప్పు లేదు. అంబానీలకు కోట్లు అప్పులు వున్నాయన్నా నాకు అయితే ఒక రూపాయ అప్పు లేదు. కాబట్టి నేనే వాళ్ల కంటే గొప్ప అని చెప్పుకోవడం లేదు. తెచ్చిన అప్పులు ఏవైతే వున్నాయో ఎన్ని కోట్ల అప్పులు తెచ్చినా కూడా ఆ తెచ్చిన అప్పును మనం ఏ విధంగా పెట్టుబడి పెడుతున్నాము, ఏ విధంగా దానిని వాడుకుంటున్నామనేదే ముఖ్యం కాబట్టి, ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో అప్పులు తెస్తున్నారు. గతంలో వున్నటువంటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వములోరు. 34,865 కోట్లు అప్పులు తీసుకొని వస్తే, కేవలం రు.15,853 కోట్లు మాత్రమే వాళ్లు పెట్టుబడి వ్యయంగా ఖర్చు పెట్టారు. అంటే ఒక రూపాయ అప్పు తెస్తే యాభై పైసలు మాత్రమే దానిని వాళ్లు ఆస్తిగా క్రియేట్ చేశారు. కాని, ఈ ప్రస్తుత ప్రభుత్వం ఏదైతే వుందో ఒక రూపాయి అప్పు చేస్తే రూపాయి యాభై ఏడు పైసలు ఆస్తులు క్రియేట్ చేయడం జరిగింది. ఈ విధంగా తెచ్చిన ప్రతి అప్పును పూర్తి స్థాయిలో రాష్ట్ర అభివృద్ధికి వినియోగించడం జరిగింది. థ్యాక్ యూ. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, ప్రజా సంక్షేమ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టినందుకు వారికి అభినందనలు. శ్రీ రోశయ్య గారికి అండగా నిలిచి దిశా నిర్దేశం చేసిన గౌరవ డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అభినందనీయులు. గత ఎన్నికలలో చేసిన వాగ్దానం మరిచిపోకుండా అందుకు సంబంధించిన అన్ని పనులకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేసి ఈ ప్రభుత్వం తన విశ్వసనీయతను మరింత పెంచుకుంది. వ్యవసాయ రంగానికి అగ్రపీఠం వేస్తూ వ్యవసాయానుబంధ రంగాలైన నీటి పారుదల, విద్యుత్తు రంగాలను మరింత పటిష్టవంతం చేసేందుకు ఈ బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదన వలన ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరొకసారి నిరూపించుకుంది. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరాను ప్రస్తుతం 7 గంటల నుంచి ఎన్నికలలో చేసిన వాగ్దానం మేరకు ప్రస్తుతం 9 గంటలకు పెంచేందుకు ఈ బడ్జెట్‌లో పునాది పడింది. కాని, రాబోయే అయిదేళ్లలో రాష్ట్రములో 10,992 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకొని ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇంకా మరో ప్రధాన రంగమైన నీటిపారుదల విభాగానికి ఈ ప్రభుత్వం రూ.17,800 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం వివిధ దశలలో వున్న నీటిపారుదల ప్రాజెక్టులు రానున్న అయిదేళ్లలో పూర్తి అయితే రాష్ట్రంలో వ్యవసాయ రంగం అన్నింటికంటే లాభదాయకంగా రూపొందుతుంది. అలాగే, రైతు, రైతు కూలీలు హాయిగా జీవించే పరిస్థితి, పల్లెసీమలు పచ్చగా వుండే పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి చర్యలు తీసుకుంటున్న గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఆశేష ప్రజానీకం తరపున కృతజ్ఞతలు. ఇంకా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు ప్రజా సంక్షేమముపట్ల ఈ ప్రభుత్వానికి వున్న నిబద్ధతను తెలియజేస్తుంది. చేనేత కార్మికులకు రూ. 312 కోట్లు రుణ మాఫీకి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఫీజు చెల్లింపులు ఈ ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరం. దీని వల్ల కొన్ని వేల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను పొందే అవకాశం లభించింది. స్కాలర్‌షిప్‌లు, ట్యూషన్ ఫీజుల చెల్లింపుకు ఈ బడ్జెటులో కేటాయించిన రూ.3,087 కోట్లు ఎంతో మంది బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఈ ప్రభుత్వం కల్పించిన గొప్ప వరంగా భావిస్తున్నాను. ఈ ఏడాది సంక్షేమానికి రూ.5,532 కోట్ల కేటాయింపులు హర్షనీయం. ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే వేయి కోట్ల రూపాయలు అధికంగా వుంది. అదేవిధంగా ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ పథకం కొనసాగింపు ఈ ప్రభుత్వం ఇందిరమ్మ అందించిన సంక్షేమ ప్రభుత్వమని చెప్పకనే చెబుతుంది. ఆర్థికమాంద్యాన్ని లెక్కచేయకుండా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి చేదోడుగా వున్న ఆర్థిక మంత్రి రోశయ్య గారికి మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను. గీత, చేనేత, శాలివాహన, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, రజిత, వడ్డెర, దర్జీ, తదితర వృత్తిదారుల సంక్షేమానికి ఇప్పటికే ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తుంది. చేతి వృత్తిదారులందరు ఈ ప్రభుత్వానికి అండగా వున్నందున ఈ ప్రభుత్వం కూడా ఆయా చేతివృత్తిదారుల సంక్షేమానికి వెంటనే నిధులు కేటాయించి వారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అలాగే, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు, బలహీనవర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా నిధులు కూడా పెంచి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించారు. అందుకే వారంతా ఉమ్మడిగా ఈ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు. అందువల్ల బడ్జెట్‌లో అవకాశం వున్న మేరకు ఆయా బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి నిధులు కేటాయించవల్సినదిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఆర్థిక మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తు ముగిస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, నాకు నాలుగు నిమిషాల సమయం వుంది, గనుక నేను బడ్జెట్‌పై వివరముగా మాట్లాడదలుచుకోలేదు. కేవలం హెడ్ లైన్స్ చెప్పి మాత్రమే వదిలివేస్తాను. 1. కేంద్రం నుంచి అనేక ప్రాజెక్టులు తెచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. 2009 - 10వ సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో బొంబాయి నగరానికి

రూ.12 వందల కోట్లతో స్టామ్ వాటర్ డ్రైయిన్ ప్రాజెక్టును శాంక్షన్ చేశారు. నేను ముఖ్యమంత్రి గారిని కోరేది మీరు కూడా మీ పలుకుబడి ఉపయోగించి హైదరాబాదుకు కూడా ఇలాంటిస్టామ్ వాటర్ డ్రైయిన్ ప్రాజెక్టునుతీసుకొని రావాలి. ఎందుకంటే హైదరాబాదులో చిన్న వర్షం వచ్చినా రోడ్లు నిండిపోతున్నాయనే విషయం మీకు తెలుసు. 2. హైదరాబాదు నగరం 70 లక్షల జనాభాలో గ్రేటర్ హైదరాబాద్ అయింది. రేపు ఈ జనాభా కోటి మందికి పెరుగుతుంది. కృష్ణా నదీ జలాలు ఎట్టి పరిస్థితులలో సరిపోవు. మూడవ దశ అయినా సరిపోవు. గోదావరి నదీ జలాలు తేవాలి. కాని, బడ్జెట్ ప్రసంగములో అన్నారు. మూడు దశలలో ఇది పూర్తి అవుతుంది అని. మొదటి దశకే రూ. 3 వేల కోట్లు అవసరం వస్తుంది. కాని, ఇప్పుడు రూ.263 కోట్లు ఇస్తున్నామని అన్నారు. ఈ లెక్కన పోతే 21వ శతాబ్దంలో హైదరాబాదుకు గోదావరి నదీ జలాలు రావు. 22వ శతాబ్దంలో బడ్జెట్ కోసం మేము ఎదురు చూడాలి. అందువల్ల దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పైన సమాధానం ఇచ్చేటప్పుడైనా ఈ కేటాయింపులు పెంచాలని కోరుతున్నాము. 3. ప్రాంతీయ అసమానతల వల్ల రాజకీయ ప్రకంపనాలు మన రాష్ట్రంలో వస్తున్నాయి. కాని, ప్రాంతీయ అభివృద్ధికి, సమతుల్యతకు మాత్రం అభివృద్ధి బోర్డులు గతంలో పెట్టారు. ఏమి అయిందో కూడా మనకు తెలియదు. ఇక్కడైతే ప్రస్తావన కూడా లేదు. కాని, మహబూబ్ నగర్ జిల్లా, రంగా రెడ్డి జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలు చాలా వెనుకబడి వున్నాయి. అందువల్ల కేంద్రంలో బ్యాక్ వర్డ్ ఏరియాస్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాం వుంది. రాష్ట్రంలో కూడా బ్యాక్ వర్డ్ డిస్ట్రిక్ట్స్ డెవెలప్‌మెంట్ మిషన్‌ను ఏర్పాటు చేసి ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకమైన ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరుతున్నాను. 4. ఆర్థిక మాంద్యం ఉన్నప్పుడు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం అయ్యే పని చేయాలి. ఈవేళ రాష్ట్రంలో వేలాది పాఠశాలలు, కళాశాలలు వున్నాయి. వీటిన్నింటిలో క్వాలిటీ ఆఫ్ టీచింగ్ పెంచాలంటే వేల కోట్లు అవుతుంది. ఈవేళ ఎంఐటి అమెరికాలో అత్యంత ముఖ్యమైన విశ్వ విద్యాలయం. ఎంఐటి కి సంబంధించి మనకు వెబ్‌సైట్‌లు వున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే మీరు అన్ని పాఠశాలలకు, కళాశాలలకు బ్యాండ్ లైన్ కనెక్షన్ ఇవ్వండి. ఇది ఏమి మీకు పెద్ద ఖర్చు కాదు. అలాగే, ఒక పెద్ద యూనివర్సిటీకి క్వాలిటీ వెబ్‌సైట్ ద్వారా, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ ద్వారా కొన్ని వేల లెసెన్స్‌ను ఇవ్వ వచ్చును. అంటే ఒక చోట పాఠం చెబితే, రామయ్య గారు మ్యాథమాటిక్స్ పాఠం ఇక్కడ చెబితే, కొన్ని లక్షల మంది పిల్లలకు ఆ పాఠాలను ఇవ్వవచ్చును. ఈవేళ హెడ్‌స్టాక్ సహకారంతో ఇన్‌ట్రాక్ట్ క్లాస్ రూములు పెట్టవచ్చు. దీనికి మొత్తం కలిపితే రూ.200 కోట్లు ఖర్చు కావు. ఇది నా సలహా కాదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో వున్న మాట ఇది. దీనిని అమలు చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోమని అంటున్నాము. 5. బడ్జెట్ ఇబ్బందిలో వున్నప్పుడు నాన్ ఫిజికల్ మెజర్స్ ద్వారా కూడా ప్రజలకు మేలు చేయవచ్చు. ద్రవ్యేతర మార్గాల ద్వారా కూడా ప్రజలకు మేలు చేయవచ్చు. ఇప్పుడు ఒక చిన్న ఉదహరణ చెబుతాను, ఈవేళ 10వ తరగతి, ఇంటర్మీడియేట్ ఫెయిల్ అవుతున్న వారు, మళ్లీ పరీక్ష వ్రాసి పాసు అయిన వాళ్లను తీసి వేస్తే, సుమారు 10 లక్షలకు పైగా వుంటారు. ఈ రోజు డ్రైవర్ల కొరత వుంది. టెక్నీషియన్‌ల కొరత వుంది. చాలా కొరతలు వున్నాయి. మీరు ఈ పది లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం చేసి, ఒక నెలకు రూ.1,000 ఇస్తే, రు.100 కోట్లు అవుతుంది. ఒక సంవత్సరానికి రూ. 1200 కోట్లు అవుతుంది. రూ.1200 కోట్లతో 10 లక్షల మంది బిడ్డలకు, కుటుంబాలకు మీరు ట్రైనింగ్ ఇవ్వవచ్చు. ఈ ట్రైనింగ్‌కు కూడా ఖర్చు అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌టిసి లో కొన్ని వందల డిపోలువున్నాయి. ప్రతి డిపోకు 50 మందిని కేటాయించండి. రిటైర్డ్ ఉద్యోగస్థులకు పని కల్పించండి. వారికి చిన్న పారితోషకం ఇవ్వండి. అలాగే, ట్రాన్స్‌కో వుంది. జెన్‌కో వుంది. హోటళ్లు వున్నాయి. స్టార్ హోటళ్లలో మీరు హాస్పిటాలిటీ రంగంలో ట్రైనింగ్ ఇవ్వమని చెప్పండి. దీనికి ప్రభుత్వం ఒక చట్టం తెస్తే సరిపోతుంది. ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్‌కు యాడ్ చేసి దానిని మ్యాన్‌డేటరీ చేసి తప్పనిసరిగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు శిక్షణ ఇవ్వవచ్చు. ఇది కూడా నా ప్రతిపాదన కాదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని ఇలాంటి అంశాలను అమలు చేస్తే

తప్పక హిట్ అవుతుంది. అలాగే, 6వ తరగతిలో హైదరాబాదులో 17 వందల ఎకరాలు వున్నాయని చెప్పారు. ఈ 17 వందల ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. నేను ఏమి చెబుతున్నానంటే మీరు ఒక ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయండి. ఈ 17 వందల ఎకరాలతో పాటు ప్రైవేట్ వారు ఏవరైనా ల్యాండ్ ఇచ్చినా కూడా ఈ ల్యాండ్ బ్యాంక్‌లో చేర్చండి.

మ. 2.10

ఈ ల్యాండ్ బ్యాంకులు కమర్షియల్‌గా వయబుల్ ఉన్నచోట వాణిజ్య సముదాయంగా ఏర్పాటుచేస్తే, అవసరమైతే దీనికి ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇన్‌వాల్వ్ చేయండి. 1700 ఎకరాలలో ఈ విధంగా చేస్తే రాష్ట్రప్రభుత్వానికి సంవత్సరానికి కొన్ని వందల కోట్లు ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది. హార్టి కల్చర్ ప్రాజెక్టులు పెట్టండి. హైదరాబాద్ నగరానికి టమోటాలు బయట నుండి రావాలి. అవి కిలో రూ.5 అయితే ట్రాన్స్‌పోర్టేషన్‌కు రూ.500 అవసతున్నది. అందువలన నగరం పరిసరాలలో అర్బన్ అగ్రికల్చర్ ప్రాజెక్లులు పెట్టండి. దానివలన సరసమైన ధరలకు కూరగాయలు నాణ్యమైనవి వస్తాయి. అర్బన్ కోర్‌లో ఎంప్లాయిమెంట్ పెరుగుతుంది. పర్యావరణ సమతుల్యత పెరుగుతుంది. బడ్డెటులో కేటాయింపులు చేస్తే అందులో సమతుల్యత ఉండాలి. వీటిని ఆలోచించండి. ప్రయారిటీ సెక్టారులు దెబ్బతింటున్నాయి. వృద్ధి రేటు 2007-08 లో 14.8 శాతం ఉంటే 2008-09 లో 2.28 మాత్రమే ఉన్నది. అగ్రికల్చర్‌కు సరైన కేటాయింపులు జరగలేదు. మనకు బడ్జెటు బ్రీఫ్‌గా ఇచ్చారు. వ్యవసాయానికి తగ్గించిన బడ్జెటు చకేటాయింపులు సమగ్రంగా పెంచండి.

جناب پیر شبیر احمد صایب: چیرمین صاحب، ۲۰۱۰-۲۰۰۹ کے بجٹ کا میں خیر مقدم کرتا ہوں جو ہمارے فائنانس منسٹر صاحب نے پیش کیا ہے۔ اور میں منورٹی کے تعلق سے کہنا چاہتا ہوں، ۲۲۲ کروڑ کا جو بجٹ پیش کیا ہے وہ پورے ہندوستان کے اندر آبادی کے حساب سے کسی نے اتنا نہیں پیش کیا ہے جو سی۔ایم۔ صاحب نے پیش کیا ہے۔ اور دوسری بات یہ ہے ۲۰۰۵ اور ۲۰۰۸ میں جو ریزرویشن میڈیکل کالج اور انجینئرنگ کالج میں دیا گیا ہے اس سے تقریباً ۱۲۰۰۰ اسٹوڈنٹس کو فائدہ ہوا ہے۔ ۶۰ سالہ یعنی آفٹر انڈیپینڈنٹ ۶۰ ایرس کے اندر کسی حکومت نے منورٹی اور مسلمانوں کو ریزرویشن نہیں دیا جو ہمارے سی۔ایم۔ صاحب نے دیا ہے اس کا خیر مقدم کرتا ہوں۔ اور دوسری بات یہ ہے کہ جو اسٹوڈنٹس ریزرویشن کے پہلے بورڈ ایکزام، ایس۔ایس۔سی۔ یا انٹرمیڈیٹ تک حاصل کر سکے مطلب یہ کہ پیسے نا ہونے کی وجہ سے وہ لوگ تعلیم ادھورا کر کے چھوڑ دیئے، ان کے لئے بھی میں ہمارے فائنانس منسٹر صاحب سے گزارش کرونگا کہ ان اسٹوڈنس کو سٹون جیسے اور ادارے قائم کر کے ان کو روزگار سے لگائے۔ اور دوسری بات یہ ہے مدارس کو جو کمپیوٹرس دیا گیا ہے اس کا خیر مقدم کرتا ہوں اور میری حکومت سے اپیل ہے کہ جو چندے سے مدرسے یا پاٹشالا وغیرہ چلتے ہے ان کو لائٹ کی سبسڈی، گیاس کی سبسڈی، چاول میں سبسڈی اور بس پاس میں سبسڈی اور اس جیسے چیزیں دیا جائے۔ اور تیسری بات یہ ہے کہ مائنورٹی کارپوریشن، فائنانس کارپوریشن، اردو اکاڈمی، حج ہاوز، وقف بورڈ، مکہ مسجد اور رائل مسجد میں جو سٹاف کنٹراکٹ بیسس پے کام کرتا ہے جو دس سال، آٹھ سال سے کام کر رہے ہے ان کی تنخواہ ۳۰۰۰ اور ۴۰۰۰ کے قریب ہے اس لئے ہمارے فائنانس منسٹر سے گزارش ہے کہ اس مسئلہ پر بھی غور کرے۔

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow, Tuesday, the 4th August, 2009.

(Then the House adjourned at 2.14 p.m., to meet again at 10.00 a.m., Tuesday, the 4th August, 2009)